WWW.VAARTHA.COM
epaper.vaartha.com
: fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

విశాఖపట్నం
31-12-2024 మంగళవారం
సంపుటి: 30 సంచిక: 333
పేజీలు: 14 వెల: 6.50

# కొత్తగా 9 ప్రాజెక్టులు

## వాటిద్వారా 1.82 లక్షల కోట్లు పెట్టుబడులు
## 2,63,411 మందికి ఉపాధి అవకాశాలు
## క్లీన్ ఎనర్జీ పాలసీతో క్యూకడుతున్న సంస్థలు
## ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద ఎత్తున వస్తున్న సంస్థలకు భూకేటాయింపులతో సహా మౌలిక వసతులను శరవేగంగా కల్పించాలని, సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు ఒప్పందం ప్రకారం నిర్ధిష్ట సమయంలోనే ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలద్వారా మరింతగా పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో రాష్ట్రంలో వివిధ సంస్థలు ఏర్పాటు చేయదలిచిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. మొత్తం 9 ప్రాజెక్టులు రాష్ట్రానికి కొత్తగా వస్తున్నాయని, వీటి ద్వారా రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు రూ. 2,63,411 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**బిపిసిఎల్‌తో సహా ప్రతిష్టాత్మక సంస్థల రాక**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ఏర్పాటు చేయనుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంతో 2,400 మందికి ఉపాధి కలుగనుందని చెప్పారు.

మొత్తం 9 మిలి యన్ మెట్రిక్ టన్నులు సామర్ధంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రో కెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మిని స్ట్రేషన్ బ్లాకులు నిర్మిస్తారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుందని తెలిపారు. అయితే 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**టిసిఎస్**


విశాఖ పట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రూ. 80 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. >>2



## అంతరిక్షంలో మరో అద్భుతం

# పిఎస్ఎల్‌వి-సి-60 సూపర్ సక్సెస్

## కక్ష్యలోకి స్పాడెక్స్ జంట ఉపగ్రహాలు
## రోదసి పరిశోధనలో కొత్త పుంతలు
## ఒకే రాకెట్‌తో నింగిలోకి ఎగిరిన 26 నానో శాటిలైట్లు
## ఇక అమెరికా, రష్యా, చైనా సరసన భారత్
## టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాల బరువు 440 కిలోలు
## ఇస్రోలో శాస్త్రవేత్తల సంబరాలు



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 30, ప్రభాతవార్త:** అంతరిక్షంలో మరో అద్భుత ఘట్టానికి ఇస్రో శాస్త్ర వేత్తలు శ్రీకారంచుట్టారు. డాకింగ్ పరిశోధనల కోసం రెండు ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇవి ఒక్క చోటికి చేరి అనుసంధానం కావడానికి పరిశోధనలు మొదలుపెట్టారు. సోమవారం రాత్రి 10 గంటల 15 సెకన్లకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ ఎల్‌వి-సి60 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిరింది. రాత్రిపూట కావడంతో ఈ ప్రయోగం షార్‌తో పాటు సమీప గ్రామాల్లో కూడా స్పష్టంగా కనిపించింది. వీక్షకుల గ్యాలరీ నుంచి కేరింతలతో రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా స్పేడెక్స్ మిషన్ ప్రయోగం చేపట్టింది. నింగిలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ సుమారు 15 నిమిషాల >>2



## 2025లో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు: ఇస్రో చైర్మన్ సోమనాథ్ 5లో

# అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చారు..

## అది సరికాదు.., గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చారు..
## చిరంజీవి ఒక్కరే ముసుగుతో థియేటర్‌కు వెళ్లేవారు
## రేవంత్ చాలా గొప్పనాయకుడు.. అట్టడుగు నుంచి పైకి ఎదిగారు
## - మీడియాతో చిట్‌చాట్‌లో డిప్యూటీ సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో అల్లు అర్జున్ వ్యవహారంపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో పవన్ మాట్లాడుతూ.. గోటితో పోయేదానిని గొడ్డలి వరకు తెచ్చారనేది తన అభిప్రాయమన్నారు. రేవంత్ రెడ్డి చాలా గొప్ప నాయకుడని.. కిందనుంచి ఎదిగారన్నారు. వైకాంగ్రెస్ పార్టీ విధానాల తరహాలో అక్కడ వ్యవహారించలేదని తెలిపారు. అక్కడ బెన్‌ఫిట్ షోలు, టిక్కెట్లు ధర పెంపుకు అవకాశం ఇచ్చారన్నారు. ప్రజలు సినిమా హీరోల పట్ల ప్రేమ, ఆదరణ చూపుతారన్నారు. హీరో వస్తున్నారంటే అభిమానులు ఎగబడతారన్నారు. అర్జున్ విషయంలో ముందూ, వెనుక ఏం జరిగిందో తనకు తెలియదన్నారు. కళాకారులకు ఒక పొగడ్త, అవార్డు అనేది వెలకట్టలేమన్నారు. మేము సినిమా థియేటర్‌కు వెళ్లడం ఎప్పుడో మానేశాము.

ఇటువంటి ఘటనల్లో పోలీసులను నేను ఎందుకు తప్పు పట్టను అంటే వారు ముందు భద్రత గురించి ఆలోచన చేస్తారు. విజయనగరంలో నన్ను కూడా ముందు వద్దనే చెప్పారు. చిరంజీవి ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు. నేనూ అలాగే వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంలో స్టాఫ్ అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. ఆయన వెళ్లి కూర్చున్నాక.. >>2

## గోదావరి-బనకచర్ల అనుసంధానం పూర్తయితే

# తెలుగుతల్లికి జలహారతి

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం పూర్తయితేనే రాయలసీమతో సహా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో కరువును అధిగమించవచ్చునని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గోదావరి బనకచర్ల అనుసంధానం పూర్తయితే తెలుగుతల్లికి జలహారతి ఇచ్చినట్లేనని అన్నారు. బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన దాదాపు రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు వస్తుందని తెలిపారు.. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు.

**ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం:**

మూడు దశల్లో ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. పోలవరం నుంచి కృష్ణానదికి గోదావరి వరద నీరు మళ్లించటం మొదటి దశ అన్న సిఎం, రెండో దశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి అక్కడికి నీళ్ల తరలిస్తామని వెల్లడించారు. మూడోదశలో బొల్లాపల్లి నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు నీటిని మళ్లిస్తామన్నారు. బనకచర్ల రాయలసీమకు గేట్ వే కానుందని తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ నీళ్ల విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. వెలుగొండను నేనే ప్రారంభించి పూర్తిచేశా. అనంతపురం తలసరి ఆదాయంలో ముందు వరుసకు వచ్చింది. రాయలసీమకు నీరు వస్తే డెల్టాతో పోటీపడుతుంది. కృష్ణానదిలో పైనుంచి నీరురావడం లేదు, పట్టిసీమ వచ్చాక సరైన సమయంలో పంట వేయగలుగుతున్నాం.

గోదావరి, కృష్ణాలో నీళ్లతగ్గినా గోదావరిలో నీరు వస్తోంది. రాష్ట్రంలో కరవును సమర్ధంగా ఎదుర్కొంటేతప్ప అభివృద్ధి సాధ్యం కాదు. 2 టీఎంసీల నీటిని బనకచర్లకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంటాం. ఓవరాల్‌గా చూస్తే 50 ఏళ్ల సరాసరిలో 3000 టీఎంసీలు గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఈసారి నీళ్లు రిజర్వాయర్‌లకు పంపాం. ఈరోజు టోటల్ రిజర్వాయర్ కెపాసిటీతో ఉంది. సమర్ధంగా నదులు అనుసంధానం చేసి రిజర్వాయర్‌లు కట్టుకుంటే నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఏపీకి కరవు, తుఫాను వల్ల ఇబ్బందులు ఉన్నాయి. వంశధారనాగావళిగోదావరికృష్ణ వరకూ కలిపే అవకాశం ఉంటుంది. తుంగభద్ర శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రకాశం బ్యారేజి, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వస్తే నాగార్జున సాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి అవుతుంద్ధి అని సీఎం చంద్రబాబు తెలిపారు. సాగర్ నుంచి వెలుగొండ ఆయకట్టును కవర్ చేసి బనకచర్ల నుంచి నల్లమల టన్నల్ ద్వారా నీరు తీసుకెళ్లవచ్చు. దీనికి నదులు, రిజర్వాయర్‌లు అనుసంధానం చేయొచ్చు.ఈ ప్రాజెక్టువల్ల 80 లక్షల మందికి తాగునీరు,7.5లక్షలఎకరాలు కొత్త ఆయకట్టు వస్తుంది. అందుకే ఈప్రాజెక్టును తెలుగు >>2

> కరవును అధిగమించడానికి అదే మార్గం
> మూడేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం
> రూ. 80 వేల కోట్లతో నిర్మిస్తున్నాం: సిఎం చంద్రబాబు



# ఉచిత బస్సు ఉగాది నుంచి!

## మంత్రి రాంప్రసాద్, ఆర్టీసి ఎండి, డిజిపితో చర్చలు జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చే దిశగా టిడిపి నేతృత్వంలోని జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డిజిపి, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, ఇతర ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణంపై కీలకచర్చలు జరిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలుపై శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సిఎం అడిగి తెలుసుకున్నారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణరాష్ట్రాల్లో ఫీల్డ్ విజిట్స్ >>2



# లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

## -మంత్రి పార్ధసారధి

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, మార్చి నాటికి మరొక 50వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయటానికి లక్ష్యాలను నిర్దేశించాలని రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధసారధి అధికారులను ఆదేశించారు..రాష్ట్రంలో అమలు అవుతున్న గృహనిర్మాణలపై మంత్రి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పూర్తి అయిన లక్ష ఇళ్ల నిర్మాణాలకు త్వరలో ప్రారంభించి లబ్ధిదారులుకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించేరు.రాష్ట్రంలో ఒక జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని, మిగిలిన జిల్లాలలో మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు ఇంటితాళాలు అందిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించేరు. ఇళ్ళ నిర్మాణాలు జరిగిన కాలనీలకు మౌలిక సదుపాయాలు కలిగించాటానికి చర్యలు చేపట్టాలని, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయితీ రాజ్, విద్యుత్ తదితర అధికారులతో >>2

## ఫిబ్రవరి 1 నుంచి

# కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు



సోమవారం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లి ఐజీ కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రభుత్వం కీలక నిర్ణయం
## కొన్ని ప్రాంతాల్లో భూమి విలువ తగ్గింపు: మంత్రి సత్యప్రసాద్

**విజయవాడ, డిసెంబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో భూమి రిజిస్ట్రేషన్ విలువలను తగ్గించబోతున్నామన్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పెంపుదల గానీ, తగ్గింపు కానీ ఉండదని స్పష్టం చేశారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారం రిజిస్ట్రేషన్ విలువలను పెంచిందని.. వాటన్నింటినీ సరి చేస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లి ఐజీ కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాహితపాలన కొనసాగుతుందని తెలిపారు. లక్ష 82 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టామని చెప్పారు. రెవెన్యూ సదస్సులకు మంచి రెస్పాన్స్ వస్తోందని అన్నారు. గడిచిన ఐదేళ్ల రెవెన్యూ సమస్యలు గాలికి వదలివేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం చేసిన తప్పులు ఇప్పుడు సరిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రోత్ సెంటర్స్ ఆధారంగా చార్జీలు పెరుగుతాయని అన్నారు. మొట్టమొదటిసారిగా రిజిస్ట్రేషన్ చార్జీలు ఎక్కువగా ఉన్నచోట తగ్గిస్తున్నామని చెప్పారు. మొత్తం మీద 0 నుంచి 20శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు తిరుగుదల ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ చార్జీలు 0శాతం మాత్రమే ఉన్నాయన్నారు. రూ. 9,500 కోట్లు టార్గెట్ రీచ్ అవుతామని తెలిపారు. గత నెలతో పోల్చితే ఈ నెల రెవెన్యూ పెరిగిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.రూ. 1.30 వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం వైసీపీ ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతున్నట్లు >>2

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు

# తిరుమలేశుని దర్శనాలు 2లో

# విశాఖ సెంట్రల్ జైలులో అసలేంజరిగింది?

## 37 మంది సిబ్బంది బదలీకి కారణాలు?
## వాస్తవాలు వెల్లడించిన జైలు సూపరింటెండెంట్



**విశాఖపట్నం, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రెండు రోజుల కిందట విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బంది ఆకస్మికంగా ఆందోళనకు దిగడమే కాకుండా, వారి కుటుంబ సభ్యులు కూడా జైలు వద్ద ధర్నాలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్రంలోని జైళ్ల పరిస్థితిపై ప్రసారమాధ్యమాలు భిన్నకోణాల్లో ప్రసారం చేశాయి. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి విశాఖ సెంట్రల్ జైల్లోని 37 మంది సిబ్బందిని రాష్ట్రంలోని ఇతర జైళ్లకు బదిలీ చేయడం మరింత చర్చనీయాంసమైంది. అయితే విశాఖ సెంట్రల్ జైల్లో అసలు ఏం జరిగిందన్న విషయం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదు. ఈ వివరాలు తెలుసుకునేందుకు విశాఖ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ మహేష్ బాబును 'ప్రభాతవార్త' సంప్రదించగా గత మూడు రోజులుగా జరుగుతున్న పరిస్థితుల గురించి వివరించారు.

**914మంది ఉండాల్సిన జైల్లో 2076 మంది ఖైదీలా?**

విశాఖ సెంట్రల్ జైల్లో ఖైదీల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ జైల్లో 914 మందిఖైదీలు ఉండే సదుపాయంఉంది. కానీ ఈ జైల్లో ఇప్పుడు 2076 మంది ఖైదీలు ఉంటున్నారు. వీరిలో 1150 మంది గంజాయి స్మగ్లర్లు, 80 నుంచి 90 మంది రౌడీ షీటర్లు ఉన్నారు. ఇక ఖైదీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు సరిపడిన సిబ్బంది లేకపోవడం గమనార్హం. ఖైదీలకు మెడిసిన్ అందించేందుకు అవసరమైన ఎంఎన్‌ఓ కూడా లేకపోవడం శోచనీయం. తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్.డి.జి.కి దృష్టికి తీసుకువెళ్లాలని మహేష్ బాబు వెల్లడించారు. సెంట్రల్ జైల్లో ఉన్న సిబ్బంది రోజుకు ఆరు గంటలు మాత్రమే పని చేసేవారు. ప్రభుత్వఉద్యోగి కనీసం రోజుకుఎనిమిది గంటలు పని చేయాలి.గతంలో ఉన్న మూడు షిఫ్ట్ లను రెండు షిఫ్ట్ లకు కుదించామని ఇందులో కూడా సిబ్బంది తగిన విశ్రాంతి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మహేష్ బాబు వివరించారు.

**తనిఖీలు కట్టుదిట్టం... ఇదే ఆందోళనకు కారణం**

సెంట్రల్‌జైల్లో కొంతమంది సిబ్బంది క్యారేజీలలో ఆహారంతోపాటు, గంజాయి >>2




మహాకుంభ్ జరిగే ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటున్న యాత్రికులు

# కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు

>> మంత్రి అనగాని తెలిపారు. గ్రోత్ సెంటర్ల ఆధారంగానే రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతున్నట్లు చెప్పారు. సగటున 15 శాతం నుంచి 20 శాతం వరకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జనవరి 15 నాటికి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో భూమి రిజిస్ట్రేషన్ విలువలను తగ్గించబోతున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో పెంపుదల, తగ్గింపు కానీ ఉండదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారం రిజిస్ట్రేషన్ విలువలను పెంచిందని.. వాటన్నింటినీ సరి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రెవెన్యూ గ్రీవెన్సులలో వచ్చిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నరసరావుపేటలో రూ. 12లక్షలు ఉన్న ల్యాండ్ ఇవాళ రూ.1.8 కోట్లకు వచ్చింది.. దీనిపై మాట్లాడామన్నారు. గ్రోత్ కారిడార్ల ఆధారంగా ఏం చేయాలనే దానిపై దృష్టి పెట్టామన్నారు. జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా భూములను గుర్తిస్తామని తెలిపారు. పది జిల్లాల్లో 50 నుంచి 60 అభ్యంతరాలు వచ్చాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.కమిటీ సిఫారసులు, గ్రోత్ కారిడార్ల అధ్యయనం ద్వారా రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు ఉంటుందని తెలిపారు. 200 మంది దాకా డిజిటల్ అసిస్టెంట్‌లను రిజిస్ట్రేషన్ విధానంలో వినియోగిస్తామని అన్నారు. గ్రెండ్లీ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రతీ చోటా ఉండేలా చూస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.6200 కోట్లు రెవెన్యూ శాఖలో ఆదాయం ఉందని.. మార్చి నాటికి రూ. 10వేల కోట్లు దాటే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రూ.120 కోట్ల వరకూ రిజిస్ట్రేషన్ ఆదాయం పెరిగిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పు వల్లే కరెంటు ఛార్జీలు పెరగడం జరిగిందన్నారు. 22.4 మిలియన్ యూనిట్ల మిగులును నాశనం చేశారని మండిపడ్డారు. సెప్టెంబర్ నెల తప్ప మిగిలిన నెలల్లో ఎక్కువగానే రిజిస్ట్రేషన్‌లు జరిగాయని చెప్పారు. రీసర్వే వల్ల వచ్చిన నష్టాలపైన కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రూ. 198 కోట్లు రీసర్వే ఇన్వెంటివ్ వచ్చింది.. సబ్ రిజిస్ట్రార్, ఎమ్మార్వో కార్యాలయాల పునరుద్ధరణకు వినియోగిస్తామని తెలిపారు. 596 జీఓతో డీఏపీజన్‌లు కొట్టేస్తామని అన్నారు. అధికారి ఎవరు ఏ స్థాయిలో భూ సమస్యల్లో ఇన్వాల్వ్ అయినట్టు తెలిసినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.1.70 లక్షలు గ్రీవెన్సులు వస్తే 11,340 సమస్యలు పరిష్కరించామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, స్టాంపులు రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ శేషగిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా 9 ప్రాజెక్టులు

>> **అజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్**

శ్రీ సత్యసాయి జిల్లా గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ 70.71 ఎకరాల్లో మూడు దశల్లో వచ్చే ఆరేళ్లలో పూర్తయ్యేలా ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల గ్రీన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 2,381 మందికి ఉపాధి కలుగుతుంది. ఇంకా బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్, క్లిక్ అయిన క్లీన్ ఎనర్జీ పాలసీ, ఏఎం గ్రీన్ అమ్మోనియా(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జాన్ కోకిరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ, క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రానున్నాయి.

# తెలుగుతల్లికి జలహారతి

>> తల్లికి జలహారతి అంటున్నాం. గోదావరి నుంచి కృష్ణ నాగార్జున సాగర్ రైట్ మెయిన్ కెనాల్ బొల్లాపల్లి అక్కడ నుంచి బనకచర్ల పోలవరం డ్యాం నుంచి ప్రకాశం బ్యారేజ్ రైట్ మెయిన్ కెనాల్, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వరకు తీసుకెళ్తాం. 4వేల నుంచి 10 వేల క్యూసెక్కుల పేరులో కెనాల్‌గా ఇప్పాం అది కాస్ట్ ఎక్కికేట్‌తో ఉంటుంది. ఇది చేస్తే కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలకు అనుసంధానమై 2 టీఎంసీలు తీసుకెళ్లగలుగుతాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్:**

గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమగ్ర నదుల అనుసంధానంతోనే రాష్ట్రంలో కరవు, ఇతర విపత్తులు ఎదుర్కోగలమని తెలిపారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేసి నీటిని ఒడిసిపట్టుకోవటంతో 729 టీఎంసీల నీరు నిల్వచేసుకోగలిగామన్నారు. సమగ్ర నదుల అనుసంధానం చేస్తే భవిష్యత్తులో నీటి సమస్యలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. ఖరీఫ్ తర్వాత ఇంతపెద్ద మొత్తంలో నీటిని నిల్వ చేయటం చరిత్రలో ఇదే ప్రథమమని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో నీటి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు.

**చరిత్ర తిరగరాయబోయే ప్రాజెక్టు**

ఈ ప్రాజెక్టు వల్ల 80 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుందని వ్యాఖ్యానించారు. దాదాపు 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని వివరించారు. అటవీ భూమి 17 వేల ఎకరాలు అవసరం అవుతుందన్నారు. చరిత్ర తిరగరాయబోయే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. రాబోయే తరాలకు నీటి సమస్య లేకుండా చేసే ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో కూడా చర్చ జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

హైబ్రిడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన: గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును హైబ్రిడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రైవేటు సంస్థలు ప్రాజెక్టు చేపడితే తర్వాత ప్రభుత్వం వాటికి చెల్లింపులు చేసే హైబ్రిడ్ విధానం రాజస్థాన్‌లో చేశారని గుర్తు చేశారు. రహదారుల నిర్మాణం ఎలా జరుగుతోందో, ప్రాజెక్టుల నిర్మాణం కూడా ప్రైవేటు సంస్థలు చేపట్టి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.

# అసలేంజరిగింది?

>> ప్రత్యేకమైన సెల్ ఫోన్లు తీసుకువెళ్లి ఖైదీలకు అందించే వారిని తాను వచ్చిన తర్వాత దీనిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకున్నానని సూపరింటెండెంట్ మహేష్ బాబు వివరించారు. తమను ఖైదీల ముందు తనిఖీల పేరుతో వేధిస్తున్నారంటూ కొంతమంది సిబ్బంది ఆరోపించడంలో ఏమాత్రం వాస్తవం లేదని, నాలుగు గోడల మధ్య ఈ తనిఖీ జరుగుతోందని సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. ఇందులో ఒక ఉద్యోగి ఉన్నతాధికారులపై దురుసుగా మాట్లాడాడని అందుకే ఆ ఉద్యోగిని సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చెప్పారు ఉద్యోగిని సస్పెండ్ చేయడం, తనిఖీలు కట్టుదిట్టం చేయడాన్ని కొంతమంది సిబ్బంది వ్యతిరేకించి తన ముందు అర్ధ నగ్నంగా నిలబడ్డారని చెప్పారు. ఉద్యోగిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని అంశంతో పాటు మరికొన్ని డిమాండ్లతో సిబ్బంది ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయి దాటడంతో విషయాన్ని డీఐజీ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన శనివారం అర్ధరాత్రి విశాఖకు వచ్చి విషయం పూర్తిగా తెలుసుకొని 37 మందిని ఇక్కడి నుంచి బదిలీ చేశారని మహేష్ బాబు పేర్కొన్నారు. జైళ్ళ శాఖ నిబంధన ప్రకారం తను నడుచుకుంటున్నాను తప్ప, సిబ్బందిని వేధించాలన్న ఉద్దేశం తనకు లేదని చెప్పారు.

# లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

>> సమావేశలు నిర్వహించి ప్రణాళికలు రూపొందించాలని,మంత్రి ఆదేశించేరు.అవసరమైతే పంచాయితీరాజ్,రహదారులు,భవనాలు,పురపాలక శాఖ మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిధులు విడుదలకు మంత్రుల స్థాయిలో సమావేశాలు నిర్వహిద్దామని మంత్రి పార్థ సారధి వివరించేరు.ప్రతీ రోజు జిల్లా అధికారులుతో సమావేశాలు నిర్వహించాలని,ఇళ్లనిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించేరు.రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె..రాజబాబు రాష్ట్రంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవాలకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ జ్రీ.వీ.ప్రసాద్, సూపండెంట్ ఇంజినీర్లు జయరామాచారి, నాగభూషణం ఇతర అధికారులు పాల్గొన్నారు.



అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్ సమీపంలో సోమవారం భారీగా ఆందోళన జరుపుతున్న రైతులు

# పిఎస్ఎల్‌వి సి-60 సూపర్ సక్సెస్

>> వ్యవధిలో స్పేడెక్స్-బి ఉపగ్రహాన్ని భూమికి 470 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో 55 డిగ్రీల కోణంలో ప్రవేశపెట్టింది. అనంతరం మూడు సెకన్ల వ్యవధిలోనే స్పేడెక్స్-ఎ ఉపగ్రహం కక్ష్యలోకి చేరింది. ప్రయోగ సమయంలో ఛేజర్ మరియు టార్గెట్ ఉపగ్రహాల మధ్య తక్కువ దూరం ఉంచి అనంతరం శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ ఉపగ్రహాల కదలికల ద్వారా చివరికి ఒక్కచోటకు చేర్చడం ఈ ప్రక్రియలో భాగమవుతుంది. 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో మొదలై దశలవారీగా రెండు ఉపగ్రహాలు ఒక దానికొకటి దగ్గరగా వచ్చి అనుసంధానం అయ్యేందుకు ఇస్రో భూకేంద్రాల నుంచి పరిశోధనలు చేస్తారు. ఈ అనుసంధానం తర్వాత విద్యుత్ ప్రసారాన్ని కొనసాగించి మళ్లీ విడిపోయి, మళ్లీ కలుసుకోవడం అనేది ఇంకో ప్రక్రియ అందుకనే ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఈ పరిశోధన గురించి మాట్లాడుతూ ఒకటి లేదా అంతకుమించిన సార్లు అంతరిక్షంలో ఉపగ్రహాలు అనుసంధానం చేస్తామని ప్రకటించారు. ఈ డాకింగ్ ప్రక్రియ ప్రపంచంలో ఇంతకుముందు అమెరికా, రష్యా, చైనా దేశాలకు మాత్రమే అందుబాటులో ఉంది. వీటి సరసన భారత సగర్వంగా చేరింది. ఇది భారత అంతరిక్ష పరిశోధనలో అత్యంత సాంకేతిక వ్యవస్థకు ఒక నిదర్శనంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇదిలావుంటే స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం విజయవంతం కాగానే, శ్రీహరికోట లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందించుకున్నారు.



సోమవారం షార్‌లో రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న సందర్శకులు

**పిఓఇఎం ద్వారా 24 పేలోడ్లు కక్ష్యలోకి..**

పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌లోని నాలుగవ దశలో అమర్చిన 24 పేలోడ్లు అంతరిక్షంలో వివిధ కక్ష్యలలోకి ప్రవేశించాయి. దీనికి కొంత సమయం పట్టింది. షార్ నుంచి పిఎస్ఎల్‌వి-సి60 ప్రయోగం 99వది కాగా, ఈ ఒక్క రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలు 24 పేలోడ్లను విజయవంతంగా ప్రయోగించారు. ఈ 24లో 14 కీలకమైన ఉపకరణాలు ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించగా, వివిధ విశ్వవిద్యాలయాలు, స్టార్టప్ సంస్థలు రూపొందించారు.ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలకుచెందిన ఇన్నిఉపగ్రహాలను ఒకే రాకెట్ మోసుకెళ్లింది.

**పిఎస్ఎల్‌వి అంటేనే సక్సెస్**

పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో సోమవారం జరిగిన రాకెట్ ప్రయోగం 62వది. ఇందులో ఇప్పటికి 29 ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. కేవలం రెండు మాత్రమే అపజయం పొందగా, ఒకటి పాక్షిక విజయం సాధించింది. భారత అంతరిక్ష పరిశోధనలో పిఎస్ఎల్‌వి రాకెట్‌కు ఉన్న ప్రత్యేకత అంతా ఇంతా కాదు. అతి త్వరలో జరగనున్న 100వ రాకెట్ ప్రయోగానికి ముందు సోమవారం అద్వితీయ విజయంతో శాస్త్రవేత్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతరిక్షంలోనే ఉపగ్రహాల అనుసంధానం అనే కీలక పరిశోధన విజయవంతమైతే ఇతర దేశాలకు తాము ఏమాత్రం తక్కువ కాదని నిరూపించు కున్నట్లవుతుంది. అమెరికా, రష్యా, చైనా దేశాల డాకింగ్ సామర్థ్యానికి మన సామర్థ్యం కూడా తోడయింది. ఈ ప్రయోగంతో భవిష్యత్‌లో ఇస్రో అంతరిక్షంలో ఏర్పాటు చేసే స్పేస్ స్టేషన్ నిర్మాణానికి ఉపగ్రహాల సమూహాన్ని ఒకచోటికి చేర్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 270485
2nd Prize Rs.7000/- 39368
3rd Prize Rs.3500/-
09861 25452 40567 40604 44052
50433 56703 56820 72639 87994
4th Prize Rs.200/-
1289 1541 2109 2261 4195
4309 5338 6732 7355 9885
5th Prize Rs.100/-
0810 1206 1238 1944 7289
7364 8537 8591 8723 9331
6th Prize Rs.50/-
0018 1236 2522 4349 5743 7826
0130 1279 2928 4383 5764 8131
0150 1381 2938 4485 5832 8323
0169 1441 2980 4512 5884 8418
0300 1525 3054 4643 6320 8536
0332 1609 3121 4687 6540 8619
0438 1678 3131 4693 6635 8768
0443 1713 3228 4776 6697 8923
0479 1760 3286 4873 6709 9003
0651 1805 3325 4902 6782 9324
0714 1908 3453 4920 6897 9377
0751 1961 3725 5129 7077 9401
0838 2125 3740 5441 7088 9471
0865 2179 3822 5523 7164 9538
0898 2255 4019 5530 7443 9591
1186 2429 4284 5616 7496
1226 2486 4296 5729 7799

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 082375
2nd Prize Rs.7000/- 62873
3rd Prize Rs.3500/-
07216 10770 30351 43650 63381
74405 77745 83547 84858 97887
4th Prize Rs.200/-
1432 1541 2282 2546 3493
4755 5740 6856 7200 8777
5th Prize Rs.100/-
0309 1148 3451 3874 4472
5446 7010 8669 9061 9085
6th Prize Rs.50/-
0222 1900 3109 5317 7257 8694
0242 2180 3317 5351 7335 8716
0431 2229 3470 5457 7339 8746
0437 2265 3883 5468 7657 8779
0485 2364 3985 5785 7726 9022
0868 2401 4115 6090 7869 9069
0894 2527 4303 6144 7901 9117
0897 2545 4390 6200 7902 9279
0963 2656 4418 6435 7989 9455
1025 2661 4584 6472 7999 9480
1081 2681 4730 6481 8002 9607
1086 2759 4928 6519 8019 9611
1314 2898 4946 6748 8109 9614
1552 3032 5026 6845 8129 9623
1762 3050 5039 7014 8354 9822
1773 3079 5232 7047 8384
1896 3099 5286 7077 8446

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 531506
2nd Prize Rs.7000/- 86873
3rd Prize Rs.3500/-
01325 07723 07817 12425 14638
20064 47061 47078 61328 87282
4th Prize Rs.200/-
0224 1191 2556 4326 4433
4775 5839 7066 8827 9882
5th Prize Rs.100/-
0098 1712 2042 3400 3749
5680 6825 7365 7982 8863
6th Prize Rs.50/-
0242 1657 3024 4535 6224 7855
0286 1774 3111 4537 6378 8003
0430 1838 3118 4662 6586 8444
0495 1851 3163 4773 6674 8575
0497 2140 3206 4821 6690 8606
0624 2152 3275 5080 6735 8744
0649 2177 3366 5083 6749 8797
0658 2190 3412 5135 6800 8906
0704 2365 3495 5359 6867 9065
0799 2409 3812 5497 7019 9188
0810 2447 3845 5537 7170 9268
[illegible]

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 123789
2nd Prize Rs.7000/- 08043
3rd Prize Rs.3500/-
03937 06732 08260 51300 53998
60926 72885 95487 96031 98271
4th Prize Rs.200/-
0903 0968 4145 4967 5845
7097 7375 8339 8565 9461
5th Prize Rs.100/-
0748 0871 0875 4869 5737
6147 6265 6440 9164 9375
6th Prize Rs.50/-
0017 1293 2902 4532 6764 8326
0018 1746 2946 4855 7108 8357
0053 1814 3090 4916 7115 8816
0056 1852 3125 5068 7138 8886
0087 1853 3511 5311 7235 9149
0167 1964 3533 5565 7332 9204
0255 2221 3558 5712 7443 9256
0280 2226 3863 5839 7453 9314
0387 2380 3881 5920 7608 9460
0397 2381 4003 6069 7709 9732
0412 2408 4050 6115 7858 9758
[illegible]

DEAR SERIES Dr No:27
[illegible]

THANGAM SERIES Dr No:27
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 373428
2nd Prize Rs.7000/- 63633
3rd Prize Rs.3500/-
25708 34910 44355 50756 59554
61232 65667 66484 76800 82916
4th Prize Rs.200/-
0556 0800 1591 3161 3291
3425 6008 9231 9438 9587
5th Prize Rs.100/-
0000 0121 0306 2310 3656
4187 5270 7439 9729 9987
6th Prize Rs.50/-
0047 1793 3650 5843 7186 8538
0565 2098 3662 5874 7255 8656
0578 2250 3777 6029 7347 8848
0589 2365 4081 6050 7504 8983
0609 2410 4103 6055 7622 9191
0742 2473 4226 6109 7624 9445
0942 2560 4265 6268 7657 9490
0984 2581 4610 6352 7684 9653
1064 2608 4657 6408 7811 9697
1221 2826 4711 6519 7989 9741
1303 3162 4763 6719 8046 9756
1438 3250 4969 6760 8075 9874
1615 3293 5256 6818 8294 9914
1702 3412 5453 6845 8297 9930
1716 3486 5592 6897 8431 9961
1738 3508 5690 6941 8444
1742 3542 5781 7170 8493

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 421900
2nd Prize Rs.7000/- 65236
3rd Prize Rs.3500/-
14644 27516 38453 40704 40912
43936 59462 67618 70205 84920
4th Prize Rs.200/-
0917 3064 3925 4834 5533
5809 7663 9156 9240 9953
5th Prize Rs.100/-
1070 1942 2681 3278 5003
6882 7098 7919 8624 8875
6th Prize Rs.50/-
0231 1688 3081 4867 6684 8134
0358 1763 3429 5062 6775 8220
0394 1782 3485 5129 6786 8501
0413 1918 3572 5366 6789 8646
0426 2303 3765 5419 6852 8747
0452 2368 3772 5469 6942 9021
0509 2385 3997 5542 6970 9070
0545 2386 4040 5561 7046 9304
0760 2484 4155 5648 7087 9469
0914 2536 4229 5821 7117 9581
1118 2551 4274 5840 7135 9584
1261 2666 4379 5875 7380 9606
1266 2711 4507 5876 7416 9629
1463 2803 4524 5923 7470 9652
1511 2895 4705 6015 7496 9720
1557 2962 4782 6410 7728
1650 2978 4822 6616 7945

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 166432
2nd Prize Rs.7000/- 56309
3rd Prize Rs.3500/-
03950 09958 34325 48169 63348
65537 82276 87854 89419 96790
4th Prize Rs.200/-
0357 0965 1569 3340 6090
6350 8093 8513 8584 8988
5th Prize Rs.100/-
[illegible]

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 245103
2nd Prize Rs.7000/- 85814
3rd Prize Rs.3500/-
10473 29695 37488 45371 51193
57694 67267 68304 69702 90038
4th Prize Rs.200/-
0157 0468 0761 1943 2345
2682 2881 8184 8520 8913
5th Prize Rs.100/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:27
[illegible]

LION SERIES Dr No:27
[illegible]

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు
# తిరుమలేశుని దర్శనాలు
### రెండులేఖలకు విఐపి బ్రేక్,రెండు లేఖలకు ఎస్ఇడి : సిఎం చంద్రబాబు

**తిరుమల,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అందరివాడని, కొందరికే పరిమితం చేయడం మంచిదికాదని తెలంగాణ ప్రజాప్రతినిధుల నుండి తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి వ్యక్తమైన విషయం విదితమే. ఈనేపధ్యంలో టిటిడి బోర్డులో కూడా ఐదుమంది తెలంగాణ వాసులు సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు తెలంగాణాకు చెందిన ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు, మంత్రులు స్వయంగా వస్తేనే వారికి తిరుమలలో టిటిడి అధికారులు వెంకన్న దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. వారి సిఫార్సు లేఖలకు గత ఆరునెలలుగా ఎలాంటి దర్శనాలు ఇవ్వడం లేదు. దీనిపై ఇప్పటికే తెలంగాణకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దీనిపై తాజాగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి ఈ విషయంపై స్పష్టత తీసుకున్నారు. ఇకనుండి తెలంగాణ ప్రజాప్రతినిధులు జారీచేసే సిఫార్సు లేఖలపై ప్రాధాన్యత బట్టి రెండుసార్లు విఐపి బ్రేక్ దర్శనాలు, రెండు సార్లు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కల్పించేందుకు అంగీకరించారు. ఇకపై వారంలో నాలుగు రెండు దఫాలుగా దర్శనాలకు తెలంగాణా ప్రాంత ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతినిస్తామని టిటిడి వెల్లడించింది.

## రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని భార్యకు మరోసారి నోటీసులు

**విజయవాడ డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మరోసారి నోటీసులు జారీ చేశారు. గోదాములో బియ్యం మాయంపై ఇటీవల ప్రాథమిక విచారణ చేపట్టిన పౌరసరఫరాల శాఖ అధికారులు తొలుత 185 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం షార్టేజీ వచ్చినట్లు గుర్తించారు. దీనికిగానూ ఇప్పటికే ఆమె రూ.1.68 కోట్లు జరిమానా చెల్లించారు. అయితే తాజాగా ఈ అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టిన అధికారులు మొత్తంగా 378 మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్లు తేల్చారు. దీంతో పెరిగిన షార్టేజీకి కూడా జరిమానా చెల్లించాలని తాజాగా మరోసారి నోటీసులు జారీ చేశారు. అదనంగా మరో రూ.1.67 కోట్లు చెల్లించాలని గీతాంజలి శర్మ నోటీసుల్లో పేర్కొన్నారు.

# అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చారు..

>> ఘటన గురించి చెప్పి తీసుకెళ్లాల్సింది. చట్టం అందరికీ సమానం. అర్జున్‌కు చెప్పి ఉన్నా ఒక్కోసారి ఆ అరుపుల్లో అతనికి వినిపించలేదేమో. అల్లు అర్జున్ తరపున బాధితుల ఇళ్లకు ఎవరో ఒకరు వెళ్లి ఉంటే బాగుండేది. అప్పుడు రచ్చ అవకుండా ఉండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దానిని గొడ్డలి వరకు తెచ్చారనేది నా అభిప్రాయం. ఇంతమంది మేము అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. అభివాదం చేయకపోతే... ఆ నటుడుపై ప్రజల్లో వేరే భావన ఉంటుంది. పొగరు, బలుపు అని అందరూ చర్చ పెడతారు. ఈ ఘటనలో నా వల్ల చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంటుంది. వెళ్లి ఆ బిడ్డ కోసం మేమున్నాం అనే భరోసా ఇవ్వాలి. సినిమాఅంటే టీం వర్క్. ఇక్కడ అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చారు. ఇది కరెక్ట్ కాదని నా అభిప్రాయం అని పవన్ అన్నారు.

# ఉచిత బస్సు ఉగాది నుంచి!

>> చేసి సమగ్ర నివేదిక రూపొందిస్తున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు త్వరితగతిన పూర్తి చేసి సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా తనకు అందచేయాలని సీఎం చంద్రబాబు కోరారు. ఉగాది నాటికి పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చేలా పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రాబాబు ఆదేశించారు.

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు:**

ఈ పథకంపై అధ్యయనం చేసేందుకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి నేతృత్వంలో ఇటీవల మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఈ ఉపసంఘం ఇతర రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమలు తీరును చూడటంతో పాటు, అధికారులిచ్చిన నివేదికపైనా పరిశీలన చేయనుంది. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం సగటున 44 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. ఇందులో పాస్‌హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లను కొనుగోలు చేస్తారు. వీరిలో సూపర్‌లగ్జరీ, అల్ట్రాడీలక్స్, ఏసీ సర్వీసుల్లో ప్రయాణించేవారు దాదాపు 3 లక్షల మంది వరకు ఉన్నారు. మిగిలిన 24 లక్షల మంది పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసు, విశాఖపట్నం, విజయవాడలోని సిటీ ఆర్డినరీ, మెట్రో సర్వీసు ప్రయాణికులు. ఈ సర్వీసుల్లోనే రోజుకు ప్రయాణికుల సంఖ్య 10 లక్షల వరకు పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నిత్యం ప్రయాణించేవారిలో 40 శాతం మహిళలు, 60 శాతం పురుషులు ఉంటున్నారు. స్త్రీలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య 60 శాతానికి చేరుతుందని అధికారులు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి రా.3.22
పూర్వాషాఢ రా.12.03
వర్జ్యం ఉ.9.35-11.11
దు.ఉ.8.58-9.42, 2) రా.10.17-11.01
శుభసమయం : ఉ.7.00-7.50,
సా.4.55-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఎంతో సన్నిహితంగా ఉన్నవారు మీకు విరుద్ధంగా మారి మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**మిథునం:** పిల్లల క్షేమం కోసం, మీ భవిష్యత్తు కోసం ఎక్కువ యోచిస్తారు. విదేశీ పర్యటనలు.

**కర్కాటకం:** చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రలాభం.

**కన్య :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన ఒకానొక విషయంలో ఏ నిర్ణయం తెలుసుకోలేని సందిగ్ధావస్థను ఈ రోజు ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** శరీర ఆరోగ్యం గురించి తగిన జాగ్రత్తలు ముందుగానే తీసుకోవలసి వుంటుంది.

**మకరం:** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదాపడకుండా చూడండి. శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** అకాల భోజనం, శారీరక శ్రమ ఈ రోజు అనివార్యం. సోదరుల కలయిక.

**మీనం:** వ్యాపార లావాదేవీలలో ముఖ్యంగా అమ్మకాలలో నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన

## అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి: ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,డిసెంబరు 30, ప్రభాతవార్త:** ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పాలన కొనసాగించాలని, అధికారులు తమ పని తీరుతో ప్రజల్ని మెప్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అప్పుడే ప్రజా రంజకపాలన సాకారమవుతుందని ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై ఎప్పటకప్పుడు ప్రజాభిప్రాయ సేకరించి అందుకు తగ్గట్టు అధికారులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఇకపై ప్రతిసోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్ పై సమీక్ష ఉంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమ అమలుకు రీచ్‌ల్లో సీసీ కెమెరాలు, వాహనాల జీపీఎస్ ద్వారా పర్యవేక్షణ జరగాలని, ఇసుక విధానంపై ఎప్పటికప్పుడు ఐవీఆర్‌ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఆర్టీసీ, దేవాలయాలు, ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్ అమలు చేసి దేవాలయాలకు వెళ్లే భక్తులు,



సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగులనుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలాఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రా యాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు. రాష్ట్రంలో రూ.860కోట్లతో జరుగుతున్న రోడ్ల మరమ్మతులపైనా స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించాలని, అసంతృప్తి ఉంటే దానికి గల కారణాలను విశ్లేషించి పనులు మెరుగుపరచాలన్నారు. ఇప్పటి వరకు 6,228 కి.మీ మేర రహదారులపై గుంతలు పూడ్చినట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీపం పథకం, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కూడా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. రాష్ట్రం లోని ప్రభుత్వ సామాజిక ఆస్తులను జీఐఎస్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొలిక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. 15,425 పంచాయతీలకు 2,044 పంచాయతీల్లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలనవి కూడా జనవరిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 47,34,097 మంది పౌరులకు సంబంధించిన సమాచారం లేదని, అందులో ఇప్పటికే కొంత మంది డేటాను సేకరించామని ఇంకా మిగిలిన 31.17 లక్షల మంది డేటా జనవరి నెలాఖరు లోపు సేకరిస్తామన్నారు. అలాగే 6 ఏళ్ల వయసులో పున్న 10.23 లక్షల మంది చిన్నారులకు ఆధార్ లేదని, వాళ్లకు కూడా ఆధార్ ఇస్తామని అధికారులుతెలిపారు. 17 శాఖలకు సంబంధించి డేటా అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు. రైతులకు డ్రోన్ల వినియోగం అందు బాటులోకి తెస్తే వారికి సమయంతో పాటు అదనపు ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఇకనుంచి టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పాటు ఆడిట్ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం నుంచి పాలనలో గేరు మార్చబోతున్నామని, వేగం పెంచుతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ వేగానికి తగ్గట్టు అధికారులంతా పనిచేయాలని చెప్పారు.

# తిరుమల సమాచారం

## తిరుపతిలో నేడు ఫ్లైఓవర్లు మూసివేత

### 31 అర్ధరాత్రి సంబరాలు పరిమితమే

**తిరుపతి,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం, యాత్రాస్థలం తిరుపతిలో నూతన ఆంగ్ల సంవత్సర ఆరంభం వేడుకలకు నేటి రాత్రి తిరుపతిలోని ఫ్లయిఓవర్‌లు మూసివేస్తున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతిలో గరుడవారధి, ఎస్వీయూనివర్సిటీ సమీపంలోని ఫ్లయిఓవర్ లను మూసివేస్తామన్నారు. మంగళవారంరాత్రి 10గంటల నుండి ఈ ఫ్లయిఓవర్‌లపై ఎవరికీ అనుమతిలేదన్నారు. యాత్రికులు కూడా దీన్ని గమనించి వాహనాలను తిరుపతి నగరంలో ప్రయాణించాలన్నారు. తిరుపతిలో అర్ధరాత్రి వేడుకలను జాగ్రత్తగా జరుపుకోవాలని, రికార్డింగ్



డ్యాన్స్‌లు, అశ్లీలనృత్యాలు, తదితరాలు నిషేధమన్నారు. రాత్రి మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రోడ్లపై హంగామా చేస్తే చర్యలు తప్పదన్నారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు



**తిరుమల,డిసెంబరు30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేటకు సమీపంలోని శ్రీహరికోట నుండి ప్రయోగించబడిన పీఎస్ఎల్వీ-సి 60 విజయవంతం కోసం సోమవారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలు తిరుమలకు వచ్చారు. రాకెట్ నమూనాను ఇస్రో శాస్త్రవేత్తలు డైరెక్టర్ యశోధ, హెచ్‌ఎఫ్ఎస్ డైరెక్టర్ దినేష కుమార్ సింగ్, పిఆర్ఒ గుప్తతో కలసి ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో ఎక్కువ మందికి లబ్ధి

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిక సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామని అన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చామని తెలిపారు. దీన్నే స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ పింఛను మంజూరు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల నవంబరు 1వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ క్యాటగిరీ కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రకటించారని, ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు ఇస్తున్నామని తెలిపారు. నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 15వ తేదీ వరకు కొత్తగా 5,402 మందికి వితంతువు (ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి) క్యాటగిరీలో పింఛను మంజూరు చేశామన్నారు. వీరికి డిసెంబర్ 31వ తేదీన రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామని తెలిపారు. అలాగే గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పింఛను తీసుకోని 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందించనున్నామని ఆయన అన్నారు. వీరికి రెండు, మూడు నెలల మొత్తాన్ని కలిపి ఒకేసారి డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

## జీవన ప్రామాణికాల్లో తెలుగును ఉపయోగించాలి

### ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో 18 తీర్మానాలు: జివి పూర్ణచంద్

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో 18 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని సభల నిర్వాహక సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 6వ ప్రపంచ తెలుగు మహాసభలు విజయవం తంగా జరిగాయన్నారు. సహకరించిన సాహితీ మూర్తులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ సందర్భంగా తీర్మానాల వివరాలను తెలిపారు. ఇంటా, బయట అన్ని సామాజిక జీవన ప్రామా ణికాల్లో తెలుగును ఉపయోగించాలని, కనుమరుగైన పదాలను వెలికి తీసే బాధ్యతను రచయితలు తీసుకోవాలి. ఆంగ్ల పదాలకు సమానమైన పదాలను సృష్టించాలి. ప్రాథమిక విద్య వరకు మాతృభాషలో బోధన జరగాలి. డిగ్రీలో తెలుగును ఒక పాఠ్యాంశంగా బోధించేలా ప్రభు త్వం నిర్ణయం తీసుకోవాలి. ఇంజనీరింగ్, వైద్య విద్యను మాతృభాషలో బోధించాలనే కేంద్ర ప్రభుత్వ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జీవో 85ను హైకోర్టు కొట్టేయడంపై సుప్రీం కోర్టులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. హైకోర్టుల్లో వాద ప్రతివాదనలు, తీర్పులు తెలుగులో జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను పటిష్ఠంగా నిర్మించి నిధులు కేటాయించాలి. పాలనావ్యవహారాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరిగేలా చర్యలు తీసుకోవాలి. వైసీపీ తెలుగు అకాడమీని తెలుగు, సంస్కృత అకాడమీగా మార్చి, దిగజార్చిన దాని ఔన్న త్యాన్ని పునరుద్ధరించాలి. రాష్ట్రంలో తెలుగు వర్సిటీని, కళల పరిశోధన, పరిరక్షణ కోసం సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. సమగ్ర లక్ష్యాలు విధులు, నిధులతో వివిధ అకాడమీలను పటిష్టం చేయాలి. గ్రంథాలయ సంస్థలను పటిష్టం చేసి, పుస్తకాలు కొనుగోలు చేయాలి. రాష్ట్ర గ్రంథాలయం, రాష్ట్ర మ్యూజియం ఏర్పాటు చేయాలి. తెలుగులో



చదివినవారికి ఉద్యో గాల్లో 5శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. తెలుగు భాషను పరిరక్షించడానికి, సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టడానికి, కళారూపాలను, దృశ్యకళలను కాపాడడానికి తెలుగు ప్రభుత్వాలు సాంస్కృతిక, భాషా విధానాలను రూపొందించి ప్రకటించాలి.

## కార్మిక సమస్యల పరిష్కారానికై సమన్వయంతో పనిచేద్దాం

### కొత్త డిఆర్‌ఎంను కలిసిన రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 30,ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సమస్యల పరిష్కారానికై కార్మిక సం ఘాలతో కలిసి సమన్వయంతో పనిచేసి కార్మికులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేద్దామని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్‌ఎంగా సోమవారం లాంఛనంగా రిపోర్ట్ చేసి ఆయనకు రైల్వే ఎంప్లా యిస్ సంఘ్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు బాబు,ప్రభాకర్ ,డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి మల్లికార్జున, సిడబ్ల్యుసి సభ్యుడు కుళ్లాయప్పతో కూడిన ప్రతినిధి బృందం కలిసి అభినందనలు తెలిపింది.



## చంద్రబాబు నేతృత్వంలో బిసిలకు అందలం: మంత్రి సవిత



**సచివాలయం,డిసెంబరు 30,ప్రభాతవార్త :** బీసీల పట్ల నిబద్ధతను సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి చాటుకున్నారని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు.నూతన సీఎస్‌గా బిసి బిడ్డ విజయానంద్‌ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ మేరకు సోమవారం ఆమె మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి బిసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు.అన్న ఎన్టీఆర్,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ కు సీఎం చంద్రబాబుకు అవకాశమిచ్చారన్నారు.ఏపి చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఓ బిసి అధి కారి సీఎస్ నియమితులవ్వడం గర్వంగా ఉం దన్నారు.

**బిసిలకు కీలక బాధ్యతలు:** చంద్రబాబు నాయక త్వంలో బిసి నేతలకు,అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిసు ్తందని మంత్రి సవిత తెలిపారు.తన కెబినెట్‌లోమంత్రులుగా 8మందికి అవకాశమిచ్చారన్నారు.మరో బిసి సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడిని శాసనసభ స్పీ కర్‌గా నియమించారన్నారు.కింజరాపు రామ్మో హన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి గా బిసి నేత పల్లా శ్రీనివాస్ నియమితుల య్యారన్నారు. సీఎస్‌తోపాటు డిజిపి ద్వారకా తిరుమలరావు,టిటిడి చైర్ మ్‌న్ శ్యామలరావు కూడా బీసీలు కావడం గర్వకారణమన్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో ఏనాడు బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కీలకమైన పదవులన్నీ ఒకే సామాజిక వర్గా నికి కట్టబెట్టారన్నారు. బిసీలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని నిరూపించిన ఘనత సీఎం చంద్రబాబు కె దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చయ్యనాయుడు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ సంయుక్తంగా తెలిపారు.

## రైతు ఆత్మహత్యలను నిరోధించడంలో బ్యాంక్‌లు మానవీయ కోణంలో స్పందించాలి : రాజశేఖర్

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతిధి:** రైతు ఆత్మహత్యలను నిరోధించడంలో బ్యాంక్‌లు మానవీయ కోణములో స్పందించాలని వ్యవసాయ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయాధికారులతో రాజశేఖర్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు , కమిషనర్ ఉద్యాన శాఖ శ్రీనివాస్,రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కన్వీనర్ సి.భాస్కరరావు ,వ్యవసాయ ఉప సంచాలకులు పద్మావతి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్లు, వివిధ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల అధిపతులు పాల్గొన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో తరచుగా ఏర్పడుతున్న తుఫాన్లు ,అధిక వర్షాల కారణంగా వ్యవసాయము ఆటుపోట్లకు గురవుతూ వున్న ప్రస్తుత పరిస్థితులలో, రైతులు వారి మనోధైర్యం కోల్పో కుండా వారిలో భరోసాను ,మానసిక ధైర్యం పెంచెవిధముగా బ్యాంకర్లు,వ్యవసాయ సిబ్బంది రైతులకు పూర్తిస్థాయి తోడ్పాటు అందించాలని తెలిపారు


**NTPC లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)

**ప్రకటన**

నమోదిత కార్యాలయ చిరునామా: NTPC భవన్, కోర్-7, SCOPE కాంప్లెక్స్, 7-ఇనిస్టిట్యూషనల్ ఏరియా, లోధి రోడ్, న్యూఢిల్లీ-110003
కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నంబర్ – L40101DL1975GOI007966

1. పైన పేర్కొనబడిన పేరు గల పిటిషనర్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (CERC) న్యూఢిల్లీ ఎదుట 01.04.2024 నుండి 31.03.2029కు సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ స్టేషన్, స్టేజ్-I (1000 MW) యొక్క టారిఫ్ యొక్క నిర్ధారణకు పిటిషన్ దాఖలు చేసింది.
2. ఆ జెనరేటింగ్ స్టేషన్ యొక్క లబ్ధిదారులు:
a) A.P. ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ P & T కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-503013
b) A.P. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ శ్రీనివాస కళ్యాణ మండపం ప్రక్కన, కేశవాయన గుంట, తిరుపతి-517501
c) A.P. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ ఆఫీస్, గవర్నమెంట్ పోలిటెక్నిక్ ప్రక్కన, ITI రోడ్, విజయవాడ
d) తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ మింట్ కాంపౌండ్, కార్పొరేట్ ఆఫీస్, హైదరాబాద్-500063
e) తెలంగాణ నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఇ.నం.2-5-31/2, విద్యుత్ భవన్, హన్మకొండ, వరంగల్-506001
3. జనరేటింగ్ స్టేషన్ యొక్క సామర్థ్యం : 1000 MW
4. ప్రాజెక్ట్ యొక్క ఆమోదిత క్యాపిటల్ ధర (31.3.24 నాటికి) : రూ.3641.29 కోట్లు
క్యాపిటల్ ధరను ఆమోదించిన అధారిటీ : CERC
5. ఆపరేషన్ కమర్షియల్ యొక్క షెడ్యూల్ తేదీ : వర్తించదు
6. స్టేషన్ కమర్షియల్ ఆపరేషన్ యొక్క వాస్తవమైన తేదీ : 01.03.2003
7. స్టేషన్ యొక్క కమర్షియల్ ఆపరేషన్ యొక్క అప్‌డేట్ క్యాపిటల్ ధర : వర్తించదు
8. టారిఫ్ యొక్క వివరాలు :

| వివరాలు | గత సంవత్సరం 23-24* | నిర్ధారించవలసిన సంవత్సర-వారీ టారిఫ్ | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
| 1. కెపాసిటీ చార్జీలు (రూ.లక్ష/సం॥నకు) | 89460.32 | 85950.60 | 87670.04 | 90458.43 | 93317.64 | 94189.02 |
| 2. ఎనర్జీ చార్జీలు (రూ./kWh) | 4.294 | 4.086 | | | | |

*సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ స్టేషన్, స్టేజ్-I (1000 MW) కు 2019-24 కాలానికి టారిఫ్ యొక్క ట్రూయింగ్ అప్ (వాస్తవిక ఆదాయ వ్యయాల సమీక్ష)కు పిటిషన్ గౌరవనీయ CERC వారితో దాఖలు ప్రకారం.
9. టారిఫ్ యొక్క నిర్ధారణకు చేయబడిన పిటిషన్ యొక్క ఒక కాపీ, NTPC వెబ్‌సైట్ www.ntpc.co.inపై ట్యాబ్ "Notices" క్రింద ఉంచబడినది.
10. పిటిషన్‌లో కలిగి ఉన్న టారిఫ్ నిర్ధారణ కొరకు ప్రతిపాదనలపై ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే ఏ వ్యక్తిచే అయినా, లబ్ధిదారులతోసహా/కమిషన్ యొక్క ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా పిటిషనర్‌కు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ యొక్క 30 రోజులలోపుగా దాఖలు చేయవచ్చును.

ప్రదేశం : నోయిడా (U.P) (ఉమాశంకర్ మొహంతీ)
తేది : 04.12.2024 అడిషనల్ జనరల్ మేనేజర్ (కమర్షియల్)

విద్యుత్ రంగానికి నాయకత్వం


## వైకుంఠ ఏకాదశిన 'మాజీ' లకు ఆ ఒక్కరోజు దర్శనం నిల్

### ఏకాదశి నుండి తొమ్మిదిరోజులు రండి

### గోవిందమాల భక్తులూ టోకెన్లు తీసుకోవాలి



**సచివాలయం,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉం డవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మా త్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని వెల్ల డించారు. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దు చేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. తిరుమల శ్రీవేం కటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి కసరత్తు మొదలుపెట్టారు. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రాను న్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజు లుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించుకుని ప్రస్తుతం ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామా న్యభక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమవుతోంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాం గపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరి మితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శ నాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శ నాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సీమలో ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే బాబు

**అనంతపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ప్రధాన నదులను అనుసంధానించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం



వ్యక్తపరిచారు. ప్రతి ఏటా సముద్రంలో కలిసిపోయే గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు తపన ఫలితంగానే గోదావరి క్రిష్ణా పెన్నా నదుల అనుసంధానం జరగబోతోందన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎప్పటి నుంచో కేవలం ప్రతిపా దనల్లోనే ఉండిపోయిన నదుల అనుసంధాన ప్రక్రియ సీఎం ప్రత్యేక చొరవతో కార్యరూపం దాల్చబోతుండటం హర్షించదగ్గ పరిణామన్నారు. సీమ జిల్లాల్లో ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సీఎం ఆలోచనకు నిదర్శనమే ఈ నదుల అనుసంధానమని పేర్కొన్నారు. వరద సమయంలో గోదావరి నుంచి రోజుకు రెండు మూడు టీఎంసీల నీటిని మళ్ళించడం వల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. సుమారు రూ.80వేల కోట్ల వ్యయంతో చేపట్టబోయే ప్రాజెక్టును రాబోయే 3 నెలల్లో ప్రారంభానికి ప్రయత్నిస్తుండటం ముదావహమన్నారు. గోదావరి జలా లతో కృష్ణ డెల్టా, నాగార్జున సాగర్ ఆయకట్టు భూములకు సాగు నీరందంచడం సాధ్యప డుతుందన్నారు. పోలవరం ద్వారా కృష్ణా నదికి గోదావరి జలాలు మళ్ళించడంతో పాటు బొల్లాపల్లి వద్ద జలాశయం నిర్మించి అక్కడ నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటరుకు నీరు మళ్లిస్తారని వివరిం చారు

## రేవ్ పార్టీపై పోలీసు దాడులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ప్రభాతవార్త:** రాజనగరం నియోజవర్గం కోరుకొండ మండల పరిధి బూరుగుపూడిలోగల నాగసాయి ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి రేవ్ పార్టీపై పోలీసులు దాడులు నిర్వహించి, పలువురుపై కేసు నమోదు చేసినట్లు సిఐ సత్య కిషోర్ పేర్కొన్నారు. సోమవారం స్థానికపోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. రేవ్ పార్టీకి సిద్ధమైన 5గురు యువతులను,13 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో భాగంగా ఫెర్టిలైజర్స్ ఏజెంట్స్‌కి రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. ఈ దాడుల్లో మద్యంబాటిల్, సౌండ్‌సిస్టం, టేబుల్లను, రూ. 61,000 నగదు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు.




**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం – 530020. ఫోన్: 0891-2561181.

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. మెస్సర్స్ స్నేహా న్యూస్ ఛానల్ లిమిటెడ్, డి.నెం.50-61-3, సీతమ్మపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం – 530016. & మెస్సర్స్ స్నేహా న్యూస్ ఛానల్ లిమిటెడ్, కృష్ణ ప్లాజా, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.209, మెట్రో పిల్లర్ నెం.ఎ1188 ఎదురుగా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500004 & మెస్సర్స్ స్నేహా న్యూస్ ఛానల్ లిమిటెడ్, ఇ.నెం.6-2-29/3/12, దౌలత్ ప్లాజా, 3వ అంతస్తు, లకడీకపూల్, హైదరాబాద్ – 500004. 2. శ్రీమతి కటికల స్వర్ణ లత (హామీదారు), భర్త : కె. శివ భాగ్యరావు, డి-14, ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీ రోడ్డు 12, ఓహ్రిస్ రెస్టారెంట్ ఎదురుగా, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500034 & డి.నెం. 102, గాయత్రి నివాస్, రాఘవ కాలనీ, రోడ్ నెం.14, ఆశ హాస్పిటల్స్ దగ్గర, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్. 3. శ్రీ గుమ్మడి మనోరంజన్ (హామీదారు), తండ్రి : జి. రామశేషు, ఫ్లాట్ నెం.412, 3వ అంతస్తు, 'అక్షయ సత్య ప్రసాద్ విష్ణ' బ్లాక్ నెం.35, టి.ఎస్.నెం.990, వాల్తేరు వార్డు, చిన వాల్తేరు ఏరియా, వార్డు నెం.18, జివిఎమ్‌సి, విశాఖపట్నం. 4. శ్రీమతి కాజా అనూష (హామీదారు), భర్త: జి. మనోరంజన్, ఫ్లాట్ నెం.412, 3వ అంతస్తు, అక్షయ సత్య ప్రసాద్ బ్లాక్ నెం.35, టి.ఎస్.నెం.990, వాల్తేరు వార్డు, చిన వాల్తేరు ఏరియా, వార్డు నెం.18, జివిఎమ్‌సి, విశాఖపట్నం. 5. K2 ప్రోజెక్ట్స్ (కార్పొరేట్ హామీదారు) ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : కటికల శ్రీకాంత్, డి.నెం.6-2-1, 1/1 & 1/15/304, హై రెసిడెన్సీ, లకడీకపూల్, హైదరాబాద్ – 500080. 6. కటికల క్రాంతి కుమార్ (K2 ప్రోజెక్ట్స్ - పార్ట్‌నర్), తండ్రి : శివ భాగ్యరావు కటికల, 102, గాయత్రి నివాస్, రాఘవ కాలనీ, రోడ్ నెం.14, ఆశ హాస్పిటల్స్ దగ్గర, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500034. 7. కటికల శ్రీకాంత్ (K2 ప్రోజెక్ట్స్ - పార్ట్‌నర్), తండ్రి : శివ భాగ్యరావు కటికల, 102, సూర్య ప్లానెట్, శిల్ప పార్క్, కొండాపురా, శేరిలింగంపల్లి, కొత్తగూడ, కె. వి. రంగారెడ్డి – 500084. 8. పెయ్యల రాజీవ్ గాంధీ (K2 ప్రోజెక్ట్స్ - పార్ట్‌నర్), తండ్రి : కసివుడు పెయ్యల, 1-115, పి. తిమ్మాపురం, ఎస్‌సి పేట, పిఠాపురం, రాయవరం పిఆర్‌ఓ, తూర్పుగోదావరి జిల్లా – 533445. 9. శ్రీ కటికల శివ భాగ్యరావు (హామీదారు), తండ్రి : కటికల జార్జ్, డి.నెం.102, గాయత్రి నివాస్, రాఘవ కాలనీ, రోడ్ నెం.14, ఆశ హాస్పిటల్స్ దగ్గర, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500034. & శ్రీ కటికల శివ భాగ్యరావు (హామీదారు), తండ్రి : కటికల జార్జ్, డి-14, ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీ రోడ్డు నెం.12, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500034. 10. శ్రీ మరిడి విజయ కుమార్ (హామీదారు), తండ్రి : ఎమ్. రామ్ మోహన్‌రావు, డి.నెం.21-11/1-6, మధురా నగర్, సత్యనారాయణపురం, విజయవాడ. & శ్రీ మరిడి విజయ కుమార్ (హామీదారు), తండ్రి : ఎమ్. రామ్ మోహన్‌రావు, 132, నవరత్నాస్ బ్లూ మారినో, ఐఎన్ఎస్ కళింగ దగ్గర, చేపలుప్పాడ, విశాఖపట్నం – 531163. 11. శ్రీ గొల్ల కెన్నీ బాబ్ (హామీదారు), తండ్రి : గొల్ల బుల్లబ్బాయి, డి.నెం.9-2-509/బి, లంగర్ హౌస్, డైమండ్ కేఫ్ ప్రక్కన, హైదరాబాద్ – 500008. 12. శ్రీ అల్లాడి పున్నారావు (హామీదారు), తండ్రి : అల్లాడి పోలయ్య, ఫ్లాట్ నెం.204, బి-1 బ్లాక్, వుడా అపార్ట్‌మెంట్స్, కళింగ నగర్, ఎన్‌హెచ్-5, మాధవధార, విశాఖపట్నం – 530007. 13. చుక్కా ఎస్ ఆర్ సాగరిక (హామీదారు), తండ్రి : మోసెస్, డి.నెం. 6-8-22, హైయర్‌పేట, క్రిస్టియన్ పేట, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522403.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: Term Loan-TL - 37792342029; Term Loan-GECL - 39735563889; Term Loan- GECL- 2 - 40795963440.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.01-12-2024 నాటికి రూ.3,73,74,436.74 పై (అక్షరాల మూడు కోట్ల డెబ్బై మూడు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 02-12-2024, ఎన్‌పిఏ తేది: 28-11-2024

V) ఆస్తి వివరములు: పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ.
పార్ట్-2: ఆస్తి-1: విశాఖపట్నం, జివిఎమ్‌సి, ప్రస్తుత అసెస్మెంట్ నెం.26876, అసెస్మెంట్ నెం.46781, వార్డు నెం.13, అల్లిపురం వార్డు, రాజేంద్ర నగర్, రేసపువానిపాలెం, ఎల్‌పి నెం.137/63, ఎస్.నెం. 33/2, ప్లాట్ నెం.48 పార్ట్, డోర్ నెం.50-61-3 మరియు 50-61-3/1 వద్ద 350 చ॥గ॥లు లేదా 292 చ॥మీ॥ల విస్తీర్ణంలో క్రింది & మొదటి అంతస్తు నందు 1842 చ॥అ॥ల విస్తీర్ణంతో గల నివాస ఇండిపెండెంట్ భవనం యావత్తు ఆస్తి శ్రీమతి కటికల స్వర్ణ లత గారికి చెందినది (డాక్యుమెంట్ నెం.201/1998, తేది.23.01.1998 ప్రకారం). హద్దులు : తూర్పు : 30 అ॥ల రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.49 లోని టైల్ రూఫ్ ఇల్లు, పడమర : ఆర్‌సిసి ఇంటితో గల ప్లాట్ నెం.52, ఉత్తరం : ఆర్‌సిసి ఇంటితో గల ప్లాట్ నెం.47. కొలతలు : తూర్పు: 45 అ॥లు లేదా 13.72 మీ॥లు, దక్షిణం : 70 అ॥లు లేదా 21.33 మీ॥లు, పడమర: 45 అ॥లు లేదా 13.72 మీ॥లు, ఉత్తరం : 70 అ॥లు లేదా 21.33 మీ॥లు.,
ఆస్తి-2: విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.990, బ్లాక్ నెం.35, చినవాల్తేరు ఏరియా వద్ద 1569.634 చ॥గ॥లు లేదా 1312.418 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 65.00 చ॥గ॥లు లేదా 54.348 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల భవనం మూడవ అంతస్తు నందు ఆగ్నేయ మూలలో 2125 చ॥అ॥ల విస్తీర్ణంతో (కామన్ ఏరియాలతో సహా), సెల్లార్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.412 గుమ్మడి మనోరంజన్ మరియు కాజా అనూష గార్లకు చెందినది (డాక్యుమెంట్ నెం.6337/2016, తేది.15.09.2016 ప్రకారం). స్థలం హద్దులు : తూర్పు : ఆర్‌కె వారి శివరామదాస్ ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, దక్షిణం : ఆర్‌కె వారి గాయత్రి ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, పడమర: ప్రైవేట్ రోడ్డు, ఉత్తరం : వాల్తేరు మెయిన్ రోడ్డు. మూడవ అంతస్తు లోని ఫ్లాట్ నెం.412 హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, పడమర: మెట్లు & వరండా, ఉత్తరం : లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై డక్ట్ మరియు అనుకొని ఉన్న ఫ్లాట్ నెం.411.
ఆస్తి-3: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం, ఆనందపురం మండలం, మామిడిలోవ పంచాయితీ, దబ్బంద గ్రామం వద్ద సర్వే నెం.103 లోని ఎ.2.00 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట భూమి లోని 1.5 ఎకరాల (7260 చ॥గ॥లు) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల ఎస్.నెం.103 లోని కమర్షియల్ భూమి K2 ప్రోజెక్ట్ (భాగస్వామ్య సంస్థ) నకు చెందినది (డాక్యుమెంట్ నెం.2735/2014, తేది.28.08.2014 ప్రకారం). స్థలం హద్దులు : తూర్పు : ఎస్.నెం.110 లోని పొంతపల్లి వెంకటస్వామి గారికి చెందిన మెట్ట భూమి, పడమర : చుక్కకొండ చిరంజీవి & ఇతరులకు చెందిన మెట్ట భూమి, ఉత్తరం : ప్రభుత్వ భూమి & ఎస్.నెం.37 లోని కొండ. దక్షిణం : రోడ్డు.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్, విశాఖపట్నం వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 30-12-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

జీవితంలో స్వయంగా పైకి వెళ్లినవాడు వినమ్రంగా ఉంటాడు. అణుకువగా జీవించేవాడే పైకి వెళ్లగలడు.

-హెర్జన్

# విషాద వీడ్కోలు..

ఈ ప్రపంచానికి రెండువేల ఇరవైనాలుగు ఆంగ్ల సంవత్సరం వెళ్తూ వెళ్తూ ఒకే వారంలో మూడు విమాన ప్రమాదాల్ని, దాని వెంబడి విషాదాన్ని, దాని తాలూకు వివాదాల్ని వదిలేసి వెళ్తోంది. గగనతలం లో జరిగే విమాన ప్రమాదాలకు ఒక లెక్క, తీరా కాస్సేపట్లో నేలకు దిగుతుండగా రన్ వే మీద జరిగే ప్రమాదాలకు ఒక లెక్కా ఉంటుందన్నది తెలిసిందే. రన్ వే మీద కాసేపట్లో దిగుతామనే ఆనంద సమయంలో మృత్యువు చుట్టుముడితే ఆ ప్రమాద ఘంటికలు ఎలా ఉంటాయో చూసేవారికి వళ్ళు గగుర్పొడుస్తుంది. ఒక్క రోజు ముందు ఆదివారం తాజాగా దక్షి ణ కొరియా మయూన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన ప్రమాదానికి కారణాలు ఏమైనా 179 మంది బుగ్గిపాలయ్యారు. ల్యాండింగ్ గేర్ వైఫల్యంతో అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగి, ఇందులో ప్రయాణికులంతా సజీవ దహనమయ్యారన్న వార్తలు వినగానే ప్రపంచం విస్మయం చెందింది. ప్రయాణికులు ఏ ప్రాంతం వారైనా, ఎవరైనా వారి ప్రాణాలు పోయినప్పుడు ప్రపంచం తల్లడిల్లిపోతుంది. ఆ క్షణం దురదృష్టం ఆవహించినప్పుడు ఏం జరగాలో అదే జరిగింది. ఏటీసీ నుంచి బార్డర్ స్ట్రైక్ వార్నింగ్ వచ్చింది. అలాంటి సందర్భంలో మరో రన్ వే పైకి దిగాల్సి ఉంటుంది. కానీ అలా దిగలేని పరిస్థితి ఉందంటూ పైలట్ కూడా ఏటీసీకి సమాచారం అందించినా సమయం, సందర్భం కలిసి రాక బూడిదలో కలిసిపోయారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, వాటిని నిరోధించడం ఎవరికీ సాధ్యం కాదు. ఎవరి తరం కాదు. కొన్ని మానవ తప్పిదాలైతే, మరికొన్ని సాంకేతిక లోపాలు, ఏవి ఎప్పుడు ఎలా చుట్టుముడతాయో చెప్పనలవి కాదు. కాసేపట్లో రన్ వే మీదకు దిగుతుండగా విమానం ముందు భాగంలోని ల్యాండింగ్ గేర్ తెరుచుకోలేదు. నిప్పు రవ్వలు పైకెగసి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో దూసుకెళ్తున్న విమాన వేగాన్ని నియంత్రించడం సాధ్యం కాలేదు. దాంతో ఎదురుగా ఉన్న గోడను ఢీకొని నిప్పు రవ్వలు లేచాయి. అప్పుడు చెలరేగిన మంటల్లో 179 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ప్రపంచంలో గగనతల పర్యాటకం విస్తరించినందుకు సంతోషించాలో, విషాద వార్తలు వినాల్సి వస్తోందని బాధపడాలో తెలియని పరిస్థితి. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ నుండి బయలుదేరిన జేజు ఎయిర్పోర్ట్‌కు చెందిన విమానానికి జరిగిన ప్రమాదాన్ని విశ్లేషిస్తే దాని నావిగేషన్ వ్యవస్థ ఫైల్ అయ్యి, ల్యాండ్ అయ్యే సమయంలో ఒక్కసారిగా పేలిపోయింది. అదుపు తప్పడం వల్లే ఈ ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మాత్రమే మృత్యుంజయులు. అదొక అద్భుతం. వీరిలో అత్యధికులు దక్షిణ కొరియా పౌరులే.

ఈ ప్రమాదానికి ల్యాండింగ్ గేర్ వైఫల్యమేనని విమాన ప్రయాణ సంస్థ స్పష్టం చేసింది. సారీ చెప్పింది కూడా. ల్యాండింగ్ గేర్ మూసి ఉండగా ప్రమాదంలో మృతి చెందిన వారెవరి మృతదేహాలు ఆనవాలు లేకుండా పోయాయి. ఈ ప్రమాదంలో మృతులకు పరిహారం మాటెలా ఉన్నా వారి పట్ల పోప్ ఫ్రాన్సిస్, జపాన్ ప్రధాని, థాయిలాండ్ ప్రధాని వంటి వారు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమాన ప్రమాద కారణాలను బ్లాక్ బాక్స్ డేటా మాత్రమే విశ్లేషించగలదు. ప్రమాదం జరిగిన సందర్భం కన్నా ప్రమాదాలు జరగకుండా నివారించగలిగిన యాంత్రిక వ్యవస్థ అందులో లేకపోవడమే బాధాకరం. 1997లో కూడా 228 దక్షిణ కొరియా విమాన ప్రయాణికులు విమానం కూలిన ఘటనలో మూల్యం చెల్లించుకున్నారు. ఈ ప్రమాదం జరిగిన కాసేపటికి ఆదివారం మరో రెండు విమాన ప్రమాదాలలో కెనడా, నార్వేల వారు ప్రమాదం అంచును తాకి వచ్చారు. హాలిపాక్స్ ఎయిర్ పోర్ట్‌లో ఎయిర్ కెనడా విమానం ప్రమాదం నుంచి తప్పించుకొని అత్యవసర లాండ్ అయ్యింది. రాయల్ డచ్‌కు చెందిన విమానం ఒకటి నార్వేలోని టోర్ఫ్ విమానాశ్రయ రన్ వే పై హైడ్రాలిక్ ఫెయిల్యూర్ వలన అదుపు తప్పింది. ఈ మధ్యనే రష్యా గగనతలంపై జరిగిన విమానం కూలిపోయి 38 మంది చనిపోవడంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అజెర్బైజాన్ అధ్యక్షుడు అలియెవ్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రమాదానికి రష్యాయే కారణమని వస్తున్న ఆరోపణల్ని మాత్రం అంగీకరించలేదు. తామే బాధ్యులమని ప్రకటించలేదు. ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డుకునేందుకు రష్యా గగనతల రక్షణ వ్యవస్థలు చేసిన ప్రయత్నంలో ఈ విమానం కూలిపోయి ఉంటుందని ఆరోపణలు మాత్రం సజీవమే. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత దక్షిణ కొరియాకు సంబంధించి ఇదే పెద్ద ప్రమాదం. ఇదే సమయంలో మరో ప్రమాదం కూడా రికార్డు అయ్యింది. ఐదుగురు అమెరికన్ పౌరులతో నేపాల్‌లోని లుక్ల నుంచి ఖాట్మండు బయలు దేరిన ప్రైవేట్ హెలికాప్టర్‌కి కూడా ఇలాంటి తిప్పలు తప్పలేదు. దానికీ ఓ పక్షి కారణమని కొట్టిపారేశారు. ఏది ఏమైనా, ఏదైనా పక్షిని ఢీ కొనడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయని చెప్పేవన్నీ అవగాహన లేకనే. అలా జరిగి ఉండవని చెప్పలేం.. గగనతలం దాటి వచ్చాక రన్ వే మీద జరిగే ప్రమాదాలన్నీ సాంకేతిక పరమైనవే. గగనతలంలో పయనించే విమానాలపై చైనా, రష్యా వంటి దేశాల నిఘా ఉంటుందనుకున్న సందేహాల మధ్య ఎలాంటి ప్రమాదాలు జరిగినా చర్చనీయాంశంగానే ఉండడం విశేషం. ఈ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ విమానాల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమౌతోంది.



ఒకడు ఒకసారి నిన్ను మోసం చేస్తే అది వాడి తప్పు. రెండోసారి మోసపోతే అది నీ తప్పు.

వివేకానందుడు



కష్టానికీ, సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.

గోల్డ్‌స్మిత్

# ఆర్థిక సంస్కరణలవేత్త మన్మోహన్

అప్పటి ప్రతిపక్షాలు యు.పి.ఏ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసినా,ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా,మౌనమే సమాధానంగా తనదైన బాణీలో ఆర్థికసంస్కరణలు కొనసాగిస్తూ, దేశాన్ని ఆర్థిక మాంద్యానికి గురికాకుండా కాపాడారు.మధ్యతరగతి రైతన్నలు అప్పుల బాధలుపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన హామీ మేరకు దేశవ్యాప్తంగా మూడు కోట్లమంది రైతులకు సుమారు 72వేలకోట్ల రుణమాఫీ చేయడం జరిగింది.ఈ కారణంగానే కాంగ్రెస్‌సారథ్యంలో యు.పి.ఏ ప్రభుత్వం రెండవసారి అధికారం లోకి రాగలిగింది. మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది. ఒక ఆర్థికవేత్త ప్రధాని కాగలిగితే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందో మన్మోహన్ సింగ్ నిరూపించారు.



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశం ఐదవ ఆర్థిక వ్యవస్థగా అవతరించి, మరో కొద్ది సంవత్సరాల్లో మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందబోతుంది. ఆంగ్ల పాలకుల దోపిడీతో ఆర్థికంగా విచ్ఛిన్నమైన భారత దేశం స్వాతంత్ర్యానంతరం కూడా కోలుకోవడానికి చాలా కాలంపట్టింది. దశాబ్దాల తరబడి నిరక్షరాస్యత,నిరుద్యోగం, ఆకలి వంటి సమస్యలతో దేశం అతలాకుతలమైనది. ఆంగ్ల పాలకులు దేశాన్ని వదలిపెట్టినా, వారి అవశేష జాడ్యాలు దేశాన్ని పట్టిపీడించాయి. కుల,మత వర్గ వైషమ్యాలు, ప్రాంతీయ బేధాలు దేశ ఐక్యతను దెబ్బతీసాయి. పొరుగు దేశాలు భారత్‌ను ఆర్థికంగా ఎదగనీయకుండా అష్టదిగ్బంధనం చేసాయి. యుద్ధాలతో, ఉగ్రవాదంతో దేశాన్ని ఊపిరాడనీయకుండా చేసాయి. రాజకీయ అస్థిరత దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకోకుండా చేసిన సందర్భాలున్నాయి. అయినప్పటికీ దేశం అంచెలంచెలుగా ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగింది. దేశం ఆహారోత్పత్తిలో స్వయం స్వావలంభన సాధించింది. అక్షరాస్యత పెరిగింది.యువశక్తి దేశానికి ఎంతగానో వినియోగపడింది. పి.వి. నరసింహారావు,మన్మోహన్ సింగ్,వాజ్ పేయి,నరేంద్ర మోడీలు దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించడంతో ప్రపంచం భారతదేశం వైపు దృష్టిసారించింది. ఒక్క అడుగు వంద అడుగుల దూరాన్ని చేరడానికి మార్గనిర్దేశనం చేస్తుంది. ఒక్క ఆలోచన దేశ ఆర్థిక స్వరూపాన్ని సమూలంగా మార్చేస్తుందని చెప్పడానికి పి.వి. నరసింహారావు, మన్మోహన్ సింగ్‌ల దార్శనికత నిరూపించింది. వారి ఆలోచనలే ఆచరణ రూపం ధరించి, దేశం ఆర్థికంగా పురోగతి సాధించింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా పనిచేసిన మన్మోహన్ సింగ్‌ను రాజకీయాల్లోకి తెచ్చి,రాజ్యసభకు ఎంపిక చేసి, తన క్యాబినెట్‌లో ఆర్థికశాఖామంత్రిగా సముచిత స్థానమిచ్చి, దేశ ఆర్థికప్రగతికి బాటలు వేసిన పి.వి. రాజకీయ చాణక్యం దేశాన్ని ప్రపంచ పటంలో సమున్నతంగా నిలబెట్టింది. నాటి పి.వి నరసింహారావు నిర్ణయమే మన్మోహన్ సింగ్ లాంటి ఆర్థికవేత్తను దేశానికి పరిచయంచేసి, ఆర్థిక సంస్కరణల వేగాన్ని పెంచింది. భారతదేశం ఆర్థికంగా దెబ్బతిన్న పరిస్థితుల్లో దేశాన్ని ఎలా సమస్యల సంక్షోభం నుండి విముక్తి కలిగించాలో తెలియక అనేకమంది తలలు పండిన మేధావులు తలలుపట్టుకుని, ఆవేదన చెందుతున్న పరిస్థితుల్లో ఈ దేశానికి ముగ్గురు వ్యక్తులు ఆశాదీపంలా కనిపించారు. వారి మేథస్సు దేశాభివృద్ధికి ఎంతగానో ఉపకరించింది. పి.వి. నరసింహారావు,ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్‌లు దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి అహరహం శ్రమించారు. ఈ ముగ్గురు రాజనీతిజ్ఞులు తమ అపారమైన మేథాసంపత్తితో దేశాన్ని వివిధ రంగాల్లో ప్రగతి పథంలో నడిపించారు. పి.వి నరసింహారావు,మన్మోహన్ సింగ్‌లు దేశ ప్రధానులుగా పని చేయగా, ప్రణబ్ ముఖర్జీ భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసి, దేశ ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింప చేసారు.దేశం అనేక సమస్యలతో అట్టుడికిపోతున్న తరుణంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు,మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని ఎల్.టి.టి.ఇ తీవ్రవాదులు పాశవికంగా హత్యచేసిన సందర్భంలో దేశంలో అనేక అలజడులు చెలరేగాయి. రాజకీయ సన్యాసం స్వీకరించాలని భావించి, స్వరాష్ట్రానికి పయనమవుతున్న సందర్భంలో రాజీవ్‌ఆకస్మిక మరణ వార్త పి.వి. నరసింహారావును తన నిర్ణయంమార్చుకునేలా చేసింది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో పి.వి. నరసింహారావు 1991వ సంవత్సరంలో దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, మైనార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన దైన శైలిలో చాకచక్యంగా నడిపి, ఆర్థికంగా అస్తవ్యస్తంగా మారిన భారత దేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో గట్టెక్కించారు.1996, 1998, 1999 సంవత్సరాల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వాజ్‌పేయి ప్రభుత్వం పి.వి ఆర్థిక సంస్కరణలను కొనసాగించింది. పి.వి. క్యాబి నెట్‌లో ఆర్థికశాఖను నిర్వహించి, 2004వ సంవత్సరంలో భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్ సింగ్ పది సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెస్ నేతృత్వంలో నియు.పి.ఎ ప్రభు త్వాన్ని సమర్థవంతంగా నడిపించి తన ఆర్థిక శాస్త్ర ప్రావీణ్యాన్ని రంగరించి దేశాన్ని ముందుకు నడిపించారు. ఆర్థిక సంస్కరణల విషయంలో వెనుకంజ వేయకుండా దేశఆర్థిక స్థితిగతులను మెరుగుపరచి, ప్రఖ్యాతి గాంచిననేత మన్మోహన్ సింగ్, అంగబలం, అర్థబలం ఎన్నికల రణరంగాన్ని శాసిస్తున్న నేపథ్యంలో ప్రజాక్షేత్రంలో పాల్గొని ఎన్నికల్లో గెలవలేని నిస్సహాయులైన మహామహులెంతో మంది తమ మేథస్సును దేశానికి ఉపయోగించలేని నిరుత్సాహంతో మనోవ్యాకులతకు గురవుతున్న సమయంలో ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గనకుండా పలు పర్యాయాలు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై కేంద్ర ప్రభుత్వంలో కీలకమైన ఆర్థిక శాఖను నిర్వహించి, ఆ తర్వాత రాజ్యసభ సభ్యునిగానే దేశానికి రెండు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన ఘనత మన్మోహన్ సింగ్‌కు మాత్రమే దక్కింది. పి.వి. నరసింహారావు చూపిన బాటలోనడిచి, అపారమైన మేథస్సుతో, భారత దేశ ఆర్థిక వ్యవస్థను వినూత్నమైన పంథాలో ముందుకు నడిపించిన మన్మోహన్ సింగ్‌ను అంతర్జాతీయ మీడియా విశేషంగా కీర్తించింది. మన్మోహన్ సింగ్‌ను హేళన చేసిన వారంతా ఆయన ఆర్థికశాస్త్ర ప్రావీణ్యతను ప్రశంసించక తప్పలేదు.సరళీకృత ఆర్థిక విధానాలతో,ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషిని మరువలేం. మన్మోహన్ సింగ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా, యు.జి.సి ఛైర్మన్‌గా, ప్రణాళికాసంఘం డిప్యూ టీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసి విశేషమైన సేవలందించారు. సమాచార హక్కు చట్టం, ఉపాధిహామీ పథకం తెచ్చిన ఘనత ఆయనదే.అస్సాం,రాజస్థాన్‌లనుండి రాజ్యసభకు ఎన్నికై, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసారు. నేడు దేశ ప్రజలకు ఆధారమైన, కీలకమైన ఆధార్ కార్డు మన్మోహన్ హయాంలోనే ప్రారంభించబడింది. పి.వి.మన్మోహన్‌ల కాంబినేషన్ దేశ ఆర్థికగమనాన్ని సమూలంగామార్చేసింది. ప్రపంచం నివ్వెరపోయేలా పి.వి మన్మోహన్‌ల ద్వయం భారత్ ఆర్థికంగా దూసుకుపోవడానికి పనిచేసింది. యు.పి.ఏ 1, యు.పి.ఏ2 ప్రభుత్వాలు భారత ఆర్థికదిశను సమూలంగా మార్చేసాయి. కేంబ్రిడ్జ్,ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల్లో చదివి, ఆర్థిక నిష్ణాతుడిగా, మేథావిగా పేరొందిన మన్మోహన్ జీవితం బాల్యదశలో చాలా ఒడిదుడుకులకు లోనైనది. పేదరికం వెంటాడింది. మన్మోహన్ సింగ్‌లోని పట్టుదల, సంకల్పం అత్యున్నతమైన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి దోహదపడింది. కష్టకాలంలోనే మన్మోహన్ ఆర్థిక నైపుణ్యత భారత దేశానికి కలిసివచ్చింది. ఆర్థికపరమైన అనేక విషయాలపై మన్మోహన్ సింగ్ అనేక వ్యాసాలు వ్రాసారు. పలు అవార్డు లతో ఆయనను సత్కరించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఆయన పాల్గొనకపోయినా, ఆర్థిక శాస్త్రంలో ప్రావీణ్యమే మన్మోహన్‌సింగ్ ప్రధాని కావడానికి దోహదం చేసింది.అజాతశత్రువుగా ఆయన పార్టీలకతీతంగా పలువురి ప్రశంసలనందుకున్నారు. దేశంలో చరవాణి సాంకేతిక విప్లవం వైపు పయనించడానికి మన్మోహన్ విశేష కృషిచేసారు. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం సహాయం అందించడానికి డిబిటి ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయనదే. మన్మోహన్ హయాంలో అనేక అవినీతి ఆరోపణలొచ్చినా, ఎవరూ ఆయన నిజాయితీని శంకించే సాహసం చేయలేకపోయారు. అప్పటి ప్రతిపక్షాలు యు.పి.ఏ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసినా, ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా, మౌనమే సమాధానంగా తనదైన బాణీలో ఆర్థిక సంస్కరణలు కొనసాగిస్తూ, దేశాన్ని ఆర్థికమాంద్యానికి గురికాకుండా కాపాడారు.మధ్యతరగతి రైతన్నలు అప్పుల బాధలుపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో ఎన్నికల్లోఅప్పటి కాంగ్రెస్ నాయక త్వం ఇచ్చిన హామీమేరకు దేశవ్యాప్తంగా మూడు కోట్లమంది రైతులకు సుమారు 72వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది.ఈ కారణంగానే కాంగ్రెస్‌సారథ్యంలో యు.పి.ఏ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రాగలిగింది. మన్మో హన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది. ఒక ఆర్థికవేత్త ప్రధాని కాగలిగితే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందో మన్మోహన్ సింగ్ నిరూపించారు. ●



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

# మారని రష్యా, ఇజ్రాయెల్ వైఖరి

కనుమ ఎల్లారెడ్డి

రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ నేత నెతన్యాహు మరణహోమం సృష్టిస్తున్నారు. అటు ఉక్రెన్, గాజా చిగురుటాకుల వణికిపోతున్నాయి. గాజాలో పసిపిల్లల మరణాలు కళ్ల నీళ్ల తెప్పిస్తున్నాయి. ఉక్రెన్‌లో కూడా అంతే. కాకపోతే గాజా కంటే కొంచెం ఉక్రెన్‌మేలేమో. పుతిన్ మరీ తెగబడుతున్నాడు. క్రిస్మస్‌రోజు కూడా ఉక్రెన్‌పై దాడి చేయడం అతని మారణహోమానికి పరాకాష్ట. ఇక ఇజ్రాయెల్ అయితే కన్నుమిన్ను గానక, పసిపిల్లలు అనిచూడక రెచ్చిపోతోంది. గాజాలో దాదాపు 15,000 వేలమంది పిల్లలు మృతి చెందడం ఆవేదన కలిగిస్తోంది. వాళ్లు ఏమి పాపం చేశారని అని ప్రశ్నిస్తే జవాబు దొరకని ఇజ్రాయెల్‌మౌనంగా ఉంది. ఇజ్రాయెల్ అప్పటికి ఇప్పటికీ చెబుతున్నది ఒక్కటే. హమాస్ చెరలో ఉన్న మా పౌరులను విడుదల చేయాలని, కాని హమాస్ ఆ విధంగా ప్రయత్నం చేయడంలేదు.ఎందుకంటే నేతన్యాహు హమాస్‌ను అంతం చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నాడు.ఒకవేళ హమాస్ ఇజ్రాయెల్ పౌరులను విడుదల చేసినా, మా అంతానికి నెతన్యాహు పూనుకుంటాడు. ఇదే ఇద్దరి మధ్య ప్రధాన అవరోధంగా ఉంది. ఇక్కడ హమాస్ ఆలోచన చేయాలి. పసి పిల్లలను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో నడచుకోవాలి. రాజీ ప్రతిపాదన చేయాలి. పౌరులను విడుదలచేస్తాం, మా అభివృద్ధికి, మనుగడకు భరోసా ఇవ్వాలని, మా సంక్షేమం కొరకు చర్యలు తీసుకోవాలని కొరవచ్చు. కాని ఇజ్రాయెల్ ఇవి ఒప్పుకోదు. మొండిగా ముందుకుపోతుంది. తమ దాడిలో పిల్లలు మరణిస్తున్నారా అని చూడదు. ఎక్కడ పడితే అక్కడ దాడులుచేస్తోంది. ఆసుపత్రులపై కూడా దాడి చేయడం హేయం. నేతన్యాహు మారాలి. జీసెస్ నడయాడిన ప్రాంతంలో ఒక రాజీమార్గం తీసుకురావాలి.శాంతి బాట పట్టాలి. కాని నెతన్యాహు మాత్రం హమాస్‌ను మట్టుపెట్టే పట్టు వీడటం లేదు. ఇప్పటికే దాదాపు 45వేల పాలస్తీనీయులు మరణించడం కంట తడిపెట్టించడమే జరుగుతోంది. పిల్లలు మరణించడం పలువురిని వేధిస్తోంది. వారు ఆడుకునే ప్రాయంలో బిక్కు, బిక్కుమంటూ చూస్తున్నారు. ఏ పాపం తెలియని వాళ్లపై కరుణచూపించాల్సిన బాధ్యత ఇజ్రాయెల్ పైఉంది. ఇక రష్యా,ఉక్రెన్‌పై చేస్తున్నదాడి తీవ్ర రూపం దాలుస్తోంది. క్రిస్మస్ రోజే ఉక్రెన్‌పై దాడి చేయడం ఊహించని పరిణామం.పండుగ అని కూడా పుతిన్ చూడలేదు. ఎంతో మంది ఉక్రెన్ పౌరులు క్రిస్మస్ రోజు గాయపడ్డారో తెలియడం లేదు. ఒకప్రక్క పోప్ సందేశం నీరు గారిపోతోంది. సఖ్యత, సహకార ధోరణిదేశాలు అలవర్చుకోవాలి.సౌభ్రాతృత్వం తో మసలుకోవాలి అనేది పోప్‌సందేశం. ఈ సందేశాలు ఏవి రష్యాకు కాని, ఇజ్రా యెల్‌కు కాని, ఉక్రెన్‌కు కాని పట్టడం లేదు దాడులు, ప్రతిదాడులతో రెచ్చిపోతున్నాయి. శాంతిని కాంక్షి ంచే ఐక్యరాజ్య సమితి చేష్టలుడిగి చూస్తోంది. దేశాల పట్ల కఠిన నిర్ణయాలు అది తీసుకోలేక పోతోంది. శాంతి కోసమే అది ఆవిర్భవించింది, దానిలక్ష్యం నెరవేరడం లేదు.ఇక ఎందుకు ఐక్య రాజ్యంఅనే ప్రశ్న ఉదయిస్తోంది. అగ్రరాజ్యం ఉక్రెన్‌కు, ఇజ్రాయెల్‌కు సహాయం చేయుట మానుకోవాలి. వాటికి సహాయం చేసే బదులు దాడులు వద్దని చర్చలు జరుపుట మేలు కదా. ఐక్యరాజ్య సమితి కఠిననిర్ణయం తీసుకుంటేమద్దతుఇవ్వాలి. లేకుంటే ఐక్యం అనే పదానికి అర్థంఉండదు. ఇప్పటికే రష్యా,ఉక్రెన్, పాలస్తీన నష్టాన్ని చవిచూ స్తున్నాయి. అభివృద్ధి, పౌరుల సంక్షేమం ఎవరికీ పట్టని విధంగా ఉంది.ఇలా ఎన్నేళ్లు సాగుతుందో చెప్పడం కష్టం. దేశాలను శాసించే అగ్రరాజ్యం తన వైఖరిని ప్రకటించి, అందరికీ ఆమోదమైన మార్గం ప్రస్తావనకు తేవాలి. ఏ దేశ భద్రతకు ఇబ్బంది లేకుండా అన్ని దేశాలను సమదృష్టితో చూడాలి. ముఖ్యంగా భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలు ఒక చోట సమావేశమై స్నేహ పూర్వక వాతావరణం సృష్టించాలి. ఇక్కడ రాజకీయాలు పనికి రావు. రాజకీయాలు ప్రక్కన పెట్టి దేశ నేతలు నిర్ణయాలు తీసుకోవాలి. ప్రపంచ శాంతికి ఐదు దేశాల నేతలు ఒక్కటిగా చేతులు కలపాలి. విశ్వంశాంతిగా ఉండాలి అనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. ఆ ఐదు దేశాలు ఒక్కటిగా ఉంటే ఇక యుద్ధలే ఉండవు. వివిధ దేశాల పౌరులు సంతోషిస్తారు. యుద్ధాలు, దాడులు, కాల్పులు లేని విశ్వాన్ని మనం కోరుకుందాం. ●

# ప్రజావాక్కు



## మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు నడపాలి

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ (అలహాబాద్) లో వచ్చే నెల జనవరి 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళాకు 40 కోట్ల మందికిపైగా యాత్రికులువస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. కొన్నిశతాబ్దాల చరిత్ర ఉన్న ఈ కుంభమేళాకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు మరీ ముఖ్యంగా యాత్రికులు తరలి వెళుతుంటారు.ఈ విషయంలో రెండు రాష్ట్రప్రభుత్వాలు అలహాబాద్‌కు ప్రత్యేకరైళ్లు నడపాలని యాత్రికులు అంతాకోరుకుంటున్నారు.రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే శాఖకు దిశానిర్దేశం చేసి మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు నడిపే దిశగా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

## దళితులపై ఆగని దాడులు!

అన్నమయ్య జిల్లా,గాలివీడు మండలంలో విధి నిర్వహణలో ఉన్న దళిత ఎంపిడిఓ పై వైకాపా నేతలు భౌతిక దాడులకు పాల్పడినదురాగతం క్షమించరాని నేరం. గతంలో, కొవిడ్ వైరస్ ఉధృతంగా ఉన్న కాలంలో మాస్క్ అడిగినందుకు దళితవైద్యులు సుధాకర రావు గారిని వైకాపా పాలకులు ఎన్నో వేధింపులకు గురి చేశారు. అప్పటి నుంచి దళితులపై వైకాపా అరాచకాలకు హద్దూ అదుపూ లేకుండా పోయింది!ఇలాదౌర్జన్యాలు కొనసాగుతున్నా దళిత సంఘాలు స్పందించక పోవడం ఆశ్చర్యంగా ఉంది? మరి ఈ సంఘాలు ఎవరికోసం పని చేస్తున్నాయో దళిత సోదరులు సమీక్షించుకోవాలి! అలాగే ప్రభుత్వం కూడా ఇలా దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మీటింగ్‌లు ఎందుకు?

సంధ్యథియేటర్ సంఘటనదరిమిలాతెలుగు సినీ పరిశ్రమ పెద్దలు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో డిసెంబరు26వ తేదీన సమావేశంజరిపారు.అందులో రేవంత్ రెడ్డి గారిదే పైచేయి అయింది. బెనిఫిట్ షోలు, టిక్కెట్ల ధర పెంపువంటివి ఇక ముందుఉండవని కుండబద్దలు కొట్టినట్లుచెప్పారు. అల్లుఅర్జున్‌ప్రస్తావనే ఆ మీటింగ్‌లో చోటుచేసుకోలేదు.మరిసినీప్రముఖులుఎందుకు వెళ్ళినట్టు?

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## పక్కదారి పడుతున్న బియ్యం

రాష్ట్రంలో గోదాములలో నిల్వ ఉండవలసిన రేషన్ బియ్యం మాయమైన ఘటనలు నిత్యం వెలుగు చూస్తున్నాయి.ఇందుకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ అధికారులే బాధ్యత వహించాలి. అలాగే పలువురు వైకాపా నేతలు రాజకీయాధికారాన్ని అడ్డుపెట్టుకునిఅక్రమాలకు పాల్పడినట్లు పత్రికాకథనాలు ధృవ పరుస్తున్నాయి.అయితే దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా అధికారులు, వైకాపా నేతలు అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా తెలుస్తుంది. వారిని రక్షించడానికి కొందరు కూటమి నేతలు,పోలీసులు శతవిధాలా ప్రయత్నిస్తున్న వార్తలు విస్తుగొలుపుతున్నాయి! ముఖ్యమంత్రి ఈ విషయంలో మరింత జాప్యం జరగకుండా దోషులను వెంటనే అరెస్ట్ చేయాలిభారీ జరిమానాలు విధించి జరిగిన నష్టాన్ని పూర్తిగా రాబట్టాలి!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## పెరుగుతున్న వైద్యం ఖర్చులు

దేశంలో నానాటికీ పెరుగుతున్నవైద్యం ఖర్చులపట్ల సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యం పేరిట జరిగే వ్యాపారానికి కళ్లెంవేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆస్పత్రి ఫీజులు అందుబాటులో ఉండే విధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిందిగా సుప్రీం కోర్టుకేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం శుభపరిణామం. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలో పేర్కొన్న ప్రామాణిక ఫీజులను అమలు చేసేందుకు తగు నియమ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం 14 ఏళ్ల క్రితం రూపొందించింది. ఈ నేపథ్యంలో దేశంలో పెరుగుతున్న వైద్యం ఖర్చులను నియంత్రించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## తెలుగు భాష ఘోష

తెలుగు భాషకు మళ్లీ పునర్వైభవం సాధ్యమేనా? అంటే కొంత వరకూసాధ్యమేనని అనిపిస్తుంది.తెలుగుసాహిత్యం కనుమరుగుకావడం గమనార్హం.రచయితలు కవులు వారి గ్రంథాలను ముద్రించుకునికొనేవారులేకఎంతో నిరుత్సాహానికి గురవుతారు. ప్రభుత్వం సినీమా వాళ్లకు ఇచ్చే గొప్ప రాయితీలు ఆఫర్లు పుస్తకాలకు రచయితలకు కవులకు ఇవ్వాలి. ఆప్పుడే. అంపశ్యయపై ఉన్నతెలుగుభాషకు జీవంవస్తుంది.పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాషకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

# వ్యవసాయ రంగమే దేశాభివృద్ధికి కీలకం



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

సాధారణంగా దేశాభివృద్ధికి పారిశ్రామిక, సేవలరంగం కీలకమైనవి.దీనికి భిన్నంగా మన దేశంలో వ్యవసాయ రంగమే కీలక రంగంగా మారింది. మూలధన సాంద్రత సాంకేతిక పరమైన వనరుల ఉపయోగంతో పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు పెరగక సేవల రంగంలో నైతే మానవ వనరుల నైపుణ్యత అంతంత మాత్రంగా ఉండడం వలన సేవల రంగం పురోగమనం స్వల్పంగానేఉంది. ఫలితంగా దేశప్రగతికి వ్యవసాయ రంగమే నేడు ఆధారంగా ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు. 1950లలో 70 శాతం దేశ ప్రజలు వ్యవసాయ రంగం పైనే ఆధారపడి ఉండేవారు. ఆ శాతం 2024 నాటికి 54.6 శాతంగా ఉంది. సాధారణంగా శ్రామికులు వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి, పారిశ్రామిక రంగం నుంచి సేవలరంగానికి బదిలీ అవడం ఆర్థికాభివృద్ధి అని అంటాము. ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో ఉందని కూడా చెబుతారు. అయితే దీనికి భిన్నంగా మన దేశంలో ఇప్పటికీ 54.6 శాతం వ్యవసాయ రంగంలో ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ రంగమే అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్నది. దేశంలో వ్యవసాయ సాగు భూమి విస్తీర్ణం కూడా అమెరికా, చైనా తరువాత మన దేశంలోనే ఎక్కువ. అయితే రైతులకు ఇచ్చిన హామీలను మన పాలకులు నెరవేర్చనందువలన పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా చెల్లించకపోవడం వలన బాధలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత 30 సంవత్సరాలలో రైతులు రైతుకూలీలు నాలుగు లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో డేటా తెలియజేస్తున్నది. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరను కల్పించి వాటిని కొనుగోలు చేసినప్పుడే సుభిక్షంగా రైతులు, దేశం కూడా ఉంటుంది. రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో 1990-91లో వ్యవసాయ రంగం వాటా జిడిపిలో 35శాతం కాగా 2022-23లో 15శాతానికి పడిపోయింది. వ్యవసాయ రంగానిపై ఆధారపడిన శ్రామిక జనాభామాత్రం 60 శాతం వరకు ఉంది. ప్రధానమంత్రి అనేక సందర్భాల్లో దేశంలోని రైతులను ప్రశంసించినప్పటికీ తమ పంటలకు హామీ ధరలు ఉండాలని దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్



మాత్రం పట్టించుకున్న నాధుడులేడు. ప్రపంచంలో ఎక్కడా మార్కెట్లు రైతులకు అధిక ఆదాయాన్ని అందించడం లేదు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో సబ్సిడీ ఆదాయ అంతరాన్నిభర్తీ చేస్తుంది. వ్యవసాయ రాయితీలను అందించడంలో చైనా అగ్రస్థానంలో ఉంది. భారతీయ రైతులు అభివృద్ధి నిచ్చెనలో అట్టడుగున ఉండటమే కాకుండా దాదాపు పాతికేళ్లుగా ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. శాశ్వత పేదరికం నుండి రైతులను బయటపడేయడానికి ఏకైక ఆమోదయోగ్యమైన మార్గం వ్యవసాయ ధరలకు హామీ ఇవ్వడం కోసం ఒక చట్టబద్ధత అయిన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం కనీస మద్దతు ధర ఎంఎస్‌పి కి హామీ ఇచ్చే చట్టం మార్కెట్లను అస్తవ్యస్తం చేస్తుందని ఎన్డీఏ ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం సుప్రీంకోర్టు దాఖలు చేసింది. గ్లోబలైజేషన్ వలన వ్యవసాయ ఉత్పత్తులు విదేశీ మార్కెట్లోకి వెళ్లడం వలన రైతులు లాభపడతారని భావించడం జరిగింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాల ప్రకారం మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుచున్నది.ఎటు చూసినాసరళీకృత ఆర్థిక విధానాల వలన మార్కెట్‌శక్తులు మాత్రమేలాభపడుతున్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని చట్టబద్ధత కల్పించాలని రైతులు అడుగుతున్న కేంద్ర ప్రభుత్వం ససేమిరా ఒప్పుకోవడంలేదు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని మార్కెట్ శక్తుల ఆధీనంలో రైతులను వంచేందుకు ప్రయత్నించడం వలన అన్నదాతకు ఆత్మహత్య అనివారమైనది. ఇలాగైతే భవిష్యత్తులో ఆహార కొరత తప్పదు. ప్రపంచ వాణిజ్య సంస్థ ఆశయాలలో ముఖ్యమైనవి విదేశీ వాణిజ్యం ద్వారా ప్రపంచ దేశాల ప్రజల జీవనప్రమాణాలు పెంచడం, ఉద్యోగ కల్పన చేయడం ప్రజల ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకునేటట్లు లాభాలను ఆర్జించేటట్లు దిశానిర్దేశం చేయ డం జరగాలి. ఈనేపథ్యంలో మన పాలకుల ప్రపంచదేశాల ఆకలి తీర్చుతున్న భారత రైతులు ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లో అమ్మి లాభాలు పొందే విధంగా కార్యాచరణ చేపట్టాలి. ఆకలి రహిత ప్రపంచంగా ఆహార ధాన్యాలను సరఫరా చేసుకోవాలని ప్రధాని ప్రకటించారు. నేడు విదేశాలకు మన ఆహార ధాన్యాలు ఓడల నిండా ఎగుమతి చేసి ప్రపంచంలో సుమారు 150దేశాలకు కడుపునిండా మన రైతు అన్నం పెట్టగలుగుతున్నాడు. అన్న దాతను ఆదుకుంటే దేశ పురోగతి అధికమవుతుంది. అలాంటి రైతులు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధరలేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది. ఆహార ఉత్పత్తులను గణనీయంగా పెంచే సబ్సిడీలు రుణమాఫీ వ్యవసాయ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి నీటిపారుదల సౌకర్యాలు కల్పన దేశాభివృద్ధికి సోపానాలు. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 2025లో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు

## జనవరిలో నావిగేషన్ సిరీస్-2 ప్రారంభం

## పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి, ఎల్విఎం3, గగన్‌యాన్ జి1 ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో 2025కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, అత్యంత ప్రతిష్టాత్మక రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. 2025 ప్రథమార్థంలోనే విభిన్న తరహా రాకెట్లు ప్రయోగిస్తున్నామన్నారు. అందులో పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి లతో పాటు భారీ రాకెట్ ఎల్విఎం3, గగన్‌యాన్-జి1లు కూడా ఉంటాయన్నారు. జనవరి నెలలో పిఎస్ఎల్వి రాకెట్ ద్వారా నావిగేషన్ ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ఇంతకుముందు ఒక సిరీస్‌లో నావిక్ ఉపగ్రహాలు అంతరిక్షంలో ప్రవేశపెట్టి ఉన్నారు. ప్రస్తుతం నావిగేషన్ సిరీస్-2 మొదలవుతుందని, ఈ ఉపగ్రహం పేరు ఎన్‌విఎస్-02గా ఉందన్నారు. సోమవారం ప్రయోగిస్తున్న పిఎస్ఎల్వి-సి60 రాకెట్ షార్‌నుంచి 99వ ప్రయోగమని ఛైర్మన్ చెప్పారు. ఈ రాకెట్ ప్రయోగం డాకింగ్ పరిశోధన అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. వారంరోజుల పాటు డాకింగ్ విధానం పరిశోధించడం మొదటి కర్తవ్యమని చెప్పారు. ఈ ప్రయోగం ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్న స్పేడెక్స్ ఉపగ్రహాల పరిశోధన మొదలవుతుందని, ఒక సారిగాని అంతకుమించిగాని ఈ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆ తర్వాత జిఎస్ఎల్వి ప్రయోగం ఉంటుందని, పిఎస్ఎల్వి-ఎల్1 డెవలప్‌మెంట్ ప్రయోగాలు జరుగుతాయన్నారు. ఎల్విఎం3తో కమర్షియల్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వెల్లడించారు. గగన్‌యాన్‌లో కీలకమైన జి1 ప్రయోగం కూడా 2025 ప్రథమార్థంలోనే ఉంటుందని సోమనాథ్ ఈ సందర్భంగా వివరించారు.

**రెండురోజులుగా షార్‌లో సోమనాథ్ బిజీబిజీ**

శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో గత రెండురోజులుగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ క్షణం తీరిక లేకుండా గడిపారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగం నేపథ్యంలో ఇక్కడికి వచ్చిన ఛైర్మన్ ఇస్రో కేంద్రాల శాస్త్రవేత్తలతో పాటు పలు స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, ప్రైవేటు సంస్థల వారితోనూ సమావేశమయ్యారు. ముఖ్యంగా గగన్‌యాన్ కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెచ్ఎల్విఎం3, జి1 మరియు ఎల్విఎం3, ఎం5 భారీ రాకెట్ల నిర్మాణాన్ని పరిశీలించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో కూడా ఆయన సమావేశమయ్యారు. శ్రీహరికోటలో త్వరలో జరిగే వివిధ ప్రాజెక్టుల గురించిమాట్లాడారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్లో కేవలం ఇస్రో రూపొందించిన ఉపగ్రహాలు, ఉపకరణాలే కాకుండా ప్రైవేటు సంస్థల, స్టార్టప్‌లవారి పేలోడ్లు కూడా అమర్చిన కారణంగా షార్ వివిధ ప్రతినిధులతో నిండిపోయింది.

## అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్.. అందుకే స్పేడెక్స్ ఆలస్యం

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ యేడాది చేపట్టిన చివరి ప్రయోగం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ స్పేడెక్స్ ప్రయోగం ఆలస్యానికి గల కారణాన్ని వివరించారు. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ వల్లే అనుకున్న సమయానికి జరగాల్సిన ప్రయోగానికి అంతరాయం కలిగినట్లు తెలిపారు. అంతరిక్షంలో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రాకెట్ వెళ్లాల్సిన అదేకక్ష్యలో ఇతరఉపగ్రహాలు అనుసంధానం చెందడం వల్ల ఈ పరిస్థితికి దారి తీసింది. దీంతో ప్రయోగం రెండు నిమిషాలు ఆలస్యం అయింది. 9.58 గంటలకు బదులుగా 10 గంటల 15 సెకన్లకు రీషెడ్యూల్ చేశాం అని ఓ ఇంటర్వ్యూలో సోమనాథ్ వెల్లడించారు. అయితే కక్ష్యలో ఇలాజరిగి ప్రయోగం ప్రయోగం ఆలస్యం కావడం ఇదే తొలిసారికాదు. 2023లో చంద్రయాన్ 3 మిషన్‌ను కూడా కొన్ని నిమిషాల పాటు వాయిదా వేయాల్సి వచ్చింది. స్టార్ లింక్‌కు చెందిన కొన్ని ఉపగ్రహాలు ఈ దారిలో వస్తున్నట్లు ఇస్రోలోని నిపుణులు గుర్తించారు. ప్రస్తుతం స్టార్‌లింక్ సముదాయానికి చెందిన 7 వేల ఉపగ్రహాలు భూమి కక్ష్యలో దిగువ భాగంలో ఉన్నాయని తెలిపారు. చాలాకాలంగా ఈ భారీ నక్షత్రరాశులు అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతున్నా యని వివిధ అంతరిక్ష సంస్థల శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాకుండా అంతరిక్ష వ్యర్థాల కారణంగా ఉపగ్రహాలకు భారీ ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

కాగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని మొదటి ప్రయోగ వేదిక పిఎస్ఎల్వీ సి 60 నింగిలోకి దూసుకెళ్లనుంది. స్పేడెక్స్ ప్రయోగం ద్వారా ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలను పిఎస్ఎల్వీ సి 60 ప్రవేశపెట్టనుంది.

ఈ రెండు ఉపగ్రహాల బరువు 440 కిలోలు. ప్రయోగానికి కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమైన అనంతరం అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ప్రయోగాన్ని రెండు నిమిషాలు ఆలస్యంగా రీషెడ్యూల్ చేశారు.

## పూజారులు, గ్రంథీలకు గౌరవ వేతనం రూ. 18 వేలు

### వరాలు కురిపించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీల కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు.

తాము అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవవేతనంగా అందచేస్తామని పేర్కొన్నారు. వారు మన ఆచారాలను భవిష్యత్ తరాలకు అందచేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తూ వారి ఆర్థికస్థితిని ఎవరూ పట్టించుకోండంలేదు అని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకం రిజిస్ట్రేషన్ రేపటి నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. హనుమాన్ ఆలయంలో తానే ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలిగించవద్దని బిజెపిని కోరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయాల పరంపరను కొనసాగించాలని పట్టుదలతో ఉన్న కేజ్రీవాల్ వరుస సంక్షేమ పథకాలను ప్రకటిస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే వృద్ధుల కోసం సంజీవని స్కీమ్, మహిళా సమ్మాన్ యోజన, ఇప్పుడు అర్చకులకు గౌరవవేతనం వంటి హామీలు ఇచ్చారు.

## హెజ్‌బొల్లాను నాశనం చేసిన టాప్ కమాండర్‌కు నాలుగు ఫోన్ పెళ్లిళ్లు!

### అమెరికా కమాండర్లను అంతమొందిన కరుడుగట్టిన ఉగ్రవాది ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ దాడుల్లో హతం



**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** తమపై దశాబ్దాలుగా దాడులు చేస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఉగ్రవాద సంస్థ హెచ్‌బొల్లాను ఇజ్రాయిల్ సమూ లంగా నాశనం చేయడం వెనుక ఆ సంస్థ టాప్ కమాండర్, సంస్థలో ద్వితీయ నాయకుడు ఫాద్ షుక్ర్ నాలుగు పెళ్లిల వ్యవహారం వున్నట్లు తాజాగా వెలుగు చూసింది. దశాబ్దాలుగా అజ్ఞాతంలో వుంటూ భూగర్భ ఉగ్రవాద శిబిరాలలోనే తలదాచుకుని ఇజ్రాయిల్‌పై వరుస దాడులు చేస్తున్న షుక్ర్ కొన్నేళ్లుగా ఒకరికి తెలియకుండా మరో మహిళా సన్నిహితురాలితో వ్యవహారం నడిపి, చివరకు ఇది తప్పని తెలిసి అందరిని వివాహం చేసుకున్నాడు. అయితే ఈ వివాహం ఫోన్‌లో జరగడంతో దీనిపై సమా చారం సేకరించిన ఇజ్రాయిల్ నిఘా సంస్థ మొస్సాద్ పక్కాగా వ్యవహరించి మొదట షుక్ర్‌ను అంతమొందించింది. ఇంతకు షుక్ర్ ఎవరంటే 1985లో టిడబ్ల్యుఎ ఫ్లైట్ 847 హైజాక్‌లో ఇతను కీలక పాత్ర వహించాడు. ఆ తరువాత రెండు దశాబ్దాల పాటు అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎక్కడ వున్నదీ ఎవరికి తెలియకుండా హెజ్‌బొల్లా జాగ్రత్తలు తీసుకుంది. ఈ సమయంలోనే తనతో పాటు వున్న నలుగురు మహిళా ఉగ్రవాదులతో ఒకరికి తెలియకుండా మరొకరితో సన్నిహితంగా మెలిగి వివాహేతర సంబంధాలు నడిపాడు. అయితే మతాచారం ప్రకారం తాను తప్పు చేస్తున్నానని భావించిన షుక్ర్ 2024లో దీనిపై హెజ్‌బొల్లాలో తన తరువాత అత్యున్నత పదవిలో వున్న మత పెద్ద హాషీం సఫీద్దీన్‌కు చెప్పి పరిష్కారం చూపమని వేడుకున్నాడు. దీనిపై మొదట ఆగ్రహం వ్యక్తం చేసిన మతపెద్ద చివరకు కాస్త కనికరించి అందరిని ఫోన్‌లో పెళ్లాడాలని హితవు పలికాడు. దీని తరువాత షుక్ర్ మత పెద్ద సఫీద్దీన్ చెప్పిన ప్రకారం నలుగురిని ఒకరికి తెలియకుండా మరొకరిని పెళ్లి చేసుకున్నాడు. అ యితే దీనిపై ఇజ్రాయిల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు సమాచారం అందింది, హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ కమాండర్ల ఫోన్లపై నిరంతరం నిఘా వుంచే మొస్సాద్‌కు మొదట షుక్ర్ నాలుగు పెళ్లిల విషయం తెలిసింది. ఇదే సమయంలో అతనికి సలహా ఇచ్చిన మతపెద్ద సఫీద్దీన్ గురించి కూడా వివరాలు అందింది. దీని తరువాత స ఫీద్దీన్‌తో పాటు షుక్ర్ కదలికలపై నిఘా వుంచింది. ఈ ఏడాది జూలై నెలలో ఇజ్రాయిల్‌లోని మాజ్‌దాల్‌లోని షాంలో ఫుట్‌బాల్ మైదానంపై హెజ్‌బొల్లా క్షిపణి దాడి చేయగా ఈ ఘటనలో ఆ దేశానికి చెందిన 30 మందికి పైగా చిన్నారులు చనిపోవడం కూడా ఇజ్రాయిల్‌లో ప్రతీకారాన్ని మరింత పెంచింది. ఈ దాడి వెనుక షుక్ర్ హస్తం వుందని ఇజ్రాయిల్ గుర్తించింది. దీని తరువాత షుక్ర్ గురించి మరింత లోతుగా సమాచారం సేకరించగా అతను లెబనాన్ రాజధాని బీరూట్‌లో రహస్య భవనంలో వున్నట్లు నిర్ధారించుకుంది. అయితే అతడి ఉనికి గురించి అక్కడి ప్రజలకు ఏమీ తెలియదు. దీని తరువాత ఈ ఏడాది జూలై నెల 30వ తేదీన రాత్రి ఏడు గం టల సమయంలో షుక్ర్ రెండవ ఫ్లోర్‌లో వుండగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి అందిన ఫోన్ కాల్‌తో నాలుగవ ఫ్లోర్‌కు మారాడు. ఇదే సమయంలో ఇజ్రాయిల్ క్షిపణితో దాడిచేసి మొత్తం భవనాన్ని ధ్వంసం చేసింది.

ఈ ఘటనలో షుక్ర్‌తో పాటు అతడి భార్య మరో ఇద్దరు మహిళలు పది మంది పిల్లలు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. ఈ ఘటన హెజ్‌బొల్లాను తీవ్రంగా కుంగదీసింది. తమ సంస్థలో ద్వితీయ నాయకడు గా వున్న షుక్ర్ చనిపోవడం ఆ సంస్థ ఊహించలేక పోయింది. దీనిపై ప్రతీకారం కోసం హెజ్ బొల్లా వ్యూహాలు సిద్ధం చేస్తుండగానే ఇరాన్‌లో ఒక భవనంలో రహస్యంగా వున్న ఆ సంస్థ అగ్రనేత ఇస్మాయిల్ హనియా కో వర్ట్ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన బాంబు దాడిలో మరణించాడు. ఇస్మాయిల్ హనియా హత్యకు షుక్ర్ మరణం తరువాత ఇజ్రాయిల్ ముహూర్తం ఖరారు చేసుకుంది. ఇలా మొదట షుక్ర్‌ను ఆ తరువాత ఇస్మాయిల్ హనియాను వేరు వేరు చోట్ల హతమార్చిన ఇజ్రాయిల్ అనంతరం హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలోనే బాంబుదాడులతో మట్టుపెట్టింది. ఇలా హెజ్‌బొల్లాకు చెందిన ముగ్గురు టాప్ కమాండర్లను 20 రోజుల వ్యవధిలో ఇజ్రాయిల్ హతమార్చడం అటు హెజ్‌బొల్లాతో పాటు అటు ఆ సంస్థకు అండగా వున్న ఇరాన్‌ను కోలుకోలేని దెబ్బతీసింది.

## ఉద్రిక్తతలకు దారితీసిన పంజాబ్ రైతుల ధర్నా..

**చండీగర్, డిసెంబర్ 30:** తమ డిమాండ్లు పరిష్కరించాలని పంజాబ్ రైతులు చేపట్టిన బంద్ పలు చోట్ల ఉద్రిక్తతలకు దారి తీసింది. చాలా చోట్ల రహదారులను మూసివేసి రైతులు పెద్ద ఎత్తున ధర్నాలకు దిగారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పోలీసులు నిరసనకారులను అడ్డుకుంటున్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లపై కేంద్రం స్పందించడం లేదంటూ సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరసన కొనసాగించనున్నట్లు రైతు సంఘాల ప్రతినిధులు తెలిపారు. పటియాల, చండీగఢ్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల వద్ద రైతులు ధర్నాకు దిగడంతో ఆ మార్గంలో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అమృత్‌సర్ గోల్డెన్ గేట్ వద్ద రైతులు పెద్ద సంఖ్యలో నిరసన చేపట్టారు. బటిండాలోని రాంపూర్‌లో ఎంట్రీ పాయింట్ల వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో నగరంలోకి రాకపోకలపై ప్రభావం పడింది. బంద్ నేపథ్యంలో అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలిగించమని రైతు సంఘాల నేత సర్వాన్‌సింగ్ తెలిపారు. విమానాశ్రయాలకు వెళ్లే వారిని, జాబ్ ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారిని, ఆసుపత్రులకు వెళ్లేవారిని తాము అడ్డుకోబోమని ఆయన ప్రకటించారు.



## ఇథియోపియాలో ఘోర ప్రమాదం

### ట్రక్కు నదిలో పడిపోయి 71 మంది మృతి

**అడ్డిస్ అబాబా, డిసెంబరు 30:** ఇథియోపియాలోని బోనాల జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సిదామా ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు నదిలో పడటంతో 71 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. డామా ప్రాంతంలోని అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ప్రయాణికులతో సిదామా ప్రాంతంలో వెళ్తున్న ట్రక్కు అదుపు తప్పడంతో రోడ్డుపై నుంచి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 68 మంది పురుషులు, ముగ్గురు మహిళలు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. మృతుల్లో కొందరు స్థానికంగా ఓ వివాహానికి హాజరై, తిరుగుప్రయాణమైనట్లు సమాచారం. పేద దేశమైన ఇథియోపియాలో సరైన రోడ్డు సదుపాయాలు లేవు. అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని స్థానిక పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## రన్‌వే చివర కాంక్రీట్ గోడ లేకుంటే కొందరైనా బతికేవారు

### నిపుణుల అభిప్రాయం

**సియోల్, డిసెంబరు 30:** దక్షిణ కొరియాలోని ముయాన్ విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదంలో మరో అంశం బయటకు వచ్చింది. రన్‌వే చివర కాంక్రీట్ గోడ నిర్మించడాన్ని నిపుణులు తప్పుపడుతున్నారు. అది లేకపోతే.. కనీసం మరింత మంది ప్రాణాలైన దక్కేవని చెబుతున్నారు. ప్రమాద తీవ్రత కూడా ఈ స్థాయిలో ఉండేది కాదని అంటున్నారు. వాస్తవానికి ఈ విమానం రన్‌వేపై అత్యవసరంగా దిగే సమయంలో ల్యాండింగ్ గేర్ పనిచేయలేదు. దీంతో ఇది బాడీపైనే ల్యాండింగ్ చేసింది. ఆ తర్వాత నియంత్రణ కోల్పోయి ముందుకు దూసుకెళ్లి చివరన ఉన్న కాంక్రీట్ గోడను ఢీకొని పేలిపోయింది. అక్కడ కాంక్రీట్ గోడ లేకుంటే కంచెను దాటుకొని విమానం సమీపంలోని పొలాల్లోకి వెళ్లి ఆగేదని వైమానికరంగ నిపుణుడు డేవిడ్ లియర్‌మౌంట్ అన్నారు.

## సిరియాలో ఇజ్రాయెల్ కోవర్ట్ ఆపరేషన్

**డమాస్కస్, డిసెంబరు 30:** సిరియాలో ఇరాన్ మూలాలను పెకలించేసే పనిలో ఇజ్రాయెల్ నిమగ్నమైంది. తాజాగా కమాండోలతో ఓ కోవర్ట్ ఆపరేషన్ నిర్వహించి టెహ్రాన్‌ను దెబ్బతీసింది. సిరియాలో రహస్యంగా ఇరాన్ నిర్వహిస్తున్న క్షిపణి తయారీ కేంద్రాన్ని ఇజ్రాయెల్ కమాండోలు ధ్వంసం చేశారు. ఈ ఘటన మైసాఫ్ నగరంలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కెఎఎన్‌న్యూస్ వెల్లడించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ నిర్వహిస్తున్న సిరియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ సైన్స్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్, భూగర్భ క్షిపణి తయారీ కేంద్రాన్ని ఇజ్రాయెల్ కమాండోలు లక్ష్యంగా చేసుకొన్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించి అమెరికాకు ముందుగానే సమాచారం అందచేశారు. దాదాపు పదేళ్ల నుంచి సిరియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ సైన్స్ స్టడీస్ అండ్ రిసెర్చ్ సెంటర్‌పై ఇజ్రాయెల్ దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రిసెషన్ క్షిపణుల తయారీకి అవసరమైన సామగ్రిని తీసుకొచ్చే ప్రాజెక్ట్ ఫెసిలిటీని గుర్తించి దాడి చేసింది.



## అమెరికా మాజీ ప్రెసిడెంట్ జిమ్మీకార్టర్ కన్నుమూత

**వాషింగ్టన్, డిసెంబరు 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ (100) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ. కార్టర్-3 తెలిపారు. జిమ్మీ కార్టర్ మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ సంతాపం తెలిపారు. వ్యాధుల నిర్మూలన, శాంతిస్థాపన, పౌర, మానవ హక్కుల అభివృద్ధి, స్వేచ్ఛాయుత ఎన్నికలు తదితర అంశాల్లో ఆయన అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారని బైడెన్ పేర్కొన్నారు. జిమ్మీ మృతి పట్ల కాబోయే అధ్యక్షుడు ట్రంప్ సంతాపం తెలిపారు. అధికారిక అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. 1924 అక్టోబరు 1న జన్మించిన జిమ్మీ కార్టర్.. ఈ యేడాది తన వందో పుట్టినరోజును ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. జార్జియాలో పుట్టిన కార్టర్..1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా పనిచేశారు. ఓ రైతుగా, నేవీ ఉద్యోగిగా, గవర్నర్, ప్రెసిడెంట్‌గా, అన్నింటికీ మించి ఓ మానవతావాదిగా ప్రపంచానికి ఆయన సుపరిచితులు. 2002లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. కేన్సర్ వంటి మహమ్మారినీ జయించిన దృఢ సంకల్పం ఆయన సొంతం. ప్రపంచానికి పెద్దన్నలాంటి అమెరికాకు అధ్యక్షుడిగా పనిచేసి, వందేళ్లు బతికిన తొలి వ్యక్తిగానూ నిలిచారాయన. 1978లో భారత్ పర్యటనకు కార్టర్ వచ్చారు. ఆయన పర్యటనకు గుర్తుగా హర్యానాలోని ఓ గ్రామానికి కార్టర్‌పురిగా నామకరణం చేశారు.

## ప్రపంచ శాంతికోసం అవిశ్రాంతంగా కృషి చేసిన కార్టర్: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతిపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని, ప్రపంచశాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో కార్టర్ సహకారం మరువలేనిదని వ్యాఖ్యానించారు. అగ్రరాజ్యానికి అధిపతిగా తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 తెలిపారు.

1924 అక్టోబర్ 1న జన్మించిన కార్టర్ 1977, 1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా పనిచేశారు. ఓ రైతుగా, నేవీ ఉద్యోగిగా, గవర్నర్, ప్రెసిడెంట్‌గా, అన్నింటికీ మించి ఓ మానవతావాదిగా ప్రపం చానికి ఆయన సుపరిచితులు. 2002లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. 1978లో భారత్ పర్యటనకు కార్టర్ వచ్చారు. ఆయన పర్యటనకు గుర్తుగా హర్యానాలోని ఓ గ్రామానికి కార్టర్‌పురిగా నామకరణం చేశారు.

## విద్యార్థులపై జల ఫిరంగులా?

### పోలీసు చర్య అమానుషం: ఎంపి ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవలనిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వేలాది మంది అభ్యర్థులు పాట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి, లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు.

బీహార్‌లో మూడు రోజుల వ్యవ ధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిపో యిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహిం చలేక వారిని అణచివేయడానికి ప్రయత్ని స్తోందని దుయ్యబట్టారు. బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మాట్లాడుతూ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. బిపిఎసీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందనిఅన్నారు. విద్యార్థిగా ఎన్నోఉద్య మాలు చేసి సిఎం స్థాయికి ఎదిగిన నితీష్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు.

## జనవరి రెండునుంచి ఆమరణ దీక్ష చేస్తా

### రాజకీయ వ్యూహకర్త, జన్‌సురాజ్ నేత ప్రశాంత్‌కిశోర్

**పాట్నా, డిసెంబరు 30:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్సీ) కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో గత పది రోజులుగా నిరుద్యోగులు ఆందోళనలు చేస్తున్నారు. వీరిపై పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. లాఠీఛార్జి చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థులపై పోలీసుల చర్యలను జన్ సూరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఖండించారు. పేపర్ లీక్‌పై పోరాడుతున్న యువతపై పోలీసులు అనుసరించిన వైఖరి సరికాదని వ్యాఖ్యానించారు. పోలీసుల చర్యలకు నిరసనగా జనవరి 2 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని అన్నారు. దీనిపై మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తానని ప్రకటించారు.

కాగా ఆదివారం రాత్రి పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జి చేస్తున్న సమయంలో ప్రశాంత్ కిశోర్ అక్కడి నుంచి వెళ్లిపోతున్నట్లుగా పలు విడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో విద్యార్థులకు, ఆయనకు మధ్య వాగ్వాదం నెలకొంది. తమపై పోలీసులు లాఠీఛార్జి చేసేటప్పుడు అక్కడ ఉండకుండా ఎందుకు వెళ్లిపోయారని అభ్యర్థులు ఆయనను ప్రశ్నించారు. నిరసన ప్రాంతం నుంచి ప్రశాంత్ కిశోర్ వెంటనే వెళ్లిపో వాలని డిమాండ్ చేస్తూ.. ఆయనకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు.

## ఇజ్రాయెల్‌లో పాలస్తీనా పనివాళ్ల నిలిపివేత

### ఆ స్థానంలో భారతీయులు, చైనీయులు!

**ఇజ్రాయెల్, డిసెంబరు 30:** ఇజ్రాయెల్‌పై హమాస్ అక్టోబర్ 7 దాడి తర్వాత పాలస్తీనా పనివాళ్లను రాకుండా పూర్తిగా నిలిపివేశారు. దీంతో వేల సంఖ్యలో వర్కర్ల కొరత ఏర్పడింది. ఇప్పుడు వారి స్థానాలను భర్తీచేయానికి ఇతర ఆప్షన్లను ఇజ్రాయెల్ ఎంచుకొంది. ఇప్పుడు అక్కడ స్థానిక వర్కర్లతోఆటు భారతీయులు, చైనీయులు అధికంగా కనిపిస్తున్నారు. ఇజ్రాయెల్‌లో పనిచేయడానికి ఇతర దేశాలకు చెందిన వర్కర్స్ భటయపడడం లేదు. తాజాగా భారత్‌ఉ చెందిన రాజు నిషాద్ అనే 35 ఏళ్ల ఉద్యోగా మాట్లాడుతూ ఇక్కడ భయపడేందుకు ఏమీ లేదు. ఏమైనా గగనతల దాడులు జరుగుతుంటే తాము సురక్షిత ప్రదేశాలకు వెళతామని అవి ముగిసిన తర్వాత తిరిగి పనులు మొదలుపెడతామని వెల్లడించాడు. స్వదేశంలో కంటే అక్కడ మూడు రెట్లు అధిక ఆదాయం లభిస్తుందని వెల్లడించాడు. భవిష్యత్తు కోసం తాను డబ్బులు దాచుకొంటున్నట్లు తెలిపాడు. ఏడాదికాలంలో భారత్ నుంచి 16,000 మంది ఉద్యోగులు ఇక్కడికి వచ్చారు. మరింతమందిని తీసుకొచ్చేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భారతీయులు దాదాపు కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయెల్‌కు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే వేల మంది కేర్‌గివర్స్ వృద్ధ ఇజ్రాయెలీలను చూసుకొంటున్నారు. వజ్రాల వ్యాపారులు, ఐటి ఉద్యోగులు కూడా ఉన్నారు. కానీ, గాజా వార్ తర్వాత మాత్రం నిర్మాణరంగ కార్మికులను కూడా ఇజ్రాయెల్ పిలిపించుకొంటోంది. ఢిల్లీకి చెందిన డైనమిక్ స్టాఫింగ్ సర్వీసెస్ సంస్థ అధిపతి అక్టోబర్ సమీర్ ఖోస్లా తర్వాత నెలరోజులకు ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడి మార్కెట్ గురించితనకు అంతగా తెలియదని తెలిపారు. భారత్‌లో ఉన్న సంబంధాల రీత్యా మనవారికి ఎక్కువ ప్రాధన్యం ఇస్తారన్నారు. దాదాపు 10 వేల మందిని అక్కడికి పంపించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. మరోవైపు యుద్ధానికి ముందు పాలస్తీనా వర్కర్స్ స్థాయిలో ఇంకా భారతీయులు రాలేదని అక్కడి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హమాస్ దాడికి ముందు నిత్యం 80,000 మంది పాలస్తీనా వాసులు నిర్మాణరంగంలో పనిచేసేవారు. వీరితో పాటు మరో 26 వేల మంది విదేశీ పనివారు కూడా ఉండేవారు. ప్రస్తుతం కేవలం 30,000 మంది విదేశీయులు మాత్రమే అక్కడ పనిచేస్తున్నారు.

31-12Pg6exHMNWJQEP.qxd:31-12Pg6exHMNWJQEP.qxd 1/1/02 7:35 AM Page 1



## పోలీసుల అదుపులో కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్

**విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన గోదాములో బియ్యం మాయం కేసులో పోలీసులుదూకుడు పెంచారు. ఆది వారం గోదాము మేనేజర్ మానస తేజను, సోమవారం కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ కోటి రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో కోటిరెడ్డికి ప్రమేయముందని పోలీసుల అనుమానిస్తున్నారు. పేర్ని నాని గోదాములో రేషన్ బియ్యం మాయమయ్యాయని కోటి రెడ్డి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బియ్యం నిల్వల మాయంఅంశంలో అనుమానం రాకుండా పోలీసులకు ఆయన ఫిర్యాదుచేశారు. మానస తేజ,కోటి రెడ్డిని నేడు అరెస్ట్ చూపించే అవకాశముంది.

## సంగటి లాంటి పలావ్: చాలీ చాలని అన్నం

### ఎంఎల్ఏ తల్లి పరిశీలనలో విద్యార్థుల భోజనం దుస్థితి



సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తల్లి బృందమ్మ

**శ్రీకాళహస్తి,డిసెంబరు 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న మధ్యాహ్నా భోజన పథకం అధ్వాన్నంగా ఉందని సోమవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పరిశీలనలో తేటతెల్లమైంది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు రెండు ఏజెన్సిల ద్వారా మధ్యాహ్నా భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఎం పుత్తూరుకు చెందిన ఓ ఏజెన్సి సరఫరా చేస్తుంది. ఈ ఏజెన్సి ధ్వాక్రా సంఘాల ద్వారా సరఫరా చేస్తున్నట్లు సమాచారం. సోమవారం బృందమ్మ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.పాఠశాల నిర్వహణ బాగానే ఉన్నట్లు గుర్తించారు. మధ్యాహ్నా భోజనంను ఆమె పరిశీలించి అవాక్కయ్యారు. సోమవారం సరఫరా చేసిన పలావ్ సంగటిని మరిపించటం గమనించి అధికారులను నిలదీసారు. అయితే ఉపాధ్యాయులు నీళ్ళు నమి లారు. ఏజెన్సిని కాపాడటానికి ఈ రోజు మాత్రమే అంటూ చెప్పబోగా ఆమె ఖండించారు. పాఠశాలకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జాగ్రత్తగా చూసుకుంటారని పంపిస్తున్నారు. ఇలాంటి భోజనాలతో అస్వస్థతకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని బృందమ్మ ప్రశ్నించారు. విద్యార్థులను ఆమె ప్రశ్నించగా వారు తమకు 'రసం అన్నం కావాలని' సమా ధానం చెప్పారు.

**చాలీ చాలని భోజనం:** మధ్యాహ్నం భోజనం సరఫరాకు సంబంధించి బృందమ్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.బిరియాని అంటూ ఉడకబెట్టిన భోజనంలో మిరియాల పొడి చల్లి సరఫరా చేయటం దారుణమన్నారు.సరఫరా చేసిన భోజనాలు చాలటం లేదు.దాంతో విద్యార్థులు అర్థాకలితో కాలం గడుపుతున్నట్లు గుర్తించారు.గుడ్డు ఉంది కానీ పులుసు చాలటం లేదన్నారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోనే పరిస్థితి ఇలా ఉంటే మరి ఇతర పాఠశాలల్లో ఏమిటని ఆమె ఆలోచనలో పడ్డారు. అన్ని పాఠశాలల్లో పరిస్థితిని సమీక్షించనున్నట్లు బృందమ్మ వివరించారు.ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పథకం అమలు చేస్తుంటే ఆచరణలో, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో ప్రశంసలకు బదులు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని బృందమ్మ ఆవేదన వ్యక్తం చేసారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ కుటుంబం

## రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్ది నిరీక్షణ

**శ్రీకాళహస్తి,డిసెంబరు 30 ప్రభాతవార్త:** సోమవారం శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలు జరుపుటకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అయితే సోమవారం మార్గశిర అమావాస్య కావటంతో తమిళనాడుకు చెందిన భక్తులు అధికంగా వచ్చారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.వచ్చిన విఐపిలకు ఆలయ ఇఓ టి. బాపిరెడ్డి భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. సోమవారం అభిషేకాలు 146 జరిగాయి, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 54 రాహుకేతుదోష నివారణ పూజలు 5071 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 5353 మంది ప్రవేశించారు.ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు.ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి.పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వేదపండితులు మారుతీ శర్మ, అవినాష్‌శర్మ, వేదమంత్రాలతో స్వాగతం పలకగా ఏర్పాట్లను ఎఇఓ లోకేష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు సుబ్రమణ్యం, హరియాదవ్‌లు పర్యవేక్షించారు. మృత్యుంజయ ఆలయం వద్ద మంత్రికి ఇఓ టి. బాపిరెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను అందించారు.

## జనసేనలో చేరిన వైఎస్సార్సీ నేతలు



**మంగళగిరి,డిసెంబరు 30,ప్రభాతవార్త :** వైసీపీకి భారీ షాక్ తగిలింది.మాజీ ఎమె ్మల్సీ జయమంగళం వెంకటరమణ,అలానే మంగళగిరికి చెందిన ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవిలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు సోమవారం మంగళగిరిలోని జనసేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో వీరు జనసేనలో చేరారు.పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా సూచించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గంజి చిరంజీవి 2024ఎన్నికల్లో తొలుత వైసీపీ మంగళగిరి అభ్యర్థిగా ప్రకటిం చినప ్పటికీ చివరి నిమిషంలో మరొకరికి పార్టీ మంగళగిరి సీటును కేటాయిండం తెలిసింది.ఈ కార్యక్రమంలో మంగళగిరి జనసేనఇన్‌చార్జ్ ఏపి మెడికల్ సర్వీస్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర ్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గంజి రాధా తదితరులు పాల్గొన్నారు.

## డి.సిఎం పవన్‌తో దిల్‌రాజు భేటీ

### యువతలో క్రమశిక్షణ తెచ్చే చిత్రలు నిర్మించాలి:పవన్

### 4న రాజమండ్రిలో నిర్వహించే గేమ ఛేంజర్' ప్రీరిలీజ్ వేడుకకు పవన్‌ను ఆహ్వానించిన దిల్‌రాజు



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్‌డెవల ప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ దిల్ రాజు భేటీ అయ్యారు. సోమవారం ఉదయం మంగళగిరి జనసేన కార్యాలయంలో సమావేశయ్యారు. జనవరి 4న రాజమండ్రిలో నిర్వహించే గేమ ఛేంజర్ ప్రీరిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని పవన్‌ను దిల్ రాజు ఆహ్వానించారు. అలాగే సినిమా పరిశ్రమ అభివృద్ధిపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అయితే ప్రీరిలీజ్ వేడుకకు సంబంధించి పవన్ కళ్యాణ్ నిర్ణయం తరువాతనే దిల్ రాజు వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.ముందు మార్పు సినిమా ఇండస్ట్రీలో రావాలి. ముందు వారు కూర్చొని మాట్లా డాలి. విజయనగరం, అటవీ ప్రాంతం, పాపి కొండలు వంటి స్టన్నింగ్ లోకేషన్‌లు ఉన్నాయి అని పవన్ అన్నారు. ఏపీలో లోకేషన్‌లలో సదుపాయాలు కల్పించాలని దిల్ రాజు కోరారు. క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కూల్స్ రావాలి. నేను రోడ్డు మీదకు వెళ్తే అన్న మాకు పని ఇప్పించండి అంటున్నారు యువత. యువతలో క్రమశిక్షణ తీసుకురావాలి పవన్ సూచించారు. అలాగే చిత్రపరిశ్రమ ప్రజలతో మమేకమై ఉంటుందని. విలువలతో కూడిన సినిమాలు, చైతన్యాన్ని ఇచ్చే సినిమాలు అవసరమన్నారు. ఒక కథను అనుకుని ముందుకు తీసుకెళ్లడమే సినిమా అని తెలిపారు. కమర్షియల్ హంగులతో ఉండే సినిమాలతో పాటు, ప్రజలు గురించి సినిమాలు ఉండాలని చెప్పారు. సినిమా పరిశ్రమ ప్రతినిధులు కూడా మంచి సినిమాల కోసం పని తీరు మార్చుకోవాలని అన్నారు. వారి ఆలోచన విధానం మారుతూ ఊభయ కుశలోపరి అనేలా పని చేయాలని సూచనలు చేశారు. నాకు ఈ జీవితం చాలా గొప్ప అవకాశం ఇచ్చింది. సినిమా, రాజకీయాలు.. ఇప్పుడు నా జీవితం ఇలా మారిపోయింది. సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి. నాకు ఇప్పుడు అసలు సమయం దొరకడం లేదు. ఒక సమస్య పరిష్కారం చేసే లోపు వంద దరఖాస్తులు వస్తున్నాయి. వీటిని పరిశీలించి వారి వేదన తీర్చాలని చూస్తున్నా. క్షేత్ర స్థాయిలో పర్యటన వల్ల మంచి ఫలితాలు వస్తాయి. పంచాయతీ ద్వారా అభివృద్ధి ఎక్కువ చేయవచ్చు. పార్టీ, పాలన ఒకేచోట ఉంటే ఎక్కువ సమయం ప్రజలకు ఇచ్చే అవకాశం ఉంటుంద్ధి అని పవన్ కళ్యాణ అన్నారు.

**జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు:** మనతో ప్రయాణం చేసి, పని చేసిన వారిని నేను గుర్తించాలి నాగబాబు నాతో పాటు సమానంగా పని చేశారు. వైసీపీ నేతలతో తిట్లు తిన్నారు, పార్టీ కోసం నిలబడ్డారు. ఇక్కడ కులం, బంధు ప్రీతి కాదు.. పనిమంతుడా కాదా అనేదే ముఖ్యం. ఎంపీగా ప్రకటించి, మళ్లీ నాగబాబును తప్పించాం. మనోహర్, హరిప్రసాద్‌లు మొదటి నుంచి పార్టీ కోసం పని చేశారు. అలా ఎవరికి ప్రతిభ ఉందో చూసి పదవులు ఇస్తాం. ఇదే విషయంలో జగన్‌ను మీరెందుకు అడగలేదు. కేవలం పవన్ కళ్యాణ్‌ను మాత్రమే అడుగుతారు. మాకు బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా అన్నయ్య సొంతంగా ఎదిగారు. ఇప్పుడు మా తరువాత తరం పిల్లలకు ఒక బ్యాక్ గ్రౌండ్ ఉంది. నాగబాబు ఎమ్మెల్సీగా ఎంపిక అవుతారు. మంత్రి అనేది తరువాత చర్చ చేస్తాం. నాగబాబు త్యాగం గుర్తించి రాజ్యసభ అనుకున్నాం. అక్కడ కుదరలేదు కాబట్టి.. ఎమ్మెల్సీ అనుకున్నాం. నాదెండ్ల మనోహర్. కందుల దుర్గేష్ ఏ కులమో నాకు తెలియదు. అతని పని తీరు నచ్చి మంత్రి పదవి ఇచ్చాను. రాజకీయాల్లో కులంకాదు.. పని తీరే ప్రామాణికమ్ అనిచెప్పుకొచ్చారు.

**పేర్ని నాని వ్యవహారంలో నిందితులకు శిక్షలు తప్పవు:** బియ్యం మాయం కేసులో పేర్నినాని ఉదంతంపై ప్రస్తావిస్తూ రేషన్ బియ్యం మాయమైంది నిజమన్నారు. డబ్బులు కట్టింది వాస్తవమన్నారు. ఇంట్లో ఆడవాళ్ల పేరుతో గోడౌన్ పెట్టింది ఎవరు అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంట్లో ఆడవాళ్లను మీరు తిట్టలేదా. మేము ఆడవాళ్లను కేసులో ఇరికించలేదే. ఆయన చేసిన తప్పుకు వాళ్లే ఇంట్లో వాళ్లను వీధిలోకి తెచ్చారు. అప్పుడు బూతులయ తిట్టి, ఇప్పుడు నీతులు వల్లిస్తే ఎలా. చట్ట ప్రకారం ఆ కేసులో చర్యలు ఉంటాయ్యి అని స్పష్టం చేశారు. భార్యను కేసులోకి లాగారని పేర్నినాని అనడం కరెక్ట్ కాదన్నారు. మరి చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని గురించి వాళ్ళు ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. పేర్ని నాని గోడౌన్‌లో తప్పు జరగకపోతే ఆయన 1 కోటి 70లక్షల రూపాయలు ఎలా చెల్లించారని ప్రశ్నిస్తూ తప్పు జరిగింది కాబట్టే ఆయన చెల్లించా రన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అన్న విషయం తెలుసుకోవాలని పవన్ పేర్కొన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడుకు రూ.1 కోటి చెక్కును అందచేస్తున్న ఎన్ఆర్ఐ, డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు

## బసవతారకం కేన్సర్ హాస్పిటల్‌కు రూ.1 కోటి విరాళం

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో నిర్మించనున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ఆర్ఐ, డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు భారీ విరాళం ఇచ్చారు. పల్నాడు జిల్లా, అమరావతి మండలం, అత్తులూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడను కలిసి ఈ మేరకు రూ.1 కోటి చెక్కును అందించారు.పేదల వైద్యం కోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.ఈచెక్కును హిందూపురం ఎమ్మెల్యే,బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణకు సీఎం చంద్రబాబు అందజే యనున్నారు. సీఎంను కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతో పాటు ఆమె తండ్రి నూతలపాటి సురేంద్రబాబు, ఇతర కుటుంబసభ్యులు, ఇంకా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## ప్రభుత్వ యంత్రాంగంలో బిసిలకు కీలక పాత్ర

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ యంత్రాంగంలో బీసీలకు మరో సారి కీలక ప్రాధాన్యతను ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి కె.విజయానంద్‌కు అవకాశం కల్పించారు. 1992 బ్యాచ్‌కు చెందిన బీసీ అధికారికి ముఖ్యమంత్రి చంద్రబాబు టాప్ పోస్ట్ ఇచ్చారు. ఉమ్మడి ఏపీలో గానీ, నవ్యాంధ్రలోగాని ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. తొలిసారి బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీఎం చంద్రబాబు అవకాశం కల్పించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈవోగా బీసీ అధికారి శ్యామలరావు ఉన్నారు. ప్రస్తుతం డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమల రావు కూడా బీసీనే.. అటు ప్రభుత్వంలోను, పార్టీలోనూ, బీసీలకు చంద్రబాబు సముచిత స్థానం కల్పించారు. అలాగే తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్ ఉన్నారు. శాసన సభ స్పీకర్‌గా మరో సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అవకాశం ఇచ్చారు. వైఎస్సారసీపీ ప్రభుత్వంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజిక వర్గానికి చెందిన వాళ్లనే జగన్ రెడ్డి నియమించారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ 31వ తేదీపదవీ విరమణ చేయన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. విజయానంద్‌ను సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. అనంతరం ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయి. కాగా, ఈ పోస్టుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లు వినిపించాయి. వీరిలో జి.సాయి ప్రసాద్ పేరు ప్రముఖంగా తెరమీదికి వచ్చింది. అయితే, ఈయనకు సర్వీసు ఇంకా ఉండడంతో విజయానంద్ వైపే చంద్రబాబు మొగ్గు చూపారు.

కాగా, తనకు ప్రభుత్వ ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్ర బాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజ యానంద్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకానికి సంబంధించిన జీవో జారీకి ముందు సీనియర్ ఐఏఎస్ అధి కారులు సాయిప్రసాద్, విజయానంద్‌లతో ఉండ వల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు సమావేశమయ్యారు. ఇద్దరూ సీనియర్లే అయినప్పటికీ ప్రత్యేక పరిస్థితుల్లో విజయానంద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇద్దరూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సీనియర్ ఐఏఎస్‌ల సహాయ, సహకారాలు ప్రభుత్వానికి చాలా అవసరమని వివరించారు.

1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి కె విజయానంద్ 1993లో అదిలాబాద్ అసిస్టెంట్ కలెక్టర్‌గా కేరీర్ ప్రారంభించారు. తరువాత 1996లో రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పని చేశారు. అనంతరం 1996 నుండి గ్రామీణాభివృద్ధిశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, తర్వాత రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, శ్రీకాకుళం, నల్గొండ జిల్లాల కలెక్టర్‌గా 1998 నుండి 2007 వరకూ పనిచేశారు. అలాగే 2008లో ప్లానింగ్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా విజయానంద్ భాధ్యతలు నిర్వహించారు.

## జగన్‌మోహన్‌రావుతో యుఎస్ఏ క్రికెట్ చైర్మన్ భేటీ

**హైదరాబాద్,డిసెంబరు 30,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావుతో అమెరికా క్రికెట్ సంఘం చైర్మన్ పి.వేణురెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సోమవారం మాదపూర్‌లోని జగన్‌మోహన్‌రావు క్యాంప్ కార్యాలయంలో ఆయన్ని వేణురెడ్డి కలి శారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య క్రికెట్ అభివృద్ధిపై విస్తృతమైన చర్చ జరిగింది. అమెరికా పురుషుల, మహిళల అండర్19 టీమ్‌లతో పాటు జాతీయ జట్లతో హైదరాబాద్ టీమ్‌లు స్నేహపూర్వక మ్యాచ్‌లు ఆడేందుకు ప్రణాళిక రూపొందించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అలానే భవిష్యత్‌లో హైదరాబాద్ జట్లు కూడా అమెరికా పర్యటనకు వెళ్లేందుకు వీలుగా ఇరు క్రికెట్ సంఘాల టూర్ క్యాలెండర్‌ను తయారు చేయాలని చర్చించారు. దీనిపై హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌లో త్వరలో చర్చించి అధికారికంగా ప్రకటన చేస్తామని జగన్‌మోహన్ రావు తెలిపారు.

## హోంమంత్రి అనితతో ఎంపి కేశినేని భేటీ

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** హోంమంత్రి అనితతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో సోమవారం సచివాలయంలో సమావేశమయ్యారు. కేంద్ర హోంశాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యుడైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి సోమవారం రాష్ట్ర సచివాలయంలో హోం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పది సంవత్సరాలు కావొస్తోన్నప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన 118కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదు. విపత్తు నిర్వహణకు సంబంధించి కేంద్రంనుంచి రావాల్సిన రూ.1150 కోట్ల తాత్కాలిక నిధులను కూడా రాబట్టాల్సి ఉంది. పోలీస్ స్టేషన్లు, జైళ్ళ ఆధునికీకరణకు కేంద్రం నుంచి పెండింగ్ నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని సమావేశంలో కేంద్ర హోంశాఖ కమిటిలో సభ్యుడు, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటోన్న నేప థ్యంలో పోలీస్ స్టేషన్స్, జైళ్లు ఆధునీకరిం చేందుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం హోం మినిస్టర్ అనితతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర హోంశాఖ కమిటిలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హోంమంత్రి అనిత నేతృత్వంలో జనవరి 8,9 తేదీల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాని కలిసి త్వరలో వివరిస్తామన్నారు. అలాగే గ్రేహౌండ్స్,అప్పావంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఐజీ విజయకుమార్, ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఇక ఎంపి కేశినేని శివనాథ్ మంత్రి అనితకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్క రించటం తోపాటు వెంకటేశ్వరస్వామి, కొండపల్లి బొమ్మను బహుకరించారు.



సోమవారం పోలీసు శాఖలోని పలువురు అధికారులతో హోంమంత్రి అనిత,ఎంపీ చిన్ని సమావేశ దృశ్యం

## కొండాపూర్ క్వేక్‌ఎరీనా పబ్‌లో పోలీసుల సోదాలు

### ఎనిమిది మందికి డ్రగ్స్ పాజిటివ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 30, ప్రభాత వార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్‌ను నియంత్రించడం కోసం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు పలు పబ్‌లు, రెస్టారెంట్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని క్వేక్ ఎరీనా పబ్‌లో ఆదివారం రాత్రి సోదాలు నిర్వహించి, పబ్‌లో ఉన్న వారికి పరీక్షలు చేశారు. ఇందులో 8మందికి డ్రగ్స్ పాజిటీవ్ రావడంతో వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండాపూర్ మజీద్‌బండలో గల మాయా కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో క్వేక్ ఏరినా పబ్ కొనసాగుతుంది. ఈ పబ్‌లో ఆదివారం రాత్రి పియానో ప్లేయర్ బెన్ బూమర్ షోను ఏర్పాటు చేశారు. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డ్రగ్స్‌ను ముందు జాగ్రత్తగా అరికట్టడం కోసం పోలీసులు గత రెండు రోజులుగా హైటెక్‌సిటీ పరిధిలోని పలు పబ్‌లలో వరుస సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి క్వేక్ ఏరినా పబ్‌లో సైతం సోదాలు చేపట్టారు. టిజిన్యాబ్, ఎస్ఓటీ మాదాపూర్, గచ్చిబౌలి పోలీసుల ఆధ్వర్యంలో పబ్‌ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని ఈవెంట్‌లో పాల్గొన్న దాదాపు 25మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. యూరిన్‌తో పాటు సెలైవా పరీక్షలు చేపట్టగా, ఇందులో 8మందికి గంజాయి డ్రగ్స్ పాజిటీవ్ వచ్చింది. దీంతో వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా పాజిటీవ్ వచ్చిన వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నట్లుగా తెలుస్తుంది. మరోవైపు పట్టుబడిన వారు డ్రగ్స్‌ను పబ్‌తో తీసుకోలేదని, బయట తీసుకోవడం, రెండు, మూడు రోజుల క్రితం తీసుకొని ఉండి ఉంటారని పోలీసులు తెలిపారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి

### హాకీంపేట రైతాంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

### లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ భూములు సేకరించాలి

**దుద్యాల, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని హాకీంపేట గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుస్స చంద్రయ్య అధ్య క్షతన రైతాంగ సభ నిర్వహించారు. ఈ రైతాంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొన్నారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ కారిడార్‌కు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూ ములు చూడాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయా లన్నారు. రైతులను వెంటనే విడుదల చేయాలన్నారు. జరిగిన చిన్న సంఘటనను ఆధారం చేసుకొని కరెంట్, ఇంటర్నెట్ బంద్ చేసి దురుసుగా అరెస్టు చేసిన తీరును సిఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. రైతుల నుండి ప్రభుత్వం భూములు తీసుకో వాల నుకుంటే 2013 లో పార్లమెంట్‌లో చేసిన చట్టం ప్రకారం పంట పండని భూములు తీసుకోవాలన్నారు. భయపడితే భూమి రాదు.. భూమి పోతుంది, రైతులు భయపడొద్దు సమావేశాలు, సభలు, నిరసనలు, ధర్నాలు ప్రజల హక్కు అని అన్నారు. అంబేద్కర్ గొప్పతనం గురించి మాట్లా డుతుంటే ఓర్వలేని హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను కించ పరిచేలా మాట్లాడారని అన్నారు. అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. ఎర్రజెండా గద్దె ఎక్కలేదేమో కానీ గద్దె జీవించడం మాత్రం దానికి బాగా తెలుసని, పేదోడి పొట్టకొట్టే ఎవరిని వదలమని అన్నారు. ప్రత్యామ్నాయ భూములు చూపించి ఇక్కడి భూములను రక్షిస్తాం మీరు ధైర్యంగా ఉండండి అని రైతులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట రాములు, జిల్లా కమిటీ సభ్యులు బుస్స చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2కోట్ల 70లక్షలు





హుండీలెక్కింపులను పర్యవేక్షిస్తున్న ఇఓ, కె.ఎస్.రామారావు, హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం, కళాకారుల నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుర్గమ్మ వారికి భక్తులు హుండీల ద్వారా సమ ర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.2కోట్ల 70లక్షల 66వేల 162లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. బంగారం 210 గ్రాములు, వెండి 11 కెజిల 240 గ్రాములు, విదేశీ కరెన్సీ 536యుఎస్ఏ డాలర్లు, 10 ఆస్ట్రేలియా డాలరు్లు, 1/2 కువైట్ దీనార్లు, 100 ఉగాం డా పిర్లింగ్స్, 10 యూరోలు, 5 ఇంగ్లాండ్ పౌండ్లు, 1 క్వతార్ రియాల్, 5 యుఎఇ దిర్హామ్స్, 20 స్కాట్లాండ్ పౌండ్లు, 50 కెనెడా డాలర్లు, 15 సింగపూర్ డాలర్లు కూడా భక్తులు కానుకలుగా దుర్గమ్మకు సమర్పించినట్లు ఇఓ తెలిపారు. ఈఓ పర్యవేక్షణలో ఆలయ ఎస్‌పిఎఫ్, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ అధికారులు, సిబ్బంది, ఒన్‌టౌన్ పోలీస్, దుర్గమ్మ సేవాదారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ విజయ్ సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ వారికి నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. విశాఖకు చెందిన కూచిపూడి నాగచందన నేతృత్వంలో 18 మంది శిష్యబృందం శుక్లాంబరదరం, భావములోన, మహాలక్ష్మి అష్టకం, అష్టలక్ష్మి, అర్ధనారీశ్వర స్తోత్రం, కామాక్షి స్తుతి, బాలాత్రిపుర సుందరీదేవి, శివాష్టకం, భజమానస, జనుతలను ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు.



ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే..

వివరాలు 8లో..



సైన్స్‌పై అవగాహనకు ప్రభుత్వ పాఠశాలలో గీతం ప్రాజెక్టు

వివరాలు 8లో..



# విశాఖ సెంట్రల్ జైల్లో అసలేం జరిగింది..?

- 37 మంది సిబ్బంది బదిలీకి కారణాలేంటి?
- గంజాయి, సెల్ఫోన్ల సరఫరాకు అడ్డుకట్ట వేసినందుకా నిరసన?
- 'ప్రభాతవార్త'కు వాస్తవాలు వెల్లడించిన జైలు సూపరింటెండెంట్







**విశాఖపట్నం, డిసెంబర్, 30, ప్రభాతవార్త**

రెండు రోజుల కిందట విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బంది ఆకస్మికంగా ఆందోళనకు దిగడమే కాకుండా, వారి కుటుంబ సభ్యులు కూడా జైలు వద్ద ధర్నాలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్రంలోని జైళ్ల పరిస్థితిపై ప్రసారమాధ్యమాలు భిన్నకోణాల్లో ప్రసారం చేశాయి. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి విశాఖ సెంట్రల్ జైల్లోని 37 మంది సిబ్బందిని రాష్ట్రంలోని ఇతర జైళ్లకు బదిలీ చేయడం మరింత చర్చనీయాంసమైంది. అయితే విశాఖ సెంట్రల్ జైల్లో అసలు ఏం జరిగిందన్న విషయం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదు. ఈ వివరాలు తెలుసుకునేందుకు విశాఖ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ మహేష్ బాబును 'ప్రభాతవార్త' సంప్రదించగా గత మూడు రోజులుగా జరుగుతున్న పరిస్థితుల గురించి వివరించారు.

**914 మంది ఉండాల్సిన జైల్లో 2076 మంది ఖైదీలా?**

విశాఖ సెంట్రల్ జైల్లో ఖైదీల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ జైల్లో 914 మంది ఖైదీలు ఉండే సదుపాయం ఉంది. కానీ ఈ జైల్లో ఇప్పుడు 2076 మంది ఖైదీలు ఉంటున్నారు. వీరిలో

8లో



# ఇవిఎం గొడౌను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు

**అనకాపల్లి, డిసెంబర్, 30, ప్రభాతవార్త**

జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇ వి ఎం గొడౌను ను జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను త్రైమాసిక తనిఖీలలో భాగంగా గొడౌను సీళ్లను తీసి, నియోజకవర్గాల వారీగా భద్రపరచిన స్ట్రాంగు రూంలను తనిఖీచేసారు. సిసి కెమెరాలు, అగ్నిమాపక పరికరాలను, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తనిఖీ అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గొడౌనుకు సీళ్లను వేసారు. ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ డివిజినల్ అధికారి వై.ఎస్.వి.కె.జి.ఎస్.ఎల్. సత్యనారాయణరావు, అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, అనకాపల్లి అగ్నిమాపక అధికారి పి.నాగేశ్వరరావు, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి జి.రాజు, ఐఎన్ సి ప్రతినిధులు వి. వెంకట సత్యనారాయణ, టి.రమణ పాల్గొన్నారు.




# లక్ష సభ్యత్వాలు లక్ష్యం కావాలి

## పార్టీ శ్రేణులకు గంటా పిలుపు

**విశాఖపట్నం, డిసెంబర్, 30, ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గంలో లక్ష టీడీపీ సభ్యత్వాలు లక్ష్యంగా పని చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభ్యత్వాల లక్ష్యాలపై సోమవారం ఎం.వి.పి. కాలనీలోని పార్టీ కార్యాలయంలో మండలాల వారీగా, జీవీఎంసీ వార్డుల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రెండో భారీ మెజారిటీ ఇచ్చిన భీమిలిలో లక్ష సభ్యత్వాలు చేయాలని నిర్దేశించుకున్నామని తెలిపారు. 80 వేల సభ్యత్వాలతో ఉత్తరాంధ్రలో భీమిలి మొదటి స్థానంలో ఉందని చెబుతూ లక్ష మార్కును సాధించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయా లన్నారు. రూరల్ లో లక్ష్యాలకు అనుగుణంగా ఫలితాలు సాధించినప్పటికీ అర్బన్ లో మాత్రం వెనకబడి ఉన్నామని అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వాల సాధనలో కష్టపడిన వారికి పార్టీ పరంగా మంచి గుర్తింపు ఇస్తామని చెప్పారు. భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాలు, 1 నుంచి 8 వార్డులు, 14, 15, 45, 89, 98 జీవీఎంసీ వార్డులకు చెందిన నాయకులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.





# అస్వస్థతకు గురైన అర్జీదారుడు

## సకాలంలో స్పందించి ప్రాణం నిలిపిన జిల్లా కలెక్టర్


**అనకాపల్లి, డిసెంబర్, 30, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నకు వచ్చి అస్వస్తతకు గురయిన మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్నారు. అర్జీ సమర్పిస్తున్న సమయంలో హఠాత్తుగా కుప్పకూలి పోవడంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అంబులెన్స్ రప్పించి హుటాహుటిన ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా కు అతని బాధ్యతను అప్పగించడంతో సాయంత్రం ఎన్.టి.ఆర్. వైద్యాలయనికి వెళ్లి పరామర్శించారు. బాధితుని సమస్యపై తక్షణ చర్యలు తీసుకొని ఇళ్లు కాలిపోయిన నష్టపరిహారం ఎనిమిది వేల రూపాయలు చెక్కును ఆయనకు అందజేసారు. మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నకు వచ్చి అస్వస్తతకు గురయిన సంఘటనపై విచారణ చేయగా ప్రాథమిక విచారణ నివేదిక ప్రకారం కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలో ఎటువంటి ద్రావణం త్రాగలేదని, బయట త్రాగి వచ్చినట్లుగా తెలియవచ్చింది. అనిమిరెడ్డి రమణ ఒంటరిగా ఉంటున్నారని, కుటుంబసభ్యులు ఎవరూ లేరని, తీవ్ర మానసిన వత్తిడిలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇంటి సమస్యకు సంబంధించి తహశీల్దారు నివేదిక సమర్పిస్తూ ఇళ్లు కాలిపోయిన విషయమై తహశీల్దారు కార్యాలయంలో గతంలో అర్జీ అందజేయడం జరిగిందని, నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని, సహజ విపత్తుల పరిహార హెడ్ ఆఫ్ అక్కౌంటు లేనందున బిల్లు ట్రెజరీకి సమర్పించలేదని తెలిపారు. హెడ్ ఆఫ్ అక్కౌంటు మేపింగు అయిన పిమ్మట తదుపరిచర్యలు తీసుకోబడుతుందని అనిమిరెడ్డి రమణ గారికి తెలియజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలి

- నూరు శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలి
- 10వ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి, డిసెంబర్, 30, ప్రభాతవార్త**

అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, లక్ష్యాలను పూర్తిచేయని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధ మరియు సంక్షేమ శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన వివరాలు అధికారులు జిల్లా కలెక్టరు కు వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు యిబ్బందులు కలుగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం సేకరణలో రైతులనుండి ఎటువంటి పిర్యాదు రాకూడదన్నారు. రబీకి సంబంధించి

వివరాలు 8లో..

## ఘాట్ రోడ్డు పనులు జాప్యం పట్ల

# గంటా అసంతృప్తి

### యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం



**విశాఖపట్నం, డిసెంబర్, 30, ప్రభాతవార్త**

అనంత పద్మనాభస్వామి ఘాట్ రోడ్డు నిర్మాణంలో జాప్యం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎం.వి.పి. కాలనీలోని కార్యాలయంలో అనంత పద్మనాభస్వామి దేవస్థానం అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని కాంట్రాక్టర్ ను, అధికారులను హెచ్చరించారు. నెల, రెండు నెలల్లో ఘాట్ రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వాతావరణం

వివరాలు 8లో..

# పి.జి.ఆర్.ఎస్. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, డిసెంబర్, 30, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోరకు వచ్చే అర్జీలు పెండింగు లేకుండా సకాలంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో 206 అర్జీలు రాగా అందులో రెవిన్యూశాఖకు సంబంధించి 135, పంచాయతీరాజ్ 14, పోలీసుశాఖకు సంబంధించి 12, సర్వేశాఖకు సంబంధించి 7,

వివరాలు 8లో..

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవ్వకుండా
# కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే..

విశాఖపట్నం, డిసెంబర్, 30, ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. పెదవాల్తేరు 20వ వార్డు గాంధీ సెంటర్ గ్రౌండ్ వద్ద 17,18,19, 20, 21, 22 వార్డులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టినటువంటి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వ అధికారులు మధ్య సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ ఆఫీసు నిర్మాణం చెప్పాలంటే ప్రభుత్వ భూములు దొరకలేని పరిస్థితి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో ప్రభుత్వ భూములు చాలావరకు అన్యాక్రాంతమయ్యాయని వివరించారు. అటువంటి భూములకు చక్కని వేదిక ఈ రెవెన్యూ సదస్సులన్నారు. తూర్పు నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ అవ్వడంలేదని ప్రభుత్వ అధికారులు ఆ సర్వే నెంబర్లను సరి చేయాలని, ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ జరిగేటట్లు చూడాలని ఆదేశాలు జారీ చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రన్న పట్టా భూములకు రిజిస్ట్రేషన్లు జరిగే దిశగా త్వరలో కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోడి వెంకట పట్టాభిరాం, వార్డు కార్పొరేటర్లు మూర్తి యాదవ్, గోలగాని మంగవేణి, నొల్లి నూకరత్నం, కూటమి నాయకులు బైరెడ్డి పోతన్న రెడ్డి,తెడ్డు రాజు, పీతల అవినాష్, కశ్యప్ శంకర్, బొట్టా వెంకట రమణ, ఈస్ట్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మురళి మోహన్ రాజు , భోగిల శ్రీనివాస్ పట్నాయక్, మరియు ప్రభుత్వ అధికారులు మట్టి రమేష్, డి. టి. శ్రీనాథ్ గారు, ఆర్. ఐ ప్రేమలత, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు .వినతులు రూపంలో అధికారులకు 1057 అర్జీలు ఇచ్చారు.

# విశాఖ సెంట్రల్ జైల్లో అసలేం జరిగింది?

1150 మంది గంజాయి స్మగ్లర్లు, 80 నుంచి 90 మంది రౌడీ షీటర్లు ఉన్నారు.

ఇక ఖైదీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు సరిపడిన సిబ్బంది లేకపోవడం గమనార్హం. ఖైదీలకు మెడిసిన్ అందించేందుకు అవసరమైన ఎంపిక్ బూత్ కూడా లేకపోవడం శోచనీయం. తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్.డి.జి.కి దృష్టికి తీసుకువెళ్లానని మహేష్ బాబు వెల్లడించారు.

**పద్ధతి ప్రకారం షిఫ్ట్ లకు ఆదేశం**

విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్న సిబ్బంది రోజుకు ఆరు గంటలు మాత్రమే పని చేసేవారు. ప్రభుత్వ ఉద్యోగి కనీసం రోజుకు ఎనిమిది గంటలు పని చేయాలి. గతంలో ఉన్న మూడు షిఫ్ట్ లను రెండు షిఫ్ట్ లకు కుదించామని ఇందులో కూడా సిబ్బంది తగిన విశ్రాంతి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మహేష్ బాబు వివరించారు.

**తనిఖీలు కట్టుదిట్టం... ఇదే ఆందోళనకు కారణం**

విశాఖ సెంట్రల్ జైల్లో కొంతమంది సిబ్బంది క్యారేజీలలో ఆహారంతో పాటు, గంజాయి ప్రత్యేకమైన సెల్ ఫోన్లు తీసుకువెళ్లి ఖైదీలకు అందించే వారిని తాను వచ్చిన తర్వాత దీనిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకున్నానని సూపరింటెండెంట్ మహేష్ బాబు వివరించారు. అంతేకాకుండా జైల్లో తనిఖీలు ముమ్మరం చేశామని గతంలో 20 నుంచి 22 మంది సిబ్బంది తో తనిఖీలు జరిగామని, తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత తనతో పాటు 50 మంది సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కొంతమంది సిబ్బందికి ఇది మింగుడు పడలేదని అన్నారు తమను తనిఖీలు చేయడం తనిఖీలు పేరుతో వేధిస్తున్నారంటూ కొంతమంది సిబ్బంది ఆరోపించడంలో ఏమాత్రం వాస్తవం లేదని, నాలుగు గోడల మధ్య ఈ తనిఖీ జరుగుతోందని సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. ఇందులో ఒక ఉద్యోగి ఉన్నతాధికారులపై దురుసుగా మాట్లాడాడని అందుకే ఆ ఉద్యోగిని సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చెప్పారు .పెన్షన్ బ్లాక్ లో సెర్చ్ చేసే సమయంలో అనేక విషయాలు వెలుగు చూసాయని చెప్పారు. ఉద్యోగిని సస్పెండ్ చేయడం, తనిఖీలు కట్టుదిట్టం చేయడాన్ని కొంతమంది సిబ్బంది వ్యతిరేకించి తన ముందు అర్ధ నగ్నంగా నిలబడ్డారని చెప్పారు. ఉద్యోగిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని అంతతో పాటు మరికొన్ని డిమాండ్లతో సిబ్బంది ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయి దాటడంతో విషయాన్ని డీఐజీ దృష్టికి తీసుకువెళ్లానని ఆయన సకాలంలో అర్ధరాత్రి విశాఖకు వచ్చి విషయం పూర్తిగా తెలుసుకొని 37 మందిని ఇక్కడి నుంచి బదిలీ చేశారని మహేష్ బాబు పేర్కొన్నారు. జైళ్ల శాఖ నిబంధన ప్రకారం తను నడుచుకుంటున్నాను తప్ప, సిబ్బందిని వేధించాలన్న ఉద్దేశం తనకు లేదని చెప్పారు.

# అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలి

ఇ పంట నమోదు సక్రమంగా చేయాలని, ప్రతి రైతువివరాలు నమోదుచేయాలని తెలిపారు. ప్రతి రైతు చేత క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని, పంట నష్టపోయినపుడు రైతుకు పరిహారం అందకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పామాయిలు, పట్టు సాగును ప్రోత్సహించాలని తెలిపారు. మన జిల్లాలో పట్టు తలసరి దిగుబడి ఎక్కువగా వస్తుందని, కావున లాభదాయకమైన పంటను సాగుచేసేవిధంగా ప్రోత్సహించాలని, అవసరమైన రైతులకు షెడ్లులు మంజూరుచేయాలని తెలిపారు. మామిడి పంటకు సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ ను చాలా తక్కువ మంది రైతులు వినియోగించుకొన్నారని, రైతులందరి చేత క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. కె.కోటపాడును పండ్ల, కూరగాయల క్లస్టరుగాను, దేవరాపల్లి ని మాంస ఉత్పత్తుల (కోళ్లు,గొర్రెలు,మేకలు) క్లస్టరుగాను అభివృద్ధి చేయుటకు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో రైతులకు కావలసిన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, వ్యవసాయశాఖకు కేటాయించిన ఎరువులను రైతులకు సక్రమంగా విక్రయించాలని, సబ్సిడీపై అంజేసిన ఎరువులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి పశుగణన సక్రమంగా పూర్తిచేయాలని తెలిపారు. పశుగణన ఆధారంగానే భవిష్యత్తులో శాఖకు సంబంధించిన పలు పథకాలు రూపొందించబడతాయని తెలిపారు. సంక్షేమ శాఖలకు సంబంధించి రేషు పంపిణీ చేపడుతున్న పెన్షన్లు నూతనంగా పంపిణీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ప్రతి ఇంటి గడపకు వెళ్లి సిబ్బంది పెన్షన్లు అందించాలని ఆదేశించారు. పెన్షన్లు ఇంటికి వెళ్లి అందించుటలో నిర్లక్ష్యం వహించినా, పెన్షనర్లకు ఇవ్వవలసిన డబ్బులు వసూలుచేసినా తీవ్రచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పెన్షన్లు పంపిణీ పిదప మిగిలిన డబ్బులను వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు. పదవతరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. వెనుకబడిన తరగతులు, సాంఘికసంక్షేమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహించాలని తెలిపారు. హాస్టలు అధికారులు విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసి చక్కగా చదివించాలని తెలిపారు. పాఠశాలలలో సబ్జెక్టుల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రోత్సాహాన్నందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (సి.పి.ఓ.) జి.రామారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు కె. శచీదేవి, ఎ.పి.మార్క్ ఫెడ్ జిల్లా మేనేజరు కె. అరుణ, జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డా.బి. రామమోహనరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. రాజేశ్వరి ఇతర అధికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు

# ఘాట్ రోడ్డు పనులు జాప్యం పట్ల గంటా అసంతృప్తి

అనుకూలించని కారణంగా ఘాట్ రోడ్డు బీటీ నిర్మాణం ఆలస్యమైందన్న కాంట్రాక్టర్ ఇచ్చిన వివరణకు ఎమ్మెల్యే సంతృప్తి చెందలేదు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఘాట్ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టాలన్నారు. పనుల ప్రగతి తెలుసుకోవడానికి అలయానికి వస్తానని చెప్పారు. కళశ ప్రతిష్ట పనుల గురించి కూడా ఆరా తీశారు. అనంత పద్మనాభస్వామి దేవస్థానం ఈఓ నానాజీ, పీఆర్ డి.ఈ రామ్మూర్తి, దేవాదాయ శాఖ ఏఈ గణేష్ పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలి

మునిసిపల్ 6, సివిల్ సప్లయి 4, ఇతర శాఖలకు 28 చొప్పున వచ్చాయి. అధికారులు వారి శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీల సత్వర పరిష్కారానికి సిబ్బందితో రోజువారీ సమీక్ష నిర్వహించాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా, పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చెస్ శిక్షణ శిబిరం ముగింపు

జగదాంబ, డిసెంబర్, 30, ప్రభాతవార్త




విశాఖ లో మొట్టమొదట సారి అంతర్జాతీయ ప్రమాణ స్థాయి గల చదరంగ శిక్షణ వింటర్ చెస్ క్యాంపు కు వేదికగా ఎస్సెంట్ జూనియర్ కాలేజీ , ఆశీలమెట్ట .అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన యువకులైన రవి, అఖిల్, రుత్విక్లను సర్వాణి (ప్రిన్సిపాల్ ) స్కూల్ అఫ్ వండర్ కిడ్స్ , ఎస్సెంట్ క్లాస్సెస్ ఎం.డి డాక్టర్ పట్నాయక్, చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ సిద్ధార్థ్ ప్లాస్టిక్ సర్జన్లతో పాటు కోచ్లు, తల్లిదండ్రులు సత్కరించారు. సింగపూర్ యొక్క ప్రఖ్యాత చెస్ అకాడమీ ప్రధాన శిక్షకుడు, వైజాగ్ చైల్డ్ ప్రాడిజీ, 26 సంవత్సరాల అంతర్జాతీయ స్థాయి అనుభవం కలిగిన ఫిడే ట్రైనర్ కేశవానంద 50 గంటల పాటు అసెంట్ వింటర్ చెస్ శిబిరంలో 4 రోజుల ఇంటెన్సివ్ శిక్షణ అందించారు, అందులో 53 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు, వారు ప్రొఫెషనల్ చెస్ ఆటగాళ్ళు. 6సంవత్సరాలు పిల్లల నుండి 60 సంవత్సరాలు పెద్దలు వరకు ఈ చెస్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ నెల 26 ఉదయం నుండి 29వ తేదీ రాత్రి వరకు శిక్షణ ఇచ్చారు . కేశవానంద కృష్ణ చిత్రాడ 1989 లో వైజాగ్ నుండి మొదటి అండర్-14 జాతీయ ఛాంపియన్ , మరియు అనేక చెస్ టోర్నమెంట్లో ప్రథమ స్థానం సొంతం చేసుకున్నారు. వారందరూ ఈ శిబిరంలో చెస్ నైపుణ్య అవసరాలు, మిడిల్ గేమ్ వ్యూహాలు, ఎండ్ గేమ్ థియరీ, కాంబినేషన్లు, విజువలైజేషన్తో లోతైన విశ్లేషణ, మరియు గొప్ప ఉత్సాహంతో ప్రామాణిక ఓపెనింగ్స్ నేర్చుకున్నారు. ఈ శిబిరంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి డాక్టర్ ఉమధర్ పట్నాయక్ ఎండి ఆఫ్ అసెంట్ క్లాసెస్, మల్లా సర్వాని ప్రిన్సిపల్ స్కూల్ ఆఫ్ వండర్కిడ్స్, డాక్టర్ శ్రీ హర్ష, డెర్మటాలజిస్ట్ మరియు డాక్టర్ సిద్ధార్థ్ ప్లాస్టిక్ సర్జన్ అవార్డులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఈవో రాజు చిత్రాడ, విజయలక్ష్మి పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్సెంట్ క్లాస్సెస్ స్పాన్సర్ కాగా, కాండిడ్స్ కానీట్స్ చెస్ అకాడమీ ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ను నిర్వహించింది.

# ఫన్ అండ్ థ్రిల్

- పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్
- పోర్టు స్టేడియం వేదికగా ఎన్నో రకాల ఫన్, అడ్వెంచర్ గేమ్స్
- రాష్ట్రంలోనే అతి పెద్ద స్నో వరల్డ్
- వాటర్ పార్కో విభిన్నమైన స్లైడింగ్స్
- క్రీడలకు ప్రాముఖ్యత
- మంచును తలపిస్తున్న స్నో వరల్డ్

విశాఖపట్నం/ సీతంపేట, డిసెంబర్, 30, ప్రభాతవార్త




హిమపాతంలో కేరింతలు కొట్టాలంటే సిమ్లా వెళ్లనక్కర్లేదు. ఫన్ అండ్ థ్రిల్లింగ్తో పాటు క్రీడలకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చేలా క్రికెట్, బాక్సు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్బాల్, టేబుల్ టెన్నిస్, చెస్, త్రో బాల్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖో, కరాటే, టైక్వాండో ఆడేందుకు పోర్టు స్టేడియంలో అన్ని సదుపాయాలు కల్పిం చారు. అధునాతన జిమ్ ఏర్పాటు చేయడమే కాక, పిల్లలకు చిన వయస్సు నుంచే క్రీడల్లో రాణించేలా నిపుణుల చేత శిక్షణ ఇస్తున్నారు. మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, ఒకేసారి 160 మంది కూర్చునే విధం గా ఏసీ రెస్టారెంట్ అందుబాటులో ఉన్నాయి. 1,500 సిటింగ్తో కళా వాణి ఆడిటోరియాన్ని ఆధునికీకరించారు.. నగరంలోని పోర్టు స్టేడియంకు వెళితే చాలు. రాష్ట్రంలో మొదటిసారి సుమారు 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అతి పెద్ద స్నో వరల్డ్ విశేషంగా ఆకట్టుకుంటోంది. 30 వేల చదరపు అడుగుల విస్తీరణంలో విభిన్నమైన స్లైడ్స్తో వాటర్ పార్క్ అలరిస్తోంది. 15వేల అడుగుల విస్తీ ర్ణంలో ఫన్ జోన్ ప్రత్యేక ఆకర్షణ. ఉదయం నుంచి రాత్రి వరకు పిల్లలు, పెద్దలు అన్ని వయసుల వారు ఇక్కడ ఉన్న గేమ్స్ తో ఫన్, థ్రిల్లింగ్ పొందడం ఖాయం. అలాగే విశాలమైన రెస్టారెంట్ ఫుడ్జోన్, అత్యాధునిక జిమ్ అందుబాటులో ఉంది. నేటి తరం యూత్ కోరుకునే ఫన్, థ్రిల్లింగ్ అండ్ అడ్వెంచర్, ఎమ్యూజ్మెంట్ను అందుబాటులోకి తెచ్చి, ఏడాది కాలంలోనే విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ విశేష గుర్తింపు పొం దింది. పర్యాటక రంగం అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 'యునిక్ టూరిజం ప్రాజెక్టు' గా విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ గుర్తించింది. ఇటీవల సీఎం చంద్రబాబు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా విశ్వనాథ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బొడ్డేటి కాశీవిశ్వనాథం ఈ అవార్డు అందుకోవడం విశేషం ఒకేచోట 19 రకాల ఫన్ గేమ్స్ రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ 10 రకాల ఫన్ గేమ్స్ ఒకే చోట అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో అతిపెద్ద స్నో వరల్డ్, వాటర్ పార్క్, గో కార్టింగ్. అతిపెద్ద ఫన్ జోన్ ట్రాప్లిన్ పార్కు, అధునాతన స్విమ్మింగ్ పూల్, 12డీ థియేటర్, లేజర్ వార్స్, 360 డిగ్రీస్ సైక్లింగ్, బంగీ జంప్, రాకెట్ ఎజెక్టర్, కిడ్స్ ఫొటో స్టూడియో, సాఫ్ట్ ప్లే ఏరియా, డాషింగ్ కార్స్, ఆర్కేడ్ గేమ్స్, లైవ్ యాక్షన్ క్రికెట్ ఇలా ఎన్నో రకాల గేమ్స్ అన్నీ ఒకేచోట కొలువుదీరాయి.

**టూరిజంకు పరిశ్రమ హెూదా ఇవ్వాలి**

లీజుకు తీసుకున్న ఏడాదికాలంలో నగరంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పోర్టు స్టేడియాన్ని తీర్చిదిద్దాం. రాష్ట్రంలోనే అతిపెద్ద స్నో వరల్డ్, వాటర్ పార్క్, 19 రకాల ఫన్ అండ్ థ్రిల్లిం గ్ అడ్వెంచర్ గేమ్స్ ఒకచోట ఏసీ రూఫ్ కింద ఏర్పాటు చేశాం. ఒక పక్క క్రీడలు, మరో వైపు ఫన్ గేమ్స్ అందుబాటులోకి తీసు కొచ్చి 225 మందికి ఉపాధి కల్పించాం. ప్రభుత్వం టూరిజంకు పరిశ్రమ హెూదా కల్పిస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం భారతదేశంలోనే మొదటి సారిగా మీనియేచర్ పార్కును త్వరలో అందుబాటులోకి తెస్తాం.

**- బొడ్డేటి కాశీ విశ్వనాథం, చైర్మన్, విశ్వనాథ గ్రూప్ ఆఫ్ కంపెనీస్**





# పదవీ విరమణ ఉపాధ్యాయుడుకు సన్మానం




ఆనందపురం, డిసెంబర్, 30, ప్రభాతవార్త

మండలంలోని వెళ్ళంకి ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేసిన హెచ్ఎం వెంకటేశ్వర్లను సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు కృషి వలన పాఠశాలలో ఫలితాలు ఎంతో మెరుగయ్యాయని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి మెమెంట్ తో సత్కరించారు. ఈకార్యక్రమంలో రోమర్ మాస్టర్, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, లక్ష్మణరావు, గోలగాని గోవింద్, ప్రసాద్ పట్నాయక్, చెన్నా రాజు, తాటిశెట్టి రమేష్, తాటిశెట్టి సూరిబాబు, గుడ్ల రామారావు, కొర్రాయి సాయి పాల్గొన్నారు.

# శీతాకాలంలో ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

**డాక్టర్ శ్రీధర్ శ్రీనివాసన్**

ఆరిలోవ, డిసెంబర్, 30, ప్రభాతవార్త



శీతాకాలంలో కాళ్లు, చేతులు నొప్పులు అదేవిధంగా కాలు వేలు వంకర్లు పోవడం జరుగుతాయని, అలాంటప్పుడు ఎంత చల్లగా ఉన్నా చిన్నపాటి వ్యాయామం, యోగ తో పాటు కాసేపు నడవాలని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ %డ% డయాబెటియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ శ్రీనివాసన్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలిలో బ్యాక్టీరియా పెరుగుదల ఎక్కువగా ఉంటుందని, తినే ఆహారం వల్ల శరీరం మార్పులకి గురవుతుందన్నారు. మధుమేహం ఉన్నవారైతే చలి వల్ల పంటి నొప్పులు, ఒళ్ళు నొప్పులు ఎక్కువగా ఉంటాయని సాధారణంగా ఆటో ఇమ్యూన్ డిజార్డర్ వల్ల ఆర్థరైటిస్ సమస్య వస్తుందని తెలిపారు. ఈ కాలం లో ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, చింతపండుతో చేసిన పుల్లని పదార్థాలు ఎక్కువగా తినకూడదన్నారు. చలి ఎంత ఇబ్బంది పెడుతున్నా ఉదయాన్నే కాసేపు వ్యాయామం అవసరమని, అలాగని మోకాలు నొప్పులు, నడుము నొప్పి ఉన్నవారు వ్యాయామం ఎక్కువ చేయకూడదని, దానివల్ల కండరాలు పట్టేసి అవకాశం ఉంటుందన్నారు. కీళ్లవాతం, ఆస్మా ఉన్నవాళ్లు తప్పనిసరిగా మందులు వాడాలని తెలిపారు. ఈ కాలంలో తప్పనిసరిగా వాకింగ్, జాకింగ్ లాంటివి చేస్తే రక్త సరఫరా సజావుగా సాగి జబ్బులు నొప్పులు రావని తెలిపారు. నొప్పులు ఎక్కువగా ఉన్నవారు కొబ్బరి నూనె కొద్దిగా వేడిచేసి నొప్పి ఉన్న ప్రదేశంలో మర్దనా చేసుకుని గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే ఉపశమనం కలుగుతుందని తెలిపారు.

# గందవరం గ్రామ భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి.

పద్మనాభం, డిసెంబర్, 30, ప్రభాతవార్త



మండలంలో గందవరం గ్రామంలో త్వరలో జరగనున్న భూముల రీసర్వేకు గ్రామ రైతులు సహకరించాలని మండల తహశీల్దారు కె.ఆనందరావు కోరారు. ఈ రీసర్వే కార్యక్రమానికి మద్దతుగా గ్రామంలలో అవగాహ ర్యాలీ, మానవహారం గ్రామ ప్రజలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన భూముల రీసర్వేలా కాకుండా ఎటువంటి తప్పులు జరగకుండా రీసర్వే పకడ్బందీగా జరుగుందని, దీనిని గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమణరాజు,నాయకులు జుత్తాడ గణేష,స్వామినాయుడు ,పాల్గొన్నారు.

# మానవ హక్కుల కౌన్సిల్ విశాఖ జిల్లా కార్యదర్శి గా పాలవలస

ఆనందపురం, డిసెంబర్, 30, ప్రభాతవార్త



అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సమితి జిల్లా కార్యదర్శిగా ఆనందపురం మండలంలోని పాలవలస కు చెందిన పాలవలస రమణ నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక చైర్మన్ బి.అనూషా రాథోడ్ జారీ చేసిన నియామక పత్రాన్ని నేషనల్ వర్కింగ్ చైర్మన్ ఓరగంటి సుబ్బారావు ఆదేశాలతో నేషనల్ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్, భీమిలి మండలం వైస్ యంపిపి బోని బంగారు నాయుడు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు విస్తృత స్వాతంత్రం తో సామాజిక ప్రగతిని ఉత్తమ జీవన ప్రమాణాలు ను పెంపొందించడానికి సంకల్పించాలని అంతే కాకుండా మహిళా హక్కులు ,బాలల హక్కుల కోసం వివిద కార్యక్రమాలు చేపడతానని, అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి ద్వారా మానవ హక్కుల ప్రాదమిక స్వాతంత్రాలకు విశ్వజననీయ గౌరవాన్ని పెంపొందిస్తానని , రాజ్యాంగ హక్కులు అందరికీ అందేలా చూస్తానని చెప్పారు.ఈకార్యక్రమంలో మానవ హక్కుల ఆనందపురం మండలం అద్యుక్షులు నిమ్మల రాజు , మానవ హక్కుల సీనియర్ ఎక్టివిస్ట్ కరుభుక్త అప్పల నారాయణ పాల్గొన్నారు

# ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

ఆనందపురం, డిసెంబర్, 30, ప్రభాతవార్త

డిసెంబర్ నెల సామాజిక భద్రత పింఛన్లను ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఒక రోజు ముందుగానే అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీడీవో డాక్టర్ జానకి చెప్పారు. జనవరి 1 కొత్త సంవత్సర దినోత్సవం కారణంగా ఒక రోజు ముందుగానే సామజిక భద్రత పెన్షన్లను పంపిణి చేయవలసినదిగా ప్రభుత్వం ఆదేశములు జారీ చేసిందని చెప్పారు. ఆనందపురం మండలంలో 8661 మంది పింఛను దారులు ఉన్నారని వారికి రూ. 3,67,88,500/- ల పింఛను సొమ్మును సిబ్బంది పంపిణీ చేయనున్నారని వివరించారు.

# ఐహెచ్ఆర్సీ స్టేట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా పైడిరాజు

విశాఖపట్నం, డిసెంబర్, 30, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా మాదాబత్తుల పైడిరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నగరంలో జరిగిన ఆ కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో ఐహెచ్ఆర్సీ ఏపీ స్టేట్ బోర్డ్ అధ్యక్షులు ఉమ్మిడి.సునీల్ పైడిరాజుకు నియామక పత్రం అందజేశారు. గతంలో పైడిరాజు ఐహెచ్ఆర్సీ ఉత్తరాంధ్ర రీజియన్ బోర్డు పబ్లిక్ విభాగానికి ప్రధాని కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సమర్ధవంతమైన పనితీరుకు గానూ పైడిరాజును ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా నియమించినట్టు ఉమ్మిడి. సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐహెచ్ఆర్సీ ఏపీ స్టేట్ బోర్డ్ ఉపాధ్యక్షులు కె. శివ వరుణ్, కార్యవర్గ సభ్యులు పి. లిఖిత, పి. చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, మోహన్ రాజు పాల్గొన్నారు.

# బంటుబిల్లి వారి కల్లాలులో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

ఆనందపురం, డిసెంబర్, 30, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని బంటుబిల్లి వారి కల్లాలులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. టిడిపి సీనియర్ నాయకుడు బంటుబిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వంద రూపాయలు సభ్యత్వం చెల్లిస్తే ఐదు లక్షల బీమా లభిస్తుందని వివరించడంతో చాలామంది సభ్యత్వ నమోదు ముందుకి వస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటుబిల్లి గోవిందరావు, మీసాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌పై అవగాహనకు
# ప్రభుత్వ పాఠశాలలలో గీతం ప్రాజెక్టు

విశాఖపట్నం, డిసెంబర్, 30, ప్రభాతవార్త



శాస్త్ర విజ్ఞానం పట్ల పాఠశాల స్థాయి విద్యార్థులలో అవగాహన పెంచడంతో పాటు నూతన ఆలోచనలను రేకెత్తించే విధంగా సైన్స్ ప్రయోగాలను ప్రభుత్వ పాఠశాలలో చేసి చూపించడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజి కమ్యూనికేషన్ (ఎన్‌సిఎస్‌టిసి) సహకారంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం "లెట్ అజ్ డు సైన్స్" పేరిట ప్రత్యేక ప్రాజెక్టును అమలు చేస్తోంది. జిల్లా విద్యాశాఖతో కలసి ఆనందపురం, నరవ, చంద్రంపాలెం, చింతల అగ్రహారంలలో గల జిల్లా పరిషత్ పాఠశాలలలో గత వారంరోజులుగా వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్ డాక్టర్ బి.స్పందన తెలిపారు. త్వరలో ఉన్నత పాఠశాలల అధ్యాపకులకు సైన్స్ వర్క్‌షాప్‌లను, పాఠశాలలలో సైన్స్ ఎగ్జిబిషన్‌లు, విద్యార్థులకు నూతన ఆలోచనలపై పోటీలను నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో సహ ఇన్వెస్టిగేటర్‌లుగా ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలలకు చెందిన డాక్టర్ వి.వి.కె.లక్ష్మి, డాక్టర్ కె.నవీన్‌కుమార్, డాక్టర్ కె.ఆదర్శకుమార్, డాక్టర్ పి.కనకరాజు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

**విద్యార్థులలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాల రూపకల్పన :**

ఈ ప్రాజెక్టులో భాగంగా పాఠశాల విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి ప్రాజెక్టు నిపుణులు సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. ఇళ్ళలో ఉపయోగించే మిక్సర్, వాషింగ్ మిషన్, ఫ్యాన్, హీటర్, క్యాలికులేటర్ ఎలా పనిచేస్తాయో వాటి వెనక ఉపయోగించే శాస్త్ర విజ్ఞానం వివరిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. అలాగే నిత్య జీవతంలో రక్తం నమూనాలను పరిశీలించడం, వివిధ రకాల పరీక్షలు, వ్యాధి నిర్ధారణ వంటి అంశాలను తెలియజేస్తున్నారు. వీటితో పాటు సూర్య గ్రహణం, చంద్రగ్రహణం ఏర్పడే విధానం వంటి అంశాలతో పాటు నూతన సంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్‌లు ఎగిరే సాంకేతికత, రోబోలు పనిచేసే తీరు వంటివి పాఠశాలలలో విద్యార్థులకు ఆసక్తికరంగా వివరిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో గీతం ఇంజనీరింగ్, సైన్స్ విభాగాల ప్రొఫెసర్‌లతో పాటు సైన్స్ ఎడ్యుకేటర్‌లను, పిజి విద్యను అభ్యసిస్తున్న గీతం విద్యార్థులను భాగస్వామ్యులను చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1). కంకిపాటి సల్మాన్ రాజు, తండ్రి: యేసయ్య, స్వర్ణ రెసిడెన్సీ, పద్లపూడి, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. (2). కంకిపాటి స్వర్ణ లత, భర్త: సల్మాన్ రాజు, డోర్ నెం. 31 30 151 3, శివాలయం వీధి, సంత మామిడి తోట, పద్లపూడి, కూర్మన్నపాలెం-530046.
డియర్ సార్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం కాకాని నగర్ బ్రాంచ్ నుండి కంకిపాటి సల్మాన్ రాజు మరియు కంకిపాటి స్వర్ణ లత గార్లు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ ఫైనాన్స్ అకౌంట్ నెం. 6085619000072 | 28-07-2017 తేదీన రూ.15,50,000.00/- | రూ. 18,25,769.22/- | 9% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని 22-12-2024 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.18,25,769.22/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సంబంధి సెక్షన్ 13, సబ్ సెక్షన్(8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

విశాఖపట్నం జిల్లా, గాజువాక ఎస్.ఆర్.ఒ, జి.వి.ఎమ్.సి. పరిధి, గాజువాక మండలం, జగ్గరాజుపేట గ్రామం, సర్వే నెం.104/4 & 104/5, ఎల్.పి. నెం: 16/2010 మరియు రివైజ్డ్ ఎల్.పి. నెం.16/2013 ద్వారా వుడా అమోదించబడిన లేఅవుట్, వైష్ణవి గార్డెన్స్, ప్లాట్ నెం.71పి లోని **142.22 చ॥గ॥ లేదా 118.914 చ॥మీ॥ స్థలం. హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.98పి, **దక్షిణం:** ప్లాట్ నెం.71పి, **పడమర:** 40 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.72. **కొలతలు:** తూర్పు వింగ్: 32'0" అ॥ లేదా 09.75 మీ॥, దక్షిణం వింగ్: 40'0" అ॥ లేదా 12.19 మీ॥, పడమర వింగ్: 32'0" అ॥ లేదా 09.75 మీ॥, ఉత్తరం వింగ్: 40'0" అ॥ లేదా 12.19 మీ॥. **టైటిల్ హోల్డర్: కంకిపాటి సల్మాన్ రాజు.**

తేది: 26-12-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ధర్మవరంలో సిపిఎం నేత అప్పలరాజు గృహ నిర్బంధం



నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో ప్రభుత్వం ఏర్పాటు తలపెట్టిన బల్క్ డ్రగ్స్ కొరకు రైతుల భూముల లో చెట్లు, తుప్పలు తొలగించే పనులు ప్రారంభించిన నేపథ్యంలో ముందస్తుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును గృహనిర్బంధంలో ఉంచారు. ఈ పనులు అడ్డుకుంటారని భావించి ఎస్.రాయవరం మండలం ధర్మవరంలో నివసిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును నక్కపల్లి, ఎస్.రాయ వరం పోలీసులు సోమవారం ఉదయం నుండి ఎక్కడకు వెళ్ళనీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీనిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తీవ్రంగా ఖండించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు సాగు భూములకు పరిహారం చెల్లించాలి, నివాసాలు కోల్పోతున్న వారికి, భూములు కోల్పోవడం వలన ఉపాధి కోల్పోతున్న వారు ప్యాకేజీ ఎంత ఇస్తారు, ఎప్పటిలోగా ఇస్తారు స్పష్టత ఇవ్వాలి ఈ సమస్యలు పరిష్కారం చూపకుండా ఎలా పనులు చేపడతారని నిలదీశారు. ఈవిధంగా గృహ నిర్బంధాలు ద్వారాను పోలీసులను మోహరించి రైతులను, పోలీసులను మోహరించి ఎంత కాలం పనులు చేపడతారు వెంటనే నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయాలి, ప్రజలు ఆరోగ్యాలు, ప్రాణాలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయవద్దని తెలిపారు. ఎంత నిర్బంధించినా నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు.

## వలస ప్రాంతాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు..

నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన కొంతమంది మత్స్యకారులు విశాఖపట్నంతో పాటు పలు ప్రాంతాల్లో వలస వెళ్లి జీవిస్తున్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఆ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మద్దు నూకరాజు సారధ్యంలో టిడిపి సభ్యత్వా కార్యక్రమాన్ని విశాఖపట్నం జాలరి పేటలో నిర్వహించారు. వలస కార్మికుల నుంచి విశేష స్పందన లభించింది.

## గరుడ వాహనంపై గోకులనందనుడు



నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం వారం గరుడ వాహనంపై శ్రీవారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది.ముందుగా ఆలయంలో ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భాగవతం సాయి గోపాలా చార్యులు నిత్య హెూమాలు నిర్వహించారు. పుణ్యకోటి వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామి వారిని పల్లకిలో గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధులలో తిరువీధి సేవను నిర్వహించారు. తదుపరి గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పవన్ కుమార్, జ్ఞాన ప్రమోద్, సింగరాచార్యులు, తాతాజీ కృష్ణ ప్రసాద్,సిద్ధాబత్తుల కృష్ణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కు పంపిణీ

నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలో హెూంమంత్రి వంగలపూడి అనిత వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పెద్దతీనార్ల, దొండవ్వాక రాజయ్యపేట పంచాయతీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బోయపాడు గ్రామానికి చెందిన పీఎం జెజెబి వై పథకం బొంది ధనలక్ష్మి మరణించడంతో భర్త బొంది దారలుకి మంత్రి అనిత చేతుల మీదుగా రెండు లక్షల చెక్కు అందజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, ఏ పి యం శ్రీనివాస్, ఏపీజీవీబీ మేనేజర్ ఎం.విజయ్ తేజ, సీసీలు రాజు, సన్యాసిరావు, అప్పారావు, కోరి, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు డిసిఇబి మెటీరియల్ ఉచిత పంపిణీ





నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు పదవ తరగతి విద్యార్థులకు స్పందన చేయూత ఫౌండేషన్ వారు విద్యార్థులకు పదవ తరగతి డిసిఈబి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు శ్రీఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ నల్లపరాజు సీతారామరాజు, వెంకటేశ్వర పోలి క్లినిక్ డా.అనిల్ వర్మ, విఆర్ కె రాజు పాల్గొన్నారు. అనిల్ వర్మ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులందరూ ఒత్తిడిని జయించి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అవసరాలు ఉన్న ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా మని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఏపీఐఐసి పనులు..!




నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వివిధ పరిశ్రమల కోసం భూ సేకరణ చేసిన ఆ భూముల్లో ఏపీఐఐసీ పనులు పటిష్టమైన పోలీసు భద్రత నడుమ సోమవారం ప్రారంభించారు. ప్రధానంగా రాజయ్యపేట ప్రాంతంలో ఉన్న కొబ్బరి తోటలను జెసిబి సహకారంతో సరి చేస్తున్నట్లు తెలిసింది.! డ్రగ్స్ పరిశ్రమ నేపథ్యంలో ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం ఏది ఏమైనప్పటికీ ప్రారంభమైన ఈ పనులు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిసింది..!

## సీఎస్గా విజయానంద్ నియామకం పట్ల బీసీల హర్షం

అనకాపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన అధికారికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పదవిలో నియమించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారని ఆంధ్రప్రదేశ్ గవర కార్పొరేషన్, డెవలప్మెంట్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. నూతన సీఎస్గా బీసీ బిడ్డ విజయానంద్ను నియమించినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు అండగా నిలిచి, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం, ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని అన్నారు. బీసీల పట్ల సంపూర్ణ విశ్వాసంతో 8 మందికి మంత్రి పదవులను కేటాయించడంతో పాటు, బీసీ బిడ్డకు కీలకమైన ముఖ్య కార్యదర్శి పదవీ బాధ్యతలు అప్పగించి, రాష్ట్రంలో బీసీ జాతులందరిలో ఒక నమ్మకాన్ని, నూతన ఉత్తేజాన్ని, ఆశలను చిగురింపజేసిన సీఎం చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సముచిత గౌరవం లభిస్తోందని, బీసీ సీనియర్ నేత చింతకాలయ అయ్యన్న పాత్రుడికి శాసన సభ స్పీకర్గా, కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు. ప్రస్తుత తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బీసీ నేత పల్లా శ్రీనివాస్, రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, టీటీడీ చైర్మన్ శ్యామలరావు కూడా బీసీలు కావడం తమకెంతో గర్వకారణమన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను ఖాతరు చేయలేదని, బలహీన వర్గాల పట్ల నిర్దయగా వ్యవహరించారని విమర్శించారు.

## నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం సమంజసం కాదు..



నర్సీపట్నం, డిసెంబర్ 30,ప్రభాతవార్త

దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 1వ తేదీ వరకు సంతాప దినాలు ప్రకటించిన నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం సమంజసం కాదని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మన్మోహన్ సింగ్ అకాల మరణం దురదృష్టకరమన్నారు. ఈ నేపథ్యంలో జనవరి 1న తనను వ్యక్తిగతంగా ఎవరు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపవద్దు అని కోరారు.

## ఎస్సీ కులగణనను రెవెన్యూ అధికారులు తప్పుడుగా నమోదు చేశారు



అనకాపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీల జనాభా వివరాలపై ప్రభుత్వం సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎస్సీల యొక్క కులగణన వివరాలు రెవిన్యూ అధికారులు తప్పుడుగా నమోదు చేసి చూపిస్తున్నారని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు బోని గణేష్ సోమవారం సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో విచ్చలవిడిగా క్రైస్తవ మతం తీసుకొని మతాచారాలు పాటిస్తూ అనుమతులు లేకుండా చర్చలను నిర్మించి, ఇంటి వద్దనే క్రైస్తవ మత ప్రార్థనలు జరుపుకుంటూ, కార్యక్రమాలు చేపడుతూ, క్రైస్తవులుగా చలామణి అవుతున్న వారు నేడు హిందువులుగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలుపొంది నిజమైన దళిత హక్కులను కాజేస్తున్నారని అన్నారు. దీనికి మూలం మండల రెవెన్యూ వ్యవస్థలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వి ఆర్ ఓ, ఆర్ఐలు నేడు కనీసం ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేసేటప్పుడు దర్యాప్తు చేయకుండా మంజూరు చేస్తున్నారని వీరిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు, ఇప్పటికైనా రాజ్యాంగాన్ని గౌరవించి ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులకు విలువనిచ్చి హిందువులుగా బౌద్ధులుగా జీవించున్న ఎస్సీలకు మాత్రమే రిజర్వేషన్ హక్కులు కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైలపల్లి పోతురాజు, కార్యదర్శి బోని రాంబాబు, ఉపాధ్యక్షులు తట్టా రాజు, బండి అప్పారావు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి..

కశింకోట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జన్మదిన వారోత్సవాలలో భాగంగా మండలంలోని నరసింగబిల్లి, కన్నూరుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మ్యాప్ పాయింట్ బుక్స్, జామెంట్రీ బుక్స్, ప్లాంక్స్ లను బీజేపి జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర రావు, అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆళ్ళ రామచంద్ర రావులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను ఎందరో మహానుభవులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని దేశ విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులను ఆకాంక్షించారు. కార్యక్రమం లో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి,కుంద్రాపు రామునాయుడు, కాయల మురళీధర్, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, నిమ్మదల సన్యాసినాయుడు, కర్రి సత్యనారాయణ, గొంతిన చిరంజీవి,ఎన్టీఆర్ హాస్పటల్ కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, కలిగట్ల సింహాద్రి, ఎంపీటీసీలు షేక్ దర్గా, మాజీ ఎంపీటీసీలు మజ్జి కుమార్,నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరు అప్పలనాయుడు, కూటమి నాయకులు బుదిరెడ్డి గంగయ్య, ఎలమంచిలి వెంకట్రావు, మజ్జి ప్రకాష్, బుద్ధా శ్రీను, మజ్జి కన్నబాబు, మజ్జి బాబ్జి, జెర్రిపోతుల నూకునాయుడు,గొంతిని గంగాధర్, ఆంద్రా ప్రసాద్, దాడి నాగరాజు, మళ్ళ సూర్యరావు, బద్ధపు గోపి, మందపల్లి చిరంజీవి, కోటారీ సంతోష్, నరసింహనాయుడు, సిదిరెడ్డి సూర్య నారాయణ, కర్రీ గోవింద, బలిజి ముసిలి నాయుడు, కలగ గోవింద, గొంతిని ఈశ్వరరావు, సూర్య నారాయణ, చిరంజీవి, రామారావు, సూర్యారావు, శ్రీనివాసరావు రమణ, రమేష్, కన్నయ్య, సంతోష్, దొడ్డి నాగేశ్వరరావు, బుసానం, దినేష్, అప్పారావు, చిట్టిబాబు, గిరిబాబు, మణికంఠ, సంజీవి, వీర మహిళలు లక్ష్మి, ఆశాలక్ష్మి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్కు ఎలమంచిలి మండలం నుండి ప్రాజెక్టు ఎంపిక..

ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ బోదుపు గోవింద్ ప్రారంభించారు మండలం లోని ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించు చున్న 11 ఉన్నత పాఠశాలల నుండి మూడు విభాగములుగా క్రింది విద్యార్థులు వ్యక్తిగత, విద్యార్థుల బృందం, ఉపాధ్యాయ విభాగములు 18 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇటువంటి సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శన ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి వచ్చినని ఎంపీపీ బోదుపు గోవిందు తెలియ జేశారు. విద్యార్థుల గ్రూపు విభాగం నుండి ఆటోమేటిక్ స్పీడ్ కంట్రోల్ ఏటికొప్పాక, హైడ్రో ఎలక్ట్రిసిటీ ఎలమంచిలి బాలికోనత పాఠశాల, విద్యార్థి వ్యక్తిగత విభాగంలో రైజింగ్ బ్రిడ్జి కొత్తపేట, ఉపాధ్యాయ విభాగంలో పురుషోత్తం ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ గోవింద నాగేశ్వరరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శివన్నారాయణ, మండల విద్యాశాఖ అధికారి పి అరుణ్కుమార్, మండల విద్యాశాఖ అధికారివై.మీనాక్షి ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ఆత్మహత్యకు పాల్పడిన బాధితుడ్ని పరామర్శించిన సీపీఎం నాయకులు



అనకాపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్లో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన రమణను సీపీఎం నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. లోకనాథం మాట్లాడుతూ మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన రైతు అనిమిరెడ్డి రమణ తన ఇల్లుతో పాటు భూ రికార్డులు, ఇతర కాగితాలు కాలిపోవడంతో రేకుల షెడ్ వేసుకొని ఆ గ్రామంలో నివాసం వుంటున్నారని, ఆ షెడ్ కి కరెంట్ మీటరు ఇవ్వాలని, భూ రికార్డులు, రేషన్ కార్డు, ఇతర కాగితాలు ఇవ్వాలని సంవత్సర కాలం నుండి జిల్లా కలెక్టర్, స్థానిక రెవెన్యు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఆయన సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వచ్చి పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని, దీనితో బాధితుని బంధువులు అనకాపల్లి ఎన్టిఆర్ ఆసుపత్రికి తరలించారని అన్నారు. ప్రభుత్వాధికారులు సకాలంలో స్పందించకపోవడంతో రమణ ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇప్పటికైనా రెవెన్యు అధికారులు స్పందించి బాధిత రైతు అనిమిరెడ్డి రమణకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంవత్సరం నుండి తిరుగుతున్నా జిల్లా అధికారులు సకాలంలో ఆయన సమస్యను పరిష్కారం కాకపోవడంతో ప్రాణం మీద విరక్తిపుట్టి ఆత్మహత్యకు పాల్పడ్డారని, బాధిత రమణకు ఏదైనా జరిగితే దానికి జిల్లా అధికారులు, ప్రభుత్వంమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి. కోటేశ్వరరావు, ఆర్ శంకరరావు, గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీస్ ఆంక్షలు..

ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



పట్టణంలోని సోమవారం సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ ధనుంజయ రావు పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాటాడుతూ కొత్త ఏడాది 2025కు గ్రాండ్ వెల్కమ్ చెప్పడానికి పట్టణ ప్రజలు సర్దుల్లో ప్రజలు ఆనందోత్సవాల మధ్య న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవడానికి యువత సిద్ధమవుతుంది. ఈ సమయంలో సర్కిల్ పరిధిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు. మైనర్కు వాహనాలు ఇవ్వరాదని, డీజేలకు అనుమతి లేదని, పరిమితిలో బడి న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. జూదాలు ఆడటం అశ్లీల నృత్యాలు, డీజేలు పెట్టడం చేయరాదని సాంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సావిత్రి, రూరల్ ఎస్సై ఉపేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, మునగపాక ఎస్సై ప్రసాదరావు పాల్గొన్నారు.

## పూర్వ మిత్రుల అపూర్వ కలయిక

చోడవరం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



సుమారు 42 సంవత్సరాల తర్వాత పూర్వ మిత్రులంతా ఒక వేదికపై కలిసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1981 82 సంవత్సరంలో చోడవరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కే కోటపాడు మండలం చౌదువాడ రిసార్ట్సో కలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు కూడా వీరిలో ఒకరు కావడంతో ఆయన కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని అలనాటి విశేషాలు తోటి మిత్రులతో పంచుకున్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ వీరంతా వారి కష్టసుఖాలు కుటుంబ సమస్యలు ఆర్థిక సమస్యలు వంటి పలు విషయాల మీద చర్చించుకున్నారు. ఎవరు ఏం చేస్తున్నారు ఎక్కడున్నారు ప్రస్తుత పరిస్థితి పిల్లల పరిస్థితి వంటి అనే విషయాలపై చర్చించుకున్నారు. ఎన్ని సంవత్స రాల తర్వాత అందరూ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే రాజు అభిప్రాయపడుతూ కలుసుకోవడం ద్వారా మిత్ర బంధం బలపడడం తోపాటు ఒకరి గురించి మరొకరు తెలుసుకుని అవకాశం ఉంటుందని చెప్పారు. మిత్రులు ఎవరికైనా ఏ అవసరం ఉన్నా తన వద్దకు రావచ్చుని చెప్పారు. ఈ సందర్భంగా పూర్వ మిత్రులంతా ఎమ్మెల్యేను సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా ఉత్సాహంగా గడిపారు.




## ఆకట్టుకున్న విద్య వైజ్ఞానిక ప్రదర్శన

చోడవరం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండల విద్యాశాఖ తరపున మండల విద్యాశాఖాధికారులు తిరుపతి రావు, సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈప్రదర్శనలో మండలం లోగల 14 ఉన్నత పాఠశాల నుంచి 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈప్రదర్శన గణితం, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రం విభాగంలలో ఉపాధ్యాయుడు, విద్యార్థి బృందాల వారీగా నిర్వహించుట జరిగింది. ఈ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా డిగ్రీ కాలేజ్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, విధ్యార్థులు తమకు వచ్చే సందేహాలను ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసు కోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో 14పాఠశాలల నుంచి 87 మంది విద్యార్థులు 54 ప్రాజెక్టులు ఏర్పాటు చేయగా, ఉపాధ్యాయులు 12 ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు,సి.ఆర్.యమ్.టిలు,పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు ఎంపిక.. జట్లకు అభినందనలు..

నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



68వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హాకీ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలుర అండర్ 14 టీంకు సోమవారం ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. నాగేశ్వరావు బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు ఆధ్వర్యంలో నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో అభినందన కార్యక్రమం సినిమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోపాల్లో జరిగే పోటీలలో పాల్గొన బోయే క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి హాకీ పోటీలలో ఉన్నతమైనటువంటి స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావాలని ఆశీర్వదించారు. ప్రభుత్వం క్రీడాకారులుకు అన్ని వసతులు కల్పిస్తుంది అని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఆంధ్రప్రదేశ్కు పేరు ప్రఖ్యాతులు తీసుకోని రావాలని క్రీడాకారులకు సూచించారు. చదువు తో పాటు ఆటల్లోను విద్యార్థులు సత్తా చాటాలని అన్నారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను డిప్యూటీ డి.ఈ.వో అప్పారావు చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ మేరకు జిల్లా ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి ఎమ్.నాగేశ్వరావు మాట్లాడుతూ ఎంపికైనటువంటి హాకీ జట్టు గతంలో నక్కపల్లిలో నిర్వహించిన 68వ రాష్ట్ర అండర్ 14 బాలురు విభాగం నుంచి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని ఈ ఎంపిక అయిన క్రీడాకారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి హాకీ పోటీలు మధ్యప్రదేశ్ బోపాల్లో జనవరి 2 నుండి 7 వ తేదీ వరకు జరగబోయే పోటీల లోపాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు షూస్ అన్నీ కూడా చక్కగా ఏర్పాటు చేసి క్రీడాభివృద్ధికి అత్యధికంగా సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ఐపీ భాను మూర్తి రాజు, కే.రాధాకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయులు అందరి తరపున తరపున కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులును బియస్ హాకీ క్లబ్ అధ్యక్షులు చిన్న అప్పారావు,కార్యదర్శి కొల్నాటి తాతాజీ, జాతీయ సీనియర్ క్రీడాకారుడు గాజులు రామచంద్ర రావు,హై స్కూల్ పీడీ బిబి, డిగ్రీ కాలేజీ పీడీ దుర్గా రావు,కోచ్ రాంబాబు, కొల్నాటి నానాజీ. రంజిత్, ఆకేటి రమణ, ప్రశాంత్, శివాజి అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



నర్సీపట్నం, డిసెంబర్ 30,ప్రభాతవార్త:

నర్సీపట్నం బిసి హాస్టల్ వద్ద సోమవారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముం దుగా డివిజన్ కార్య దర్శి జనార్ధన్ ఎస్ఎఫ్ ఐ జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎస్-ఎస్ఐఐ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రం ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నిరం తరం విద్యార్థుల భవిష్యత్తు ఆధారంగా విద్యార్థులు కోసం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలు, హాస్టల్ విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి ఒక్క పథకాన్ని విద్యార్థులుకు చేరేలా ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. అలాగే పోరాటాలు ఒకటే కాకుండా సోషల్ యాక్టివిటీస్ కూడా ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సభ్యులు జనార్ధన్, విజయ్, డివిజన్ ప్రెసిడెంట్ భూషణ్, డివిజన్ సభ్యులు రవి, భార్గవ్, ప్రవీణ్, గణేష్ వరహాలబాబు, ప్రవీణ్, సత్యనారాయణ, మహీ, దుర్గ, మోహన్ సాయి, పాల్గొన్నారు.

## కడియం పువ్వులకు బలే గిరాకి.!

నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పూల మొక్కలకు కేరాఫ్ అడ్రస్ తూ.గో జిల్లా కడియం.చాలా మంది కడియపులంక వెళ్లి పూల మొక్కలను కొనలేని వారి వద్దకు చిరు వ్యాపారులే అక్కడి నుంచి మొక్కలు తెచ్చి గ్రామాల్లో విక్రయిస్తున్నారు. పసుపు, తెలుపు, వైలెట్ కలర్స్ చామంతి మొక్కలు, మందార, గులాబీలు,పలు రకాల పుష్పజాతులను నక్కపల్లి హైవే పక్కన, వారపుసంతల్లో విక్రయిస్తున్నారు. రకాలను బట్టి ఒక్కో మొక్క ధర రూ 50ల నుండి రూ100ల వరకూ విక్రయినస్తున్నారు. ప్రతీ శుక్రవారం నక్కపల్లి వారపుసంతకు వీ వీరబాబు అనే వ్యాపారి కడియం నుంచి మొక్కలను వ్యాన్లో తెచ్చి విక్రయిస్తున్నాడు.



## గిరిజన విద్యార్థినిపై అత్యాచారం ఘటనలో ముగ్గురు యువకులు అరెస్ట్

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త



గిరిజన విద్యార్థినిపై అత్యాచారం ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పాడేరు డిఎస్పీ కె.ప్రమోద్ తెలిపారు.సోమవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్పీ కె.ప్రమోద్ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల గాంధీనగరం ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారం చేసిన ఒకరు, సహకరించిన ఇద్దరిపై అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పాడేరు డీఎస్పీ కె. ప్రమోద్ తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఈనెల 25న నూతన వస్త్రాలు కొనుగోలు చేసేందుకు పాఠశాలకు తమ కుమార్తె వద్దకు వెళ్లాడు. తన కుమార్తెతోపాటు కుటుంబసభ్యులైన ఇద్దరు బాలికలను బట్టలు షాపుకు తీసుకు వెళ్ళారు. దుస్తులు కొనుగోలు చేసిన అనంతరం సాయంత్రం 4 గంటలకు పాఠశాల వద్దకు విద్యార్థులకు దింపి అక్కడ నుంచి తల్లిదండ్రులు వెళ్ళిపోయారు.అదే రోజు 6 గంటలకు పదో తరగతి విద్యార్థిని పాఠశాల నుంచి బయటకు వచ్చింది. అప్పటికే గేటు వద్ద వేచి ఉన్న కొర్ర మల్లేశ్వరరావు, వంతాల సన్యాసిరావు, మరో మైనర్ బాలుడు (డ్రైవర్) బాలికను ఆటోలో తీసుకెళ్లారు. అత్యాచారానికి పాల్పడిన కొర్ర మల్లేశ్వరరావు తన సిస్టర్ ఇంటికి తీసుకు వెళ్లగా 26 వ తేదీ న గదిలో ఉన్న విద్యార్థిని,కొర్ర మల్లేశ్వరరావు ఉన్న గది నుంచి నితిన్ అనే యువకుడు బయటకు వస్తూ గది తలుపులకు ఉన్న బయట గడియ పెట్టడంతో కొర్ర మల్లేశ్వరరావు విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడని డీ ఎస్పీ కె.ప్రమోద్ తెలిపారు. ఒక గదిలో రెండు రోజులు ఉంచి విద్యార్థినిపై మల్లేశ్వరరావు అత్యాచారానికి పాల్పడినట్లు డిఎస్పీ తెలిపారు.ఐతే విద్యార్థినిపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన వస్తున్న వార్తల్లో నిజంలేదని ఈ సంఘటనకు పాల్పడింది కొర్ర మల్లేశ్వరరావు ఒక్కరే అని దీనికి మరో ఇద్దరు సహకరించడంతో పోక్సో కేసులు నమోదు చేసి అరెస్ట్ రిమాండ్ కు తరలించడం జరుగుతుందనీ పాడేరు డీఎస్పీ కె.ప్రమోద్ తెలిపారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త




భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్అంబెద్కర్పై రాజ్యసభలో అవమానకర మైన వాక్యాలు చేసిన కేంద్ర హుమ్ మంత్రి అమిషాను రాజీనామా కోరుతూ దేశావ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం పాడేరు జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ (పాత బస్సు స్టాండ్)లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్. సుందరరావు, పి. లక్కు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కె.రాధాకృష్ణ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప మేధావి అయినా అంబేద్కర్ ను ఎగతాళి చేస్తూ అమిత్ షా మాట్లాడడం దురదృష్టకరం అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యప్తంగా అగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెలువేత్తిన అమిత్షాను ప్రధాని మోడీ వెనకేసుకు రావడం దారుణం అన్నారు. వెంటనే పదవీకు రాజీనామా చెయ్యాలని, మోడీ మంత్రి మండలినుండి భర్తరఫ్ చెయ్యాలని అన్నారు. సిపిఎం, సిపిఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల చిన్నారావు, దాస్,రాజు, సూరిబాబు, కొండబాబు,నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో ప్రశాంతమైన సమాజం

కొయ్యూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పాటించి నప్పుడు యాదృచ్ఛికంగానే సమాజంలో ప్రశాంతత చేకూరుతుందని మంప ఎస్సై శంకర్రావు అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని బూదరాళ్ల గ్రామం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో పలు గ్రామాలకు చెందిన విశ్వాసులు, పాస్టర్లు, సంఘస్తులు పాల్గొని దైవ వాక్యాన్ని అందించారు. అయితే ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంప ఎస్సై శంకర్ రావు పాల్గొని మాట్లాడారు. వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు బూదరాళ్ల పాస్టర్ సంగీత్, జై మహా భారత పార్టీ పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బొంకు అర్జున్ రావు, బూద రాళ్ల పంచాయితీ విఆర్ పి. జూర్రా రమణ, హెల్పర్ అసిస్టెంట్ బొంకు రామకృష్ణ., బొంకు బలరాం, సోషల్ ఉపాధ్యాయుడు మొల్ల బాలరాజులను అభినందించారు. ఎస్సై మాట్లాడుతూ క్రైస్తవత్వం వలన సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు, శాంతి సమాధానం దొరుకుతున్నాయన్నారు. తద్వారా పరోక్ష కంగా గ్రామాల్లో దొంగతనం, అల్లర్లు, అరాచకాలు తగ్గుముఖం పట్టాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ క్రైస్తవత్వాన్ని, లేదా తమకు నచ్చిన రీతిలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మంప ఎస్సై శంకర్రావు పిలుపునిచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన దైవ భక్తులు ప్రేమ విందును స్వీకరించారు.

## విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి...

పాడేరు,డిసెంబర్30, ప్రభాతవార్త



విద్యార్థిని అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు దుండగులను కఠినంగా శిక్షించాలని. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన హెచ్ఎం, వార్డెన్లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విద్యార్థిని తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు దగ్గర వెళ్లి వివరాలు రాధాకృష్ణ అడిగి తెలుసుకున్నారు. గిరిజన సమాఖ్య నాయకులతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మాట్లాడిన వివరాలు జి.మడుగుల గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో తమ కుమార్తె పదవ తరగతి చదువుతుందని ఈనెల 25వ తేదీన వార్డెన్ పిన్ని హెచ్ఎం, వార్డెన్ పర్మిషన్తో బజారుకు తీసుకువచ్చి తమ పిల్లకు కావలసిన వస్తువులు కొని మళ్లీ స్కూలుకు నాలుగు గంటలకి టైములో బాధ్యతగా దిగబెట్టి పాఠశాల యాజమాన్యానికి అప్పగించడం జరిగిందని రాధాకృష్ణ తెలిపారు. మళ్లీ మేము ఈనెల 27వ తేదీన తమ పిల్ల కు యూనిఫామ్ బట్టలు తీసుకువెళ్లి ఇవ్వడానికి వస్తే, హెచ్ఎం, వార్డెన్లు దురుసుగా మాట్లాడుతూ మీ పిల్లకు మీరే ఇంటికి తీసుకువెళ్లిపోయారు.. మళ్లీ ఏంటి అడుగుతున్నారని అదే స్కూల్ పనిచేస్తున్న హిందీ టీచర్, సోషల్ టీచర్ ఈ నలుగురు కలిసి మా మీద దురుసుగా ప్రవర్తించి, చాలా హేళనగా మాట్లాడుతున్నారని మా విద్యార్థిని పిల్లన్నారని అంటూ కుటుంబ సభ్యులు చెబుతూ ఈ నెల 27వ తేదీ సాయంత్రం జి.మాడుగుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ విషయం బయటకు వచ్చిందని అన్నారు. జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ మండలం పిన్నగురువు గ్రామానికి చెందిన కొర్ర మల్లేశ్వరరావు, కొర్ర నితిన్ బాబు, మూడో వ్యక్తి పేరు తెలియదని ఈ ముగ్గురు వ్యక్తులు ఆటో ఎక్కించుకొని పాడేరు తీసుకు వెళ్లి ఒక రూమ్ లో బంధించి అత్యాచారానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు వాపోయారని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ తెలిపారు. తమ కూతురు జాడ చెప్పమని తల్లిదండ్రులు ప్రాధేయపడినా.. మొత్తుకున్నా స్కూల్ యాజమాన్యం కొంతమంది స్టాఫ్ చాలా దురుసుగా మాట్లాడారని ఆయన ఆరోపించారు. విద్యార్థిని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ హెచ్ఎం, వార్డెన్ను తక్షణమే సస్పెండ్ చేసి అలాగే దురుసుగా ప్రవర్తించిన ఇంగ్లీష్, హిందీ టీచర్ల పైన కూడా చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని పై అఘాయిత్యానికి పాల్పడిన ముగ్గురు దుండగులను కఠినంగా శిక్షించి ఆ కుటుంబానికి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఐటీడీఏ పీవో ఇంత జరుగుతున్న అధికారులు తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బయట ఏ విషయాన్ని పొక్కనివ్వకుండా అధికారులు వ్యవహరించడం చాలా దుర్మార్గమని కేవలం ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగానే తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుందని దీనికి పూర్తి బాధ్యత అధికారులు, స్కూల్ యాజమాన్యమే బాధ్యత వహించాలని, ఆ కుటుంబానికి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా నాయకురాలు కందిపి లత కుమారి. తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేస్తున్నాం..

డుంబ్రిగుడ రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త



గ్రామస్థాయిలో ఉన్నత వైద్యాన్ని గిరిజనులు పొందాలన్నదే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేస్తున్నామని డీఎంహెచ్ ఓ జమాల్ బాషా అన్నారు. మండలంలోని కొర్రా పంచాయతీ బొర్రపాలెం గ్రామంలో 104 ద్వారా వైద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. గిరిజనులకు అందుతున్న వైద్యం తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లో వైద్యం అందుతున్న తీరును పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల డుంబ్రిగుడ పీహెచ్సీకు జాతీయ స్థాయి గుర్తింపు రావడంపై ఆయన సిబ్బందిని అభినందించారు. ఎమిడమిక్ సీజన్ రాకముందే మరింతగా వైద్యాన్ని విస్తృతం చేసే వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వైద్యాధికారి రాంబాబు, హెచ్ఈ పద్మ, ఆరోగ్య సహాయకుడు లావరాజు, ఏఎన్ఎం సుశీల, డెటాఎంట్రీ ఆపరేటర్ రాకేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జమాల్ బాషా అన్నారు. మండలంలోని కొర్రా పంచాయతీ బొర్రపాలెం గ్రామంలో 104 ద్వారా వైద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. గిరిజనులకు అందుతున్న వైద్యం తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లో వైద్యం అందుతున్న తీరును పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల డుంబ్రిగుడ పీహెచ్సీకు జాతీయ స్థాయి గుర్తింపు రావడంపై ఆయన సిబ్బందిని అభినందించారు. ఎమిడమిక్ సీజన్ రాకముందే మరింతగా వైద్యాన్ని విస్తృతం చేసే వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వైద్యాధికారి రాంబాబు, హెచ్ఈ పద్మ, ఆరోగ్య సహాయకుడు లావరాజు, ఏఎన్ఎం సుశీల, డెటాఎంట్రీ ఆపరేటర్ రాకేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ఐటిఐని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ ఆర్ఐటిఐ ని సోమవారం అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే రికార్డులను తనిఖీ చేశారు. అలాగే తరగతి గదులను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐటిఐ నిర్వాహకులు బాత్ రూమ్, సీసీ రోడ్డు వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న సిబ్బందిని కాంట్రాక్టు ఉద్యోగుల అవకాశం కల్పించేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తబల్లుగూడ వైసీపీ నాయకులు స్వాబి రాంమూర్తి పాల్గొన్నారు.

## ప్రత్యేక బృందాలతో వ్యూహాత్మకంగా గంజాయి నిర్మూలనకు చర్యలు..

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త



అల్లూరిసీతరామరాజు జిల్లా పరిదిలో పాడేరు, చింతపల్లి, చింతూరు, రంపచోడ వరం నాలుగు సబ్ డివిజన్లు ఉండగా 12 సర్కిళ్లు, 30 పోలీస్ స్టేషన్ల ను కలిగి ఉందనీ వీటి పరిధిలో ఈ ఏడాది ప్రత్యేక బృం దాలతో వ్యూహాత్మకంగా గంజాయి నిర్మూల నకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని దీంతో సత్ఫలి తాలు వస్తున్నాయని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు.సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో వార్షిక నెర సమీక్ష - 2024 పైవివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. 2022వ సంవత్సరం ఏప్రిల్ 4న ప్రభుత్వంచే నూతనంగా అల్లూరి జిల్లా ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అల్లూరి జిల్లా గతం నుండి గంజా సమస్యను ఎదుర్కొంటూ వస్తోందని కానీ ఈ సంవత్సరం ఈ సమస్యపై కొత్తగా దృష్టిని కేంద్రీకరించి పలు చర్యలు తీసుకోవడంతో గంజాయి నిర్మూలించగలుగుతున్నా మన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాల ఏర్పాటుతో పాటు వ్యూహాత్మక ప్రదేశాలలో చెక్ పోస్టుల ఏర్పాటు, ఇంటెలిజెన్స్ నెట్వర్క్ బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టడంతో అద్భుత మైన ఫలితాలను ఈ ఏడాది సాధించడం జరిగిందన్నారు. జిల్లాలో గంజాయి కేసులు మొత్తం 316 కేసులు నమోదు కాగా, 23,366.25 కిలోల డ్రై గంజా, 91.2 కిలోల హషిష్ ఆయిల్ను స్వాధీనం చేసుకున్నామన్నారు.అంతేకాకుండా అదనంగా ఆపరేషన్ పరివర్తన క్రింది విధానంలో అమలుచేయబడి, జిల్లాలో 60.45 ఎకరాల్లో 20,934 గంజాయి మొక్కలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎక్స్ ట్రీ మిస్ట్ ఫ్రంట్లో 2024 సంవత్సరం ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ ఏడాది జిల్లా కేవలం ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగిందను గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు మరియు నిరంతర అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందించాయన్నారు. ఇందులో భాగంగా ఒక అండర్ గ్రౌండ్ (యుజి) మావోయిస్టు నేత సోడే బమన్ అలియాస్ దేవల్ (ఎ సి ఎం),7 మిలీషియా సభ్యులను అరెస్టు చేశామన్నారు.అంతేకాకుండా మావోయిస్ట్ నెట్వర్క్ లన్నీ తుంచివేయడానికి 33 మంది మిలీషియాలను ఈ ఏడాది బాండు చేశామన్నారు. నిరంతర చట్టరక్షణ చర్యలు మరియు సమగ్ర సమాజ అనుసంధాన కార్యక్రమాల ఫలితంగా, 14 మంది యుజి కేడర్లు కిందకు వచ్చారన్నారు. ఖురం మిథిలేశ్ అలియాస్ రాజు,(డీవీసీఎం) మడివి ఊరాలు అలియాస్ ఊరా (ఎ సి ఎం ),బార్సే మాసా (ఎ సి ఎం), వెట్టి భీమా అలియాస్ రాజు (ఎ సి ఎం), వంజం రామే అలియాస్ కమల (ఎసిఎం) సోడీ సుక్కు (ఎసిఎం)పడ్డం ఆద్మయ్య అలియాస్ మహేష్ (పిఎం) మడకం సుక్కి (పిఎం), దుడి సోనీ (పిఎం)మడివి గంగి అలియాస్ సమంతా (పిఎం) మడివి గంగా (పిఎం) ముచాకి ఐత (పిఎం), మడకం హింజే (పిఎం) ,సోడి సుక్కి. (పిఎం). అదనంగా 35 మంది ముఖ్యమైన ఆర్మ్డ్ మిలీషియా సభ్యులు సర్దుకున్నారన్నారు. సిలేరు పోలీస్ స్టేషన్ కింద గాలికోనా (జి.కె. వీధి మండలం) పరిసరాల్లో పానసలబండ అడవిలో 2024 మే 24న మరియు మంప పోలీస్ స్టేషన్ కింద కోయ్యూరు మండలం, బుదరల్ల గ్రామ అడవిలో 2024 జూలై 12 న రెండు మావోయిస్టు పేలుడు పదార్థ డంపులు స్వాధీనం చేసుకున్నారన్నారు.మావోయిస్టు పార్టీలో నూతన నియామకాలు లేవని, పార్టీ అత్యల్ప స్థాయిలో ఉందని సూచిస్తోందన్నారు. ఒడిశా, ఛత్తీస్గఢ్, తెలంగాణ పరిసర జిల్లాల సహకారానికి, సంయుక్త ప్రయత్నాలకు ఎస్పీ ధన్యవాదాలు తెలియ జేసారు. జిల్లా పోలీసులు పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన స్ఫూర్తి,చేయూత,ప్రేరణ తదితర కార్యక్రమాలు పోలీసుల పరిపాలన పట్ల ఒక సానుకూల దృక్పథాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో ఎస్.పి అమిత్ బర్దర్తో పాటు,పాడేరు డిఎస్పీ ప్రమోద్, పాడేరు ఎస్.డి.పి.ఓ జి.ఎస్.ప్రశాంత్, చింతపల్లి ఎస్.డి.పి.ఓ ఎస్.కె.ఎస్.అహ్మద్, ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.అప్పల నాయుడు, పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డీ.దేనబంధు,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సంజీవరావు, పాడేరు, చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పింఛనుదారులు ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

పాడేరు,డిసెంబర్ 30, ప్రభాతవార్త



జిల్లా లో వున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పించనుదారులు 2025 సం. గాను జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 తేదీలోగా తాను జీవించి ఉన్నట్లు లైఫ్ సర్టిఫికేట్ ను డిజిటల్ పద్ధతిలో జీవన్ ప్రమాణ పోర్టల్ ద్వారా సమర్పించవలసియున్నదని జిల్లా ఖజానా, లెక్కల అధికారి ఆర్. ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిది లో గల ఆరు ఉప ఖజానా కార్యా లయంలలో (పాడేరు, చింతపల్లి, అరకు , అడ్డతీగల, రంపచోడ వరం, చింతూరు) ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పెన్షన్ దారులు ఆదార్ కార్డు, సెల్ ఫోన్ (ఓ. టి.పి. కొరకు), పి.పి.ఓ. నెం., బ్యాంకు ఖాతా నె%శీ%. వివరములు తీసుకొని దగ్గరలో గల ఖజానా కార్యాలయంనకు వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేసుకోవాలని, లేదా దగ్గరలోగల మీసేవ కేంద్రంలోగాని నెట్ సెంటర్ లోగాని వివరములు ఇచ్చి లైఫ్ సర్టిఫికెట్లు నమోదుచేసుకోనవచ్చని ఆయన వివరించారు. తగుసమాచారం నిమిత్తము జిల్లా ఖజానా మరియు లెక్కల కార్యా లయంలో హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేసామని, హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోవాలని సూచిచారు.

## ఉపాధి హామీ పథకం పనుల్లో 1.7 కోట్ల నిధులు స్వాహా..

చింతపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



జాతీయ ఉపాధి హామీ పథకం పనులు 1.7 కోట్ల నిధులు స్వాహా అయినట్లు సామాజిక తనిఖీ ప్రజా వేదికలు బయట పడింది. పనులు చేయకుండానే నిధులు దోచుకోవ డంలో ఏపీవో, టీ సి ఓ ల నుంచి రికవరీ చేసేందుకు డ్రామా అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ మైదానంలో 15 రౌండ్ సామాజిక తనిఖీపై డ్రామా పీడీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించారు. 20 23 ఏప్రిల్ నుంచి 20 24 మార్చి వరకు మండలంలో ఈజీఎస్, పంచాయతీరాజ్, ఐటీడీఏ ,ఎస్ఎస్సి ఇరిగేషన్, శాఖలో 30 20 పనులు జరిగాయి. ఈ పనులకు సంబంధించి 21, 55, 61, 228 రూపాయలను కూలి రూపంలోనూ, 12, 0 8, 36, 5 6 7 రూపాయలను మెటీరియల్ ఖర్చుగా నగదు చెల్లింపులు జరిగాయి. ఈ మేరకు 15వ రౌండ్ సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు డిఆర్పిలు గ్రామాలను సందర్శించి ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. డి ఆర్ పి ల తనిఖీల్లో పలు అక్రమాలు బయటపడ్డాయి. ప్రధానంగా కొమ్మంగి, కొత్తపాలెం, కుడుము సారి, లోతు గడ్డ, ఎర్ర బొమ్మలు, అన్నవరం పంచాయతీల పరిధిలో రెవెన్యూ ప్లాంటేషన్(రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం) వేసినట్లు మొక్కలకు రక్షణ కంచెగా కట్టినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి ఆరు లక్షల నిధులు దోచుకున్నట్లు రుజువైంది. పలు గ్రామాలు ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి నేమ్ బోర్డు ఏర్పాటు చేయకుండానే నిధులను డ్రా చేసుకున్నారు. ప్రధానంగా బలపం, లోతు గడ్డ, గొందిపాకలు పంచాయితీ పరిధిలో ఉపాధి పనుల నేమ్ బోర్డుల పేరుట సుమారు 8 లక్షల నిధులను అక్రమాలకు పాల్పడ్డారు పంచాయతీ కేంద్రంలో గిరిజన రైతుల పేరిట రెండు ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు సాగు చేస్తున్నట్లు తప్పుడు రికార్డులు చూపించి 25 లక్షల నిధులను మార్చేసుకున్నారు. దీంతో తక్షణమే డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు నాటాలని నిధులను వెంటనే ఎఫ్ఏ టిఏ ఏపీ ఊరి నుంచి రికవరీ చేయాలని డ్రామా పీడీ ఆదేశించారు. అన్నవరం పంచాయతీలో రెండు ఐటిడిఏ సిసి రోడ్లు నిర్మించకుండా తప్పుడు రికార్డు నమోదు చేసి ఆరు లక్షల రూపాయలను దారి మళ్లించారు. అలాగే చౌడుపల్లి పంచాయతీలు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఒక సీసీ రోడ్డు పనులు చేపట్టకుండా 1.9 లక్షలు నిధులను ఉపాధి సిబ్బంది కాంట్రాక్టర్లతో కుమ్మక్కై దోచుకున్నారు. ఈ నిధులను వెంటనే రికవరీ చేయాలన్నారు. బలపం పంచాయితీ లో ఐటీడీఏ సీసీ రోడ్డు నిర్మాణం లో 600 మీటర్లు తక్కువగా నిర్మించి తొమ్మిది లక్షల నిధులను దోచేశారు. ఉపాధి పనుల కొలతలు భారీ తేడాలు లబ్ధిదారులు సంతకాలు వేలిముద్రలు లేకుండా వేతనాలు చెల్లింపులు జరిగాయి ఆశా కార్యకర్తలకు ఉపాధి కల్పించినట్టు వేతనాలు చెల్లించారు ప్రజా వేదికలు రుజువైన అక్రమాలపై ఏపీఓటిఏ సీఈఓ నుంచి నిధులను రికవరీ చేయాలని డ్రామా పీడీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో నిర్మల దేవి, ఎంపీపీ కోరబు అణుషా దేవి, జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు, ఎస్. ఆర్. పి. కె. వెంకటరమణ, ఏపీవోలు రాజు, కొక్కుల లక్ష్మీనారాయణ, కొండబాబు పాల్గొన్నారు.

## నేడు 6,320 మందికి పింఛన్లు పంపిణీకి ఏర్పాట్లు

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త

మంగళవారం రాజవొమ్మంగి మండలంలో 6,320 మంది పింఛను లబ్ధిదారులకు రూ.2, 59, 66, 500 సొమ్ములను అందించడం జరుగుతుందని ఎం. పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. పింఛన్ల పంపిణీ చేసే సమయంలో సచివాలయ ఉద్యోగులకు సహకరించాలని కోరుతున్నారు.




## పంట బీమా నమోదుపై మీ సేవ కేంద్రాల నిలువు దోపిడి

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు జరిగిన పంటల నష్టానికి సంబంధించి పంటల బీమా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ క్రమంలో పంట భీమ నమోదు కోసం మీసేవ కేంద్రాలను సంప్రదిస్తున్న గిరిజన రైతుల నుంచి మీసేవ కేంద్రాల నిర్వహణ నిలువు దోపిడీ చేస్తున్నారు. వాస్తవానికి ఒక ఎకరానికి సంబంధించి పంట నష్టం కోసం రిజిస్ట్రేషన్ చేయించు కోవడానికి ప్రభుత్వానికి రూ.300 చెల్లించాల్సి ఉండగా సర్వీస్ చార్జీ వంద రూ.400 తీసుకోవాల్సి ఉంటుంది. అయితే గూడెంకొత్తవీది మండలంలోని కొందరు మీసేవ నిర్వాహకులు ఒక్కో రైతు నుంచి రూ.700 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నట్లు గిరిజన రైతులు తెలిపారు. అగ్రహారం గ్రామా నికి చెందిన గిరిజన రైతులు సోమవారం మండల కేంద్రంలోని పలు మీ సేవ కేంద్రాల్లో పంటల బీమా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రాగా అధిక మొత్తంలో వసూలు చేశారని రైతులు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గిరిజన రైతుల నుంచి పంటల బీమా పేరుతో దోపిడీ చేయడం సరికాదని వారు పేర్కొన్నారు.అధికారులు స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.పంటల బీమాకు సంబంధించి రైతులకు ఇబ్బంది లేకుండా నమోదు చేయాలని కోరారు.ఈ అంశంపై తక్షణమే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

## రెజ్లింగ్ పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక..

చింతపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న పి. రమేష్, వి ,మహేష్ లు ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు ఎంపిక య్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాట్నాలోగురుకైసి యూనివర్సిటీ పట్టిందా పంజాబ్లో జనవరి 3 నుండి 7 వరకు జరిగే రెజ్లింగ్ పోటీలకు తమ విద్యార్థులు ఎంపిక అవ్వడంపట్ల సంతోషంగా ఉందని చెప్పారు. కొయ్యూరు ఆశ్రమ పాఠశాల పీడీ నూకరాజు విద్యార్థులకు చక్కని శిక్షణఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పి.డి శివరాం కుమార్, నూకరాజు లను ప్రిన్సిపల్ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు రెజ్లింగ్ పోటీలలో విజేతలుగా బహుమతులతో తిరిగి వస్తారని ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

## వైద్య శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్దతిలో పోస్టులు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. హేమలతాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పారామెడికల్ మరియు సపోర్టింగ్ స్టాఫ్ విభాగంలో 29 క్యాటగిరిలలో మొత్తం 244 పోస్టులు భర్తీ చేస్తామని, అందులో కాంట్రాక్ట్ పోస్టులు 107, ఔట్సోర్సింగ్ పోస్ట్స్ 137 ఉన్నాయని ఆమె వివరించారు. ప్రభుత్వ వైద్య కళాశాల పాడేరు నందు దరఖాస్తులు ఈ నెల 31వ తేదీ నుండి జనవరి 10 వ తేదీ వరకు ఉదయం 10:30 గంటలు నుండి సాయంత్రం 5:00 గంటలు వరకు స్వీకరించబడునని ప్రిన్సిపాల్ ఆమె తెలిపారు.

## 108 నిమిషాలలో 108 సార్లు సూర్య నమస్కారాలు

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త



ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏసియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన 12 వేల మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులతో 108 నిమిషాలలో 108 సార్లు సూర్య నమష్కారాలు ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐటిడిఏ పరిధిలో గల ఆశ్రమ గురుకుల పాఠశాలలలో ప్రణవ్ సంకల్పయోగ సమితి వ్యవస్థాపకులు శ్రీ పతంజలి శ్రీనివాస్ గారిచే నిర్వహించబడు తున్న యోగ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడు మండలాల్లో (జిమాడుగుల, పాడేరు, హుకుంపేట) ప్రాథమిక యోగ శిక్షణ పూర్తయిన సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీన యోగ ప్రచారం, విద్యార్థుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆ రోజు మూడు మండలాలకు సంబంధించిన 12 వేల మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులతో 108 పర్యాయంల సూర్య నమస్కారాలు 108 నిమిషాలలో నిర్వహి0చడం జరుగుతుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా యోగ నిరంతర నిత్యసాధనగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో కొనసాగించాలని, దశలవారీగా మిగతా మండలాలలో కూడా ఈ కార్యక్రమం విస్తరి0ప జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రజనీ, యోగా గురువు పతంజలి శ్రీనివాస్, జిమాడుగుల, పాడేరు, హుకుంపేట మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వంచంగి సర్పంచ్గా పద్మావతి

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త



వంచంగి సర్పంచ్గా కొర్రాబు పద్మావతి బాధ్యతలను తీసుకోవడం జరిగిందని యం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకూ పద్మావతి ఉపసర్పంచ్గా పని చేశారన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15 తేదీన సర్పంచ్ కూంద్రు కాంతం చనిపోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్వ ర్థులు ప్రకారం జిల్లా పంచాయితీ అధికారి సర్పంచ్ గా పద్మావతిని నియమిస్తూ ఆదేశాలను జారీ చేశారని యం.పి.డి.ఓ అన్నారు. పంచాయతీ అభివృద్ధికి తాను కృషిచేస్తానని పద్మావతి వెల్లడించారు.

## ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారి తనిఖీ

కొయ్యూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలం లో జిల్లా సోమవారం మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ కె ఎస్.నందు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు దీనిలో భాగంగా ధాన్యం యొక్క తేమ శాతాన్ని, ధాన్యం తూనికలను సంబంధిత సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ కె ఎస్ నందు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇప్పటి వరకు 391 టన్నుల ధాన్యంను ఈ- కేంద్రం ల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా రైతులు తమ పంటలను ఈ- క్రాప్లో నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల రైతులు మాట్లాడుతూ-ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి, పలువురు రైతులు, సంబంధిత రైతు సేవ మిత్రాలు సతీష్ రూప, ఉష. సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అర్ధరాత్రి 12 వరకు మ్యూజియం ప్రవేశం

అరకులోయ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియం ప్రవేశంను నేడు మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు కల్పిస్తున్నారు. జనవరి 1, న్యూ ఇయర్ సందర్భంగా మ్యూజియం ఆడిటోరియంలో పర్యాటకుల కొరకు ఆధ్వర్యంలో పలు కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మ్యూజియం ప్రవేశమును అర్ధరాత్రి 12 వరకు పాడేరు ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు కల్పిస్తున్నట్లు మ్యూజియం క్యూరేటర్ మణి కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని అరకులోయ అందాలను తొలగించడానికి విచ్చేసే పర్యాటకులు, స్థానికులు వినియోగించుకోవాలని కోరారు.

## రుణాలను వసూలు చేయండి.. మేనేజర్ ప్రవీణ్

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త

మహిళా సంఘ సభ్యులకు ఇచ్చిన స్త్రీ నిధి రుణాల్లో మొండి బకాయిలను వసూలు చేయాలని చికిలింత క్లస్టర్ 11 వి.ఓ.ఏ లకు మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. సోమవారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏ.పి.యం.రామాంజనేయులు అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మేనేజర్ మాట్లాడుతూ వంచంగి, ఊర్లకులపాడు గ్రామాల్లో రూ.12 లక్షల 25 వేలు శ్రీ నిధి రుణాలు బకా యిలు వసూలు కావడానికి కృషి చేయాలన్నారు. ఎస్.హెచ్.జి.గ్రేడింగ్, వివిధ అంశాలపై చర్చించారు. శ్రీ నిధి మేనేజర్ ప్రవీణ్, ఏ.పి.ఎం. రామాంజనేయులు, సీసీ కళ్యాణచక్రవర్తి, రాజశేఖర్, వి.ఓ.ఏ లు శ్యామల, రాజామణి, శుభశ్రీ,ఆదిలక్ష్మి, రావనమ్మ, భవాని, ప్రమీల, ప్రశాంత్, చిన్నతల్లి, రమేష్బాబు పాల్గొన్నారు

## నిబంధనలు పాటించండి వేడుకలు జరుపుకోండి : సిఐ



**శృంగవరపుకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ఎస్.కోట మండల ప్రజానీకానికి సిఐ వి.నారాయణమూర్తి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు అత్క్రిమించకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాలు మేరకు డిసెంబర్ 31వ తేదీ రాత్రి ప్రదాన రహదారులు, బహిరంగ ప్రదేశాలలో వేడుకలు నిర్వహించ కూడదని తెలిపారు. రారతి ఒంటి గంట తరువాత రోడ్లపై తిరగరాదని మద్యం సేవించి వాహనాలు నడుపరాదని మైనర్లు వాహనాలు నిడిపినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వేడుకలు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

## లారీ నుంచి జారిపడిన క్లీనర్ మృతి

**చీపురుపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలో కర్లాం శ్రీ వెంకటరమణ పౌల్ట్రీ పార్కులో డిసెంబర్ 25న జరిగిన లారీ ప్రమాదంలో అదే లారీలో పని చేస్తున్న క్లీనర్ డి.రమణ (36) అనే వ్యక్తి విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 29న మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునన హెచ్.సి రణ అందించిన వివరాల మేరకు సాలూరు ప్రాంతానికి చెందిన దువ్వు రమణ లారీలో క్లీనర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 25న కర్లాంలో కోళ్ళఫాం వద్దకు కోళ్ళకు అవసరమైన దానాను లారీ లోడుతో తీసుకొచ్చాడు. లారీలో ఉన్న లోడ్ని ఆన్‌లోడింగ్ చేసే ప్రక్రియంలో భాగంగా రమణ లారీ పై బాగం నుంచి కట్లు విప్పి ప్రయత్నంలో ప్రమాదవశాత్తూ లారీ మీద నుంచి లారీ కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో రమణ తలకి తీవ్ర గాయం కావడంతో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించి చికిత్సలు అందజేశారు. అప్పటికీ పరిస్థితి మెరుగు పడకపోవడంతో విశాఖలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 29న రహన మృతి చెందాడు. ఈ మేరకు హెచ్‌సి రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫ్పైర్‌కు హాజరైన ఎమ్మెల్యే

**భోగాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

మండలంలోని బోగాపురం గ్రామంలో నిర్వహించిన మండలం లెవెల్ సైన్స్‌ఫ్పైర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి పాల్గొన్నారు. ఈ కార్యకమం ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. శాస్త్ర పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి భవిష్యత్‌కు మార్గదర్శకంగా ఉంటుందని ఆశయంతో ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజల అభివృద్ధి, విద్యా రంగ ప్రాధాన్యంపై ఆమె స్పష్టమైన దృష్టి సారించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## నూతన సంవత్సర వేడుకలను అర్భాటాలకు దూరంగా జరుపుకోవాలి

**విజయనగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

రాబోయే నూతన సంవత్సర వేడుకలను అర్భాటాలకు దూరంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నిర్ణయించారు. ఈ విషయంపై మంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బుధవారం జరిగి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఎవరైనా పూలదండలు, పూలబోకేలు, శాలువలు తీసుకురావద్దని తెలిపారు. కాబట్టి జిల్లాలోని మంత్రి అభిమానులు శ్రేయోభిలాషులు ఈ విషయాన్ని గమనించాలని మంత్రి కార్యాలయ విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు.

## అర్జీదారుల సంతృప్తి మేరకు వినతుల పరిష్కారం దిశగా చర్యలు

**విజయనగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



ప్రజావినతుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అర్జీదారులు ఇచ్చే ప్రతి వినతిని వారిని సంతృప్తి పరిచే రీతిలో పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో వినతుల పరిష్కారంలో జవాబుదారీతనం ప్రవేశపెట్టిలా జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చర్యలు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. అర్జీదారులు ఇచ్చే ప్రతి వినతికి సరైన వారు సంతృప్తి చెందే రీతిలో పరిష్కారం లబిస్తుందా లేదా అనే అంశాలను తెలుసుకునేందుకు ప్రజావినతుల ఆడిట్‌కు చేపట్టారు. తద్వారా ప్రభుత్వ శాఖల ద్వారా పరిష్కారమయ్యే ప్రతి వినతిని పరిశీలించి వాటిని సరైన రీతిలో ఫిర్యాదుదారు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించారా లేదా అనే అంశాలను ఆడిట్ బృందాలు నిర్ధారణ చేస్తాయి. ఫిర్యాదు చేసిన అర్జీదారులతోను, ఆ సమస్యను పరిష్కారం చేసినట్లు రిపోర్టు చేసిన సంబందిత శాఖాధికాంతోను ఆడిట్ బృందం మాట్లాడుతుంది. ఆర్జీదారు ఆ సమస్య పరిష్కారంపై సంతృప్తి చెందారా లేదా అని విషయాన్ని తెలుసుకుంటుంది. సంబందిత శాఖ ఆ సమస్యను సరైన రీతిలో పరిష్కారం చేసిందా లేదా, ఫిర్యాదురారుతో ఆయాశాఖాధికారులు సమస్య పరిష్కారంపై మాట్లాడారా లేదా అనే అంశాలను కూడా ఆడిట్ బృందాలు తెలుసుకుంటాయి. జిల్లాలో ప్రజావినతుల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రారంభించిన తరువాత 11,298 వినతులు ప్రజల నుంచి అందాయి. వీటిలో 6223 వినతులు పరిష్కరించామని వివిధ ప్రభుత్వ శాఖలు చెబుతున్నాయి. ఇందులో 4809 వినతులకు జిల్లాస్థాయిలో ఆడిట్ పూర్తిచేశారు. ఇలా ఆడిట్ పూర్తి చేసుకున్న వినతుల్లో సరైన పరిష్కారం చూపలేదని ఆడిట్‌లో తెలిపిన వాటిని మళ్ళీ తెరచి అర్జీదారులు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరిస్తారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పార్వతీపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



ప్రజలకు నిరంతరం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంచడమే క్షేత్రస్థాయి సిబ్బంది ప్రధాన కర్తవ్యమని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. సోమవారం మోదలింగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందిర్శించిన ఆయన సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాలలో దోమల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ విషయంలో వారికి నిరంతరం అవగాహన కల్పించాలని సిబ్బందికి చెప్పారు. మలేరియా నిర్థారణ అయిన కేసులకు సమూల చికిత్స అందేలా క్షేత్రస్థాయి సిబ్బందికి తగు సూచనలివ్వాలని వైద్యాధికారి తనూజను కోరార .అనంతరం ల్యాబ్‌ను తనిఖీ చేసి ప్రతి మలేరియా కేసుకు నిర్థారణ అయిన మరునాడే చికిత్స అందించాలని ల్యాబ్ టెక్నిషియన్ శ్రీకాంత్‌కు ఆదేశించారు. మలేరియా వచ్చిన ప్రతి గ్రామంలోనూ నివారణ చర్యలు సత్వరమే తీసుకోవాలని సబ్ యూనిట్ అధికారి రాధాకృష్ణను ఆదేశించారు. ఏ ఒక్క కేసును నిర్లక్ష్య దోరణితో చూడరాదని తెలిపారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి వారికి అందుతున్న ఆహారం మెనూ పిల్లలతో ముచ్చటించారు. స్థానిక ఎ.ఎన్ఎంలు అంగన్వాడీలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**కురుపాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



సైబర్ నేరగాళ్లు ఇటీవల అనేక రూపాలలో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నారాయణరావు అన్నారు. సోమవారం కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అవగాహన లేక సైబర్ నేరాలకు లోనవుతున్నారని ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలు అవగాహన లేక సైబర్ నేరాలకు లోనవుతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన ఉండాలని కోరారు. అలాగే మత్తు పదార్థాలు, స్పీడ్ డ్రైవింగ్ వల్ల వచ్చే నష్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింగరావు పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో ఆపరేషన్ సక్సెస్

**పార్వతిపురం/ పాలకొండ, డిసెంబర్30, ప్రభాతవార్త:**

మొట్టమొదటిసారిగా పాలకొండ పట్టణ పరిధిలో ఉన్న శ్రీ విజయ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ లో ఈ ప్రాంతానికి సంబంధించి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి విజయం సాధించినట్టు హాస్పిటల్ ఎండి దూబ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ తమ హాస్పిటల్ లోని ఆర్థోపెడిక్ డాక్టర్ అయిన డాక్టర్ హితిష్ అక్షయ రాజ్ నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సస్సర్ చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవలో జరిగినట్లు చెప్పారు. అలాగే మా హాస్పిటల్లో అనేక వైద్య సదుపాయాలు కలిగి ఉన్నాయి ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. మా హాస్పిటల్ లో ఉన్న అన్ని సదుపాయాలను గిరిజన ప్రాంత ప్రజలు మరియు పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. తమ హాస్పిటల్లో నిరంతరం వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు.

## ఆర్జీల సమస్యలపై చొరవ చూపాలి : కలెక్టర్



**సాలూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

సాలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొని ప్రజల వద్ద నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్‌లో ఇళ్ల స్థలాలు రెవెన్యూ ఇంకా విద్యుత్ సమస్యలు వంటి సుమారు 106 ఆర్జీలను ప్రజలు కలెక్టర్‌కు అందజేసి సమస్యలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమస్యల ను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. అలాగే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే కింది స్థాయి సిబ్బంది పనితీరుపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఐటిడిఏ పిఒ అశుతోష్ శ్రీ వత్సవ్, ఎంపిడిఒ, రమాదేవి, ఏఓ గొల్లపల్లి పార్వతి, జిల్లా అధికారులు ఇంకా అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

## మూడు విభాగాలుగా సైన్స్‌ఫైర్

**మెరకముడిదాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మెరకముడిదాం విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సైన్స్‌ఫేరను మూడు విభాగాలుగా నిర్వహించారు. గ్రూపు విభాగంలో ప్రధమ స్థానంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలవగా, ద్వితీయ స్థానంలో మెడల్ స్కూల్, తృతీయ స్థానంలో కేజీబీవీ నిలిచింది. అదేవిధంగా ఉపాధ్యాయ విభాగంలో బిల్లలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కలు స్కూల్ అసిస్టెంట్గఆ పని చేస్తున్న ఎం.వి.రాజు నిలిచారు. ద్వితీయ విజేతగా గోప్పననవలస జిల్లా పరిషత్ ఉనన‌త పాఠశాలలో పని చేస్తున్న జి.అప్పలనాయుడు నిలిచారు. తృతీయ విజేతగా బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న జి.అప్పలనాయుడు నిలిచారు. అదేవిధంగా విద్యార్థి విభాగంలలో ఇప్పలవలస ఎంపి యుపి స్కూల్లో చదువుతున్న కె. శ్రావణి నిలిచింది. ద్వితీయ విజేతగా గోపన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జి.హరిష్ నిలిచాడు. తృతీయ విజేతగా మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో చదువుతున్న బి.ఉదయ కావ్య నిలిచింది. ఈ మూడు విబాగంలో విజేతలుగా నిలిచిన వారికి మండల విద్యాశాఖాధికారులు ఎం.చంద్రశేఖర్, టి.దర్మశ్రీ విజేతలకు అబినంధనలు తెలిపారు.

## సైన్స్‌ఫైర్, క్విజ్ పోటీల్లో విజేతలు వీరే

**గరివిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండల కేంద్రం గరివిడి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన క్విజ్ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో విజేతలుగా నిలిచారు. సైన్స్ పెయిర్‌లో తాటిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థి డి.బార్గవ్ ప్రదర్శించిన పవర్ జనరేషన్‌తో స్పీడ్ బ్రేబకర్‌కి ప్రధమ బహుమతి లభించింది. క్విజ్‌లో కోనూరు విద్యార్థులు విజేతలుగా నిలువగా గ్రూప్స్ విభాగంలో తోంద్రంగి విద్యార్థులు డి. దుర్గాప్రసాద్, డి.రమేష్‌లు విజేతలుగా నిలిచారు. అలాగే టీచర్ విభాగంలో బి.సరస్వతి విజేతగా నిలిచారు. జనవరి మూడున విజయగరంలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొనున్నారు. కాగా కార్యక్కమాన్ని మాజీ ఎంపిపి పైలబలరాం లాంచనంగా ప్రారంభించి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రాధాన్యత జెంచ్ వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, కొండ పాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, హెచ్.ఎం ఉపాధ్యాయులు, టీడీపీ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మరడాంలో వర్షానికి కూలిన గోడ

**దత్తిరాజేరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని మరడాం గ్రామంలో గత రెండు రోజుల క్రితం తుఫాన్ ప్రభావంతో సంగిరెడ్డి కృష్ణవేణి పెంకటిల్లు గోడనాని ఆదివారం సాయంత్రం పడిపోయింది. ఆ సమయంలో ఆమె ఇంట్లో లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. కూలిన గోడను సర్పంచ్ భర్త శంకరరావు విఆర్ఒ సన్యాసిరావు పరామర్శించి బాధితురాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందిస్తామని మనోధైర్యాన్ని కల్పించారు.

## విద్యాభివృద్ధికి విద్యార్థులందరూ కృషి చేయాలి

**గుర్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



విద్యాభివృద్ధికి విద్యార్థులందరూ కృషి చేయాలని వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వి సూర్యనారాయణరాజు తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు వినూత్న ఆవిష్కరణలు చేయడానికి కృషి చేయాలని సూచించారు. సైన్స్ ఫైర్ వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నం చేయడం వారి మేధోశక్తి వృద్ధి చెందుతుందోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పొట్నూరు. సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిసిఎస్ కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, స్థానిక సరపంచ్ ప్రసాద్, ఎంపిటిసి సీతారాం, మండల విద్యాశాఖాధికారులు, ఎస.బానుప్రకాష్, తదితరులు అభినందించారు.



## పదోతరగతి విద్యార్థి మృతి

**లక్కవరపుకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని ఎల్.కోట జడ్పీ హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న ఎం.ఎర్నిరాజు అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా కె.జి.హెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జడ్పీ హై స్కూల్ పదోతరగతి సహా విద్యార్థులు తమ మిత్రుడి ఇంటికి వచ్చి తమ సంతాపం తెలిపి అతని అంతిమ యాత్రలో పాల్గొని కడసారి కన్నీటీ వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంతాప దినంగా హెచ్.ఎం శెలవు ప్రకటించారు. మరణించిన ఎర్నిరాజు పేద కుటుంబంలో పుట్టినా అందరి వద్ద వినయంగా ఉంటూ స్నేహంగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నాడని గ్రామస్తులు స్నేహితులు తెలిపారు. చిన్న వయస్సులో మూడు నెలలు సమయంలో తల్లిని కోల్పోయిన ఎర్నిరాజు ఇప్పుడు తాను కూడా అకాల మరణం చెందడంతో ఇతని దురదృష్టానికి గ్రామస్తులు కుటుంబసభ్యులు విచారణ వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు



**రామభద్రపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేదకలు జరుపుకోవాలని బొబ్బిలి రూరల్. సిఐ కె.నారాయణరావు అన్నారు. మంగళవారం రాత్రి బహిరంగ ప్రదేశాలలో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదని మద్యం సేవించి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని డ్రైవింగ్ బైకు రేస్‌లు నిర్వహించకూడదన్నారు. అర్థరాత్రి ఒంటిగంట తరువాత ప్రజలెవరూ రోడ్లపై ఉండకూడదన్నారు. ప్రజలకు ఎటువంటి విఘాతం కలుగకుండా పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి : డిఎస్పీ శ్రీనివాసరావు



**గజపతినగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. హెల్మెట్ దారణపై డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం గజపతినగరంలో బారీ బైకు ర్యాలీ చేపట్టారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా బోడసింగిపేట రగామం వరకు సాగింది. మళ్ళీ తిరిగి స్టేషన్ వరకు బైకులతో ర్యాలీగా వచ్చారు. డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ద్విచక్రవాహనదారులకు ప్రమాద సమయంలో హెల్మెట్ రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు. ర్యాలీలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.ఎ.వి.రమణ, గజపతినగరం, బొండపల్లి ఎస్.ఐలు క.లక్ష్మణరావు, యు.మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## గంజాయితో పట్టుబడ్డ నలుగురు వ్యక్తులు అరెస్టు

**కొత్తవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



కొత్తవలస మండలంలో సంతమార్కెట్ షెడ్ వద్ద నలుగురు వ్యక్తులు గంజాయితో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్.ఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకోగా పోలీసు యూనిఫాంలో ఉన్న పోలీసు వారిని చూసి సదరు గంజాయి పట్టుకుని నలుగురు వ్యక్తులు పారిపోతుండగా నలుగురు వ్యక్తులను ఎస్.ఐ తనసిబ్బంది పట్టుకుని విచారణ చేయగా కొత్తవలస మండలం కొత్తవలస గ్రామానికి చెందిన సుడిశెట్టి రవితేజ వంక అరుణ్‌కుమార్, కడగళ్ల ఆదిత్య బాలాజీ, కొసిరెడ్డి రాంబాబు, వారిది కొత్తవల స్గరాం కొత్తవలస మండలం అని తెలియజేసి వారికి చాలా రోజుల క్రితం గంజాయి తాగడం అలవాటు ఉన్నందున వారు అరుకు ఏరియాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వద్ద గంజాయి తీసుకుని వచ్చి కొత తాగి మిగిలిన గంజాయిని గంజాయి తాగిన వాళ్లకు అమ్ముతున్నట్లు తెలియజేశారు. అలాగే నలుగురు వ్యక్తులు వద్ద ఉన్న రెండు కేజీల 700 గ్రాముల గంజాయిని స్థానిక తహశీల్దార్ సమోంలో సీజ్ చేసి నలుగురు వ్యక్తులపై ఎన్‌డిపిస్ కేసు నమోదు చేశారు.

## పోలమాంబ జాతరను వైభవంగా జరుపుకుందాం : మంత్రి

**మక్కువ, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



శంబర పోలమాంబ జాతర వైభవంగా జరుపుకుందామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సోమవారం సాయంత్రం శంబరలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన జాతర సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాదిరగా కాకుండా పోలమాంబ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల కాళ్లకు మట్టి అంటకుండా దర్శనానికి వెళ్ళేలా చూడాలన్నది తన సంకల్పమనానరు. అందుకోసం ఒక్క గ్రామానికి రెండు కోట్ల యాభై లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని జాతర సందర్భంగా రోడ్డుపై చెత్త లేకుండా చూడాలన్నారు. అలాగే రహదారికి దూరంగా భక్తులకు ఆటంకం కలగకుండా వ్యాపార సముదాయాలు ఉండేలా చూడాలని అధికారులను ఆమె ఆదేశించారు. అంతకుముందు గ్రామస్తులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పలుమార్లు గ్రామాన్ని సందరిశంచడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఇలాంటి కలెక్టర్ ఇదే చూడటం అనే వారు ప్రశంసించారు. అలాగే స్థానిక తహశీల్దార్ షేక్ ఇబ్రహీం కూడా రహదారులు వెడల్పుగా బాగా సహరించాలని ప్రజలు సభలో ప్రశంసించారు.

### 500 మంది పోలీసులు 66 బస్సులు ..

పోలమాంబ జాతర సందర్భంగా పోలీస్‌శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తుందని జిల్లా ఎస్పీ మాదవరెడ్డి తెలిపారు. నిరంతర డ్రోన్ పర్యవేక్షణతో పాటు సుమారు 500మంది పోలీసులతో గట్టి బందో బస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సిసి కెమోరాలు పర్యవేక్షణలో పటిష్టంగా నిఘా కూడా ఉంటుం దన్నారు. పోలీస్ మొబైల్ వెహికల్స్‌తో పాటు సివిల్ యూనిఫాంలో తన సిబ్బంది రౌండ్ ది క్లాక్ లాగే భద్రపై పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఆర్టీసీ అధికారులు ఎప్పటి మాదిరిగా మన్యం జిల్లా లోని డిపోలతో పాటు విజయనగరం డిపో నుంచి కూడా 66 బస్సులు నడిపేలా చర్యలు తీసుకుం టామన్నారు. ప్రతి ఐదు నిముషాలకు ఆయా డిపోల నుంచి బస్సులు బయలుదేరేలా చూస్తామని తెలిపారు.

## ఎంఎల్‌సి ఎన్నికల తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

**నెల్లిమర్ల, డిసెంబరు 30 ప్రభాతవార్త**



వచ్చే ఏడాది మార్చిలో జరుగునున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితాను స్థానిక తహసీల్దార్‌కార్యాలయం వద్ద ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు సోమవారం నోటీసు బోర్డులో వేలాడదీశారు ఈ కార్యక్రమంలో హెడ్‌డిటి రవిశంకర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC - C5/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.
ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన ఫిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు ఫిరాస్తి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
| --- | --- | --- |
| 1 | Sri Mukkavilli Suresh Kumar, G.L.No: 92290 (A) S/o. (late) M Visweswara Rao. Cell: 9390865398 / 9398685495 / 9394636252 / 6261463797 | The property which is an extent of undivided and unspecified site of 30 Sq.yards out of 440 Sq.Yards of RCC Roofed building under the name and style of "VENKATA RAMANA RESIDENCY", THIRD Floor, Flat No: 401 (With plinth area of 716.88 sft including of all balconies ,common & car parking area), in R.S NO.197/2A(Part), Asst No: 8272, Situated at East Side Of Visakhapatnam to Araku Road ,1st ward, 1st Block, Near 202 colony, Kothavalasa (V&M), Vizianagaram District - 535183 Value: Rs. 21.00 Lakhs. |
| VIZIANAGARAM Date: 30.12.2024 | | Branch Manager M V N MURTY Cell: 9281029462/8555833588 |

APGVB
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం-535003

ముందస్తు అమ్మకం ప్రకటన
( సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(5) & (6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది )

టు,
దరఖాస్తుదారు : శ్రీమతి లెంక హారిక, భర్త. పతివాడ నవీన్ కృష్ణ, డోర్ నెం.8-11-3, సుస్సంబట్టి వీధి, రైల్వేస్టేషన్ రోడ్డు, విజయనగరం & అల్లూరి సీతారామరాజు నగర్-5, పెద్దతాడివాడ గ్రామం, డెంకాద మండలం, విజయనగరం జిల్లా.
సహ-దరఖాస్తుదారు : శ్రీ పతివాడ వెంకట నవీన్ కృష్ణ, తండ్రి. జగన్నాథ రావు, డోర్ నెం. 24-2/1-22, సుంకర వీధి, రామమందిరం దగ్గర, విజయనగరం & అల్లూరి సీతారామరాజు నగర్-5, పెద్దతాడివాడ గ్రామం, డెంకాద మండలం, విజయనగరం జిల్లా.
(HL - A/c No.73155156288)
సర్ / మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.16.06.2022 న డిమాండ్ నోటీసును జారీచేసినారు. తెలిపిన విధంగా లోన్ బకాయి తేది.16.06.2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.9,18,070/- (అక్షరాల తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల డెబ్బై రూపాయలు మాత్రమే) మరియు తేది.17.06.2022 నుండి వడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు సదరు స్వాధీనత నోటీసును తేది.17.11.2022 న వార్త & ది టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.16.06.2022 న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా, భోగాపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క పరిధిలో, పెదతాడివాడ రెవెన్యూ మరియు గ్రామం వద్ద గల సర్వే నెం.138/10 నందు విస్తీర్ణం 681 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న 28.37 చ॥గ॥లులోని భూమి ప్లాట్ నెం.153 మరియు 154 తో కలదు. 681 చ॥గ॥లులోని మొత్తం స్థలం హద్దులు : తూర్పు : పెదతడివాడ గ్రామం రోడ్డు, పడమర : ప్లాట్ నెం.143 మరియు ప్లాట్ నెం.144 ఖాళీ స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.152 ఖాళీ స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.155 యొక్క ఖాళీ స్థలం.
షెడ్యూల్-బి : పైన చెప్పబడిన "ఎ" షెడ్యూల్ నందు మొత్తం స్థలంలోని ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లుతో కామన్ ఏరియాతో కలిపి "బి" షెడ్యూల్ ఆస్తిలోని "ధ్యాంక్యూ టవర్స్-III" అను పేరుతో ఆర్‌సిసి స్లాబ్ భవనం రెండవ అంతస్తులోని నిర్మించిన ఆర్‌సిసి నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.306 తో కలదు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.306 యొక్క హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ప్లాట్ నెం.307.
తేది : 30.12.2024
ప్రదేశం : విజయనగరం
సం/- అధీకృత అధికారి,
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

# అరటిపండ్లుగెలలపై విషపూరిత ద్రావణం

**ఆదివారం సంతలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తులు -పట్టించుకోని అధికారులు**



ప్రభాతవార్త-కంచిలి

కంచిలి మండలం ఆదివారం సంత వద్ద అరటి పండ్లు గెలలపై వ్యాపారస్తులు విషపూరిత ద్రావణం పిచికారి చేస్తూ జోరుగా అరటిపండ్లు వ్యాపారం సాగిస్తున్నారు. ఆదివారం సంతకు కోస్తా జిల్లాల చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పదుల సంఖ్యలో లారీలపై ప్రతిరోజు అరటి పండ్లను ఆ ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులు తీసుకు వచ్చి ఆదివారం సంతలో కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, సోంపేటతో పాటు ఒరిస్సా ప్రాంతాలకు చెందిన వ్యాపారస్తులకు అమ్మకాలు జరుపుతుంటారు. అయితే కోస్తా ప్రాంతం నుంచి పచ్చి అరటికాయ గెలలను తీసుకు వచ్చి ఇక్కడ అమ్మకాలు సాగిస్తుంటారు. వ్యాపారస్తులు వెంటనే అమ్మకాలు జరగాలనే ఉద్దేశ్యంతో ఈ అరటి కాయల గెలలపై విషపూరిత ఎథిఫోన్ 39% ద్రావణాన్ని పిచికారి చేస్తున్నారు. ఇలా పిచికారి చేయడం వల్ల అరటికాయలు ఒకటి రెండు రోజుల్లో పసుపురంగులోకి మారిపోతాయి. బయటకు పసుపు రంగుగా మారిపోయినట్టుగా కనిపించినప్పటికి లోపల మాత్రం గట్టి కాయగా ఉంటుంది. ఇది తిన్న ప్రజలు అనారోగ్యం పాలై క్యాన్సర్ బారిన పడే పరిస్థితి ఏర్పడుతుంది. అయితే అరటిపండ్లు వ్యాపారస్తులు మాత్రం బయటకు కనిపించకుండా ఈ ఎథిపోన్ విషపూరిత ద్రావణాన్ని దొంగచాటుగా అరటి గెలలపై పిచికారి చేస్తుంటారు. ఇంత తంతు జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తుండడం గమనార్హం.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కంచిలి జాతీయ రహదారి పక్కనే ఉన్న పబ్జీ దాబా సమీపంలో వ్యక్తి మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కంచిలి మండలం బాసుబంజిరికి చెందిన బొండాడ రామారావు (45) విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సోమవారం ఉదయం మేకల ఆహారం కోసం పబ్జీ దాబా సమీపంఓని పొలానికి వెళ్లారు. చెట్టు కొమ్మలు కోస్తుం దగా విద్యుత్ తీగ తగిలి కరెంట్‌షాక్‌కు గురయ్యాడు. ఈ ఘటనలో రామారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ఘటనపై స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. రామారావు మృతితో అతని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో బాసుబంజిరిలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఘనంగా విద్యా వైజ్ఞానిక సదస్సు

వీరఘట్టం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండలస్థాయి విద్యావైజ్ఞానిక సదస్సు పూర్తిస్థాయిలో విజయవంతమైంది. మండల విద్యాశాఖాధికారులు గౌరుయుడు, ఆనందరావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో 8 అంశాలు, 3 విభాగాలు (మొత్తం 41 ప్రాజెక్ట్స్)లో ప్రదర్శనలు నిర్వహించారు. ఇందుకు సంబంధించి టీచర్స్ విభాగంలో నడుకూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు వి.ముద్దులమ్మ ప్రదర్శించిన ఎయిర్ కూలర్ అనే ప్రాజెక్టుకు ప్రథమ స్థానం లభించిందన్నారు. అలాగే వ్యక్తిగత విభాగానికి సంబంధించి కంబరవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి చదువుతున్న ఏ.ఋషి ప్రదర్శించిన వరి పొదుపు కోసం సమస్య పరిష్కారం అనే ప్రాజెక్టుకు ప్రథమస్థానం లభించింది. విద్యార్థుల గ్రూప్ ప్రదర్శనలో భాగంగా తలవరం హైస్కూల్‌కు చెందిన పి.గోవిందరావు, ఎల్.దినేష్‌లు ప్రదర్శించిన మోటార్ లేకుండా నీటి పంపు అనే ప్రాజెక్టుకు ప్రథమ స్థానం లభించిందని అన్నారు. వీటితో పాటు 9, 10 తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా ఇందులో వండువ హైస్కూల్‌కి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి కె.హరిణి అలాగే నీలానగరం హైస్కూల్‌కు చెందిన వి.కుమారస్వామిలు తమ ప్రతిభను కనబరిచారు.అదే విధంగా 10వ తరగతి విభాగంలో నర్సిపురం గోర హైస్కూల్ విద్యార్థి వి.శివ ప్రథమస్థానంలో నిలిచారన్నారు. ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులందరూ తమ ప్రాజెక్టులతో జనవరి మూడో తేదీన పార్వతీపురం డివిఎం స్కూల్‌లో జరగబోయే జిల్లాస్థాయి ప్రదర్శనకు హాజరు కావాలని ఎంఈఓ ఆనందరావు కోరారు. న్యాయ నిర్ణేతలుగా కే.కేశవరావు (బిటివాడ) జి.శ్రీనివాసరావు (వీరఘట్టం), జి.రామారావు (తలవరం), బి.అచ్యుతరావు (కత్తుల కవిటి) వ్యహరించారన్నారు. అలాగే మండలంలో గల అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మరియు 3 ప్రాథమికోన్నత పాఠశాలలు పాల్గొనగా స్థానిక ప్రధానోపాధ్యాయులు కె.పి.నాగమణి మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంఆర్‌సి, సిఆర్‌ఎంటిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగ్రీవెన్స్ వినతులు సత్వర పరిష్కారం

సీతంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏలో నిర్వహిస్తున్న ప్రజాగ్రీవెన్స్‌లో స్వీకరిస్తున్న వినతులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఐటీడీఏ ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజాగ్రీవెన్స్‌లో వచ్చిన 27 వినతులు పరిష్కరించడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, సిడిపిఓ రంగ లక్ష్మి, డీఈ సింహాచలం, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులను శిక్షించాలి



ఆముదాలవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త

న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులను శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కనితి విజయలక్ష్మిభాయి అన్నారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లా మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో న్యాయవాది వి.వి.శేషాద్రిపై అప్రజాస్వామికంగా ప్రవర్తించారని ఈ వేధింపుల వలన న్యాయవాది గుండెపోటుతో మృతి చెందడం తీవ్రంగా విచారించదగ్గ విషయమని అన్నారు. న్యాయవాది శేషాద్రిని సివిల్ కేసు విచారణ పేరుతో పోలీస్‌స్టేషన్‌కు పిలిచి మానసిక క్షోభకు గురి చేయగా ఆయన అక్కడే మృతి చెందారని, పోలీసుల దాష్టికానికి ఇది పరాకాష్ట అని పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈఘటనకు బాధ్యులైన పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాధు ధనుంజయరావు, జి.ప్రభాకరరావు, కె.త్రినాథరావు, తమ్మినేని అన్నమనాయుడు, కె.వి.రమణమూర్తి, కార్యదర్శి అల్లాడ విజయ్‌కుమార్, పి.మోహనరావు, హెచ్.అచ్చంనాయుడు, ఎస్.ప్రసాదరావు, వి.రాజేశ్వరరావు, బి.గోవిందరావు, బి.మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విజ్ఞానంతో అన్ని రంగాలలో రాణించాలి

కవిటి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలో శనివారం ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం మండలస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీ మండల విద్యాశాఖాధికారులు ధనుంజయ మజ్జి మరియు కె.చిట్టిబాబు నిర్వహించారు. ఈ ప్రదర్శనకు గ్రూప్ విభాగంలో 16, విద్యార్థులు వ్యక్తిగతంగా 15 మరియు టీచర్ విభాగంలో 5 ప్రాజెక్టులతో హాజరయ్యారు. వీరిలో మండలస్థాయి విజేతలుగా విద్యార్థి వ్యక్తిగతం విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ఢిల్లీశ్వరి, గ్రూప్ విభాగంలో ముత్యాలపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మురహరి, సిద్దార్ద్, టీచర్ విభాగంలో కొత్తకొజ్జిరియా ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు త్రివేణి మొదటి బహుమతులు సాధించారు. వీరు త్వరలో జిల్లాస్థాయిలో జరగబోవు వైజ్ఞానిక ప్రదర్శనకు వెళ్లనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి తెలిపారు. ఈ ప్రదర్శనకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెందాళం మల్లేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో వ్యాపారి బలి

రాజాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కురుమేటి వెంకట దుర్గాప్రసాద్ ఆర్టికల్స్ షాప్ నిర్వహిస్తూ సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడి 8.96 లక్షలు పోగొట్టుకున్న వైనం రాజాం పట్టణంలో డోలపేటలో చోటు చేసుకుంది. ఈ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మోసపోయానంటూ బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ కె.అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 31న అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం : ఎస్సై



కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

యువత డిసెంబర్ 31 రాత్రి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోటబొమ్మాళి ఎస్సై వై.సత్యనారాయణ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలు కంటే ముందు రోజు జరుపుకునే థర్టీఫస్ట్ నైట్‌లో యువత తాగిన మైకంలో అత్యుత్సాహం ప్రదర్శించకుండా ఎవ్వరికి ఇబ్బంది లేకుండా రాత్రి 12.30 లోపల వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31న నూతన సంవత్సర వేడుకలు ముగిసేంత వరకు పూర్తిస్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, అందులో పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకి వచ్చి డ్రింక్ చేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల్లో ఎవరూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భంగం కలిగిస్తే ఉపేక్షించమని అన్నారు.

# బాలిక సంరక్షణ పథకం బాండ్స్ ఇవ్వలేదంటూ ఆర్డీఓకి ఫిర్యాదు



కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలం చిట్టివలస పంచాయతీ భగీరధపురం గ్రామానికి చెందిన మెట్ట లలితకుమారి సోమవారం టెక్కలి ఆర్‌డిఓ కార్యాలయంలో బాలిక సంరక్షణ పథకం బాండ్స్ ఇవ్వలేదని ఆర్‌డిఓ ఎన్.కృష్ణమూర్తికి ఫిర్యాదు చేశారు. తమకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టారని, అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు ఆడపిల్లలు ఉంటే వారికి బాలికా సంరక్షణ పథకం కింద ఆ పిల్లల వయస్సు 18 వచ్చే సరికి 60వేలు ఇవ్వనుందని ప్రకటించారు. అయితే నేను పథకానికి 2011లో ధరఖాస్తు చేయగా ప్రొసిడింగ్ పేపర్ ఇచ్చారు కాని దానికి సంబంధించి ఎల్ఐసి బాండ్స్ ఇవ్వలేదని ఆర్డీఓకి ధరఖాస్తు రూపంలో ఫిర్యాదు చేశారు. ఆర్డీవో స్పందిస్తూ వెంటనే ఐసిడిఎస్ పిఓతో మాట్లాడి ఈ సమస్య పరిష్కరించాలని అన్నారు.

# విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల మేధాశక్తికి తోడ్పడతాయి : ఎంఈఓ



కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల మేధోశక్తికి, అభివృద్ధికి తోడ్పడతాయని మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తిలకించారు. ఈ పోటీలలో వ్యక్తిగత కేటగిరిలో గెలుపొందిన మండలం లఖందిడ్డి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, బృంద కేటగిరిలో జర్జంగి పాఠశాలకు చెందిన విద్యార్థులు, టీచర్ కేటగిరిలో కురుడు పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయం సాధించారు. వీరు జిల్లాస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పోటీలకు స్థానిక జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎం.సోమేశ్వరరావు, వై.మాధవిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీతంపేటలో ప్రశాంతంగా పీసా ఎన్నికలు

సీతంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త



సీతంపేట సచివాలయంలో సోమవారం జరిగిన పీసా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా టి.శ్రీను, కార్యదర్శిగా కొండ గౌరె గోపి ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల పాలకొండ నియోజకవర్గం ఐటిడిపి ఇన్‌చార్జ్ హిమకర పవన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సర్పంచ్ కళావతి, మండల వైస్ చైర్మన్ కె.సరస్వతి, వైస్ ప్రెసిడెంట్ పాలవలస సుజాత, హిమరక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కంచిలి జెడ్పీహెచ్‌ఎస్‌లో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు



కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కంచిలి జెడ్పీహెచ్‌ఎస్‌లో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు సోమవారం నిర్వహించడం జరిగింది. మండలంలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల నుంచి 80 ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రాజెక్టులలో వ్యక్తిగతం, సమూహం, టీచర్ విభాగాల్లో పాల్గొనడం జరిగింది. వ్యక్తిగత విభాగంలో ప్రథమస్థానం రుద్రప్రకాష్ మహంతి (జెడ్పీహెచ్ఎస్ ముండల), ద్వితీయ స్థానం కె.కీర్తి (కేజీబీవీ జాడుపూడి), తృతీయస్థానం బి.రితిక (ఏపీ మోడల్ స్కూల్ ఎంఎస్‌పల్లి) కైవసం చేసుకున్నారు. సమూహ విభాగంలో ప్రథమస్థానం ఏపీ మోడల్ స్కూల్ ఎంఎస్‌పల్లి, ద్వితీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ కంచిలి, తృతీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ బూరగాం కైవసం చేసుకున్నారు.ఉపాధ్యాయ విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ భాగ్యలక్ష్మి బహుమతిని కైవసం చేసుకన్నారు. అత్యధిక ప్రాజెక్టులతో పాల్గొన్న విభాగంలో జెడ్పీహెచ్ఎస్ (డీజీపురం), ఏపీఆర్ఎస్‌డబ్ల్యు (కంచిలి) కైవసం చేసుకున్నారు. ఈ మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల ముగింపు కార్యక్రమంలో కంచిలి మండల విద్యాశాఖాధికారులు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కంచిలి ప్రిన్సిపాల్ జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ సైన్స్ ప్రాజెక్టులు తయారీ మరియు ప్రదర్శన అనేది ప్రతి ఒక్క పాఠశాలలో సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ దిశ నిర్దేశం చేసుకుంటూ వారిలో ఉన్న సాంకేతిక సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి దేశంకు ప్రయోజనకరమైన వ్యక్తులుగా తోడ్పడతారని సూచించారు.

# బాక్సింగ్ క్రీడాకారులకు అభినందించిన శ్రీనివాసరావు



శ్రీకాకుళం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఇటీవల ఉమ్మడి కాకినాడ జిల్లా పిఠాపురం కేంద్రంగా జరిగిన రాష్ట్ర సీనియర్ బాక్సింగ్ పురుషుల పోటీలలో జిల్లా నుంచి పాల్గొని పతకాలు సాధించిన బాక్సింగ్ క్రీడాకారులను ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకులు శ్రీసూర శ్రీనివాసరావు అభినందించి జనవరి మూడో తేదీ నుంచి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చి పతకాలతో తిరిగి రావాలని కోరారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులతో పాటు జిల్లా బాక్సింగ్ కోచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య ఉత్పత్తి ఐసిఐసిఐ ఫ్రూవిష్ విడుదల

టెక్కలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సురెన్స్ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జీవిత బీమా పరిశ్రమలో మొట్టమొదటి ఆరోగ్య ఉత్పత్తి ఐసిఐసిఐ ప్రూవిష్‌ని విడుదల చేసింది. ఐసిఐసిఐ ప్రూవిష్ రొమ్ము, గర్భాశయ ముఖద్వార, గర్భాయ క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి క్లిష్టమైన వ్యాధుల నివారణపై ఆరోగ్య కవర్ మొత్తంలో 100 శాతం తక్షణమే చెల్లిస్తోంది.

# సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ప్రతిభ

సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో సోమవారం జరిగిన మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఎంజెపిఏపి బిసిడబ్ల్యుఆర్ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు. అంపోలు దీపక్, అనజంగి శివ, హరీష్ లు ప్రదర్శించిన రెయిన్ వాటర్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట జిల్లాస్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపికైంది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు. మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు, మండలస్థాయిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# జీ తెలుగు డబుల్ బొనాంజా

అరసవిల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైందని ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయేరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31 రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుందని వీడియో ప్రతినిధి తెలిపారు. ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టలతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే అంశంతో సాగే చామంతి సీరియల్‌ను నూతన సంవత్సర కానుకగా అందిస్తోందని 'సరిగమప పార్టీకి వేళాయెరా' డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1 (బుధవారం) ప్రతిరోజూ రాత్రి 8.30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథాంశంతో చామంతి సీరియల్ ప్రేక్షకులను అలరించనుందని ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోందని యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీ గాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీ పడ్డారన్నారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించిందన్నారు.

శ్రీకాకుళం వార్త



# భూమి రికార్డులు చేసేందుకే రెవెన్యూ సదస్సులు

ఆముదాలవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త:



మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో భూముల వివరాలకు సంబంధించి రైతుల హక్కుల వివరాలు సరి చేసేందుకే ప్రభుత్వం ముందుకు వచ్చిందని అందులో భాగంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి వినతులను స్వీకరిస్తున్నామని తహశీల్దార్ ఎస్.రాంబాబు అన్నారు. సోమవారం కొత్తవలస గ్రామంలో రెవెన్యూ సదస్సును సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన గ్రామాల్లో కూడా రెవెన్యూ సంస్థలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూముల రికార్డులు రైతులు వారీగా ఉండే విధంగా ప్రక్షాళన చేసే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. నేడు భూములు వివరాలు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూముల రికార్డులు రైతులు వారీగా ఉండే విధంగా ప్రక్షాళన చేసే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. నేడు భూములు వివరాలు రెవెన్యూ రికార్డుల్లో ఒకరి పేరున పాస్‌పుస్తకాల్లో మరొకరి పేరున ఉన్నాయని దీంతో సివిల్ ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి భూముల యొక్క రికార్డుల ప్రక్షాళన చేస్తే ఇటువంటి సమస్యలు తలెత్తవని అన్నారు. అందుకే గ్రామాల్లో రైతుల ముంగిటకే వెళ్లి వారి భూములు వివరాలు సరి చేసేందుకు రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. సంవత్సరాలు గడుస్తున్నా భూముల వివరాలు పాతవారిపైనే ఉండడం గుర్తించామని అన్నారు. రెవెన్యూ సదస్సులు పూర్తయి సర్వే జరిపితే భూసమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని తద్వారా ప్రభుత్వం పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించేందుకు నిర్ణయించిందన్నారు. రైతు వారి భూములు, ప్రభుత్వ భూములుగాను నమోదు అయ్యాయని, గతంలో సర్వే జరిపి ఆ సర్వే నెంబర్ ప్రాప్తిలో ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతుల పేరుతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించి గందరగోళం సృష్టించారని రైతులు అధికారులు దృష్టికి తీసుకు వచ్చారు. ఇవన్నీ సరి చేస్తామని తహశీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు. మండల భూసర్వే స్పెషల్ డిటి మండల సర్వేయర్ బి.గోవిందరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పప్పల గోవిందరావు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# బ్యాంకు లావాదేవీలపై అవగాహన



శ్రీకాకుళం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

బ్యాంకు లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ చెల్లింపులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌బిఐ నరసన్నపేట మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ డి.మధుసూదనరావు తెలిపారు. వ్యక్తిగత సమాచారం, ఓటీపీ, ఆధార్ నెంబర్లు కోసం బ్యాంకు అధికారుల నుంచి ఎలాంటి కాల్స్ రావనీ గుర్తించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకౌంటింగ్ అండ్ టేక్సేషన్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆన్‌ది జాజ్ శిక్షణలో భాగంగా బ్యాంకు లావాదేవీలపై బ్యాంకులోనే ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలరోజుల పాటు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిజ్ఞానం పొందేలా డీవీఈఓ శివ్వాల తవిటినాయుడు ఆదేశ్యాలతో ప్రిన్సిపాల్ మరపట్ల పవన్ సూచనల మేరకు క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యాపకులు దుగ్గివలస రాంప్రసాద్, కొర్రాయి రవి తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో వస్తోన్న మార్పులు, డిజిటల్ బ్యాంకింగ్, వివిధ రకాల ధరఖాస్తులు నింపడం, డిపాజిట్, డబ్బులు బాట్వాడా చేయడం, నెఫ్ట్ ఆర్టీజీఎస్ ద్వారా నగదు బదిలీ చేయడం వంటి అంశాలపై ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల సందేహాలను చీఫ్ మేనేజర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 11 కిలోల గంజాయితో ఇద్దరు యూపీ వాసులు అరెస్ట్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఎం.తోటూరు రైల్వే గేటు వద్ద 11.430 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఉత్తరప్రదేశ్ గజాబాద్‌కు చెందిన అజయ్ (35), అలాగే బులందర్ సహర్‌కు చెందిన అజయ్(27) అనే ఇద్దరు వ్యక్తులు ఒడిశా మాణిక్యపురంనుంచి గంజాయి కొని తరలించేందుకు సిద్ధంగా ఉండగా రూరల్ ఎస్సై ఈ.శ్రీనివాసరావుకు వచ్చిన సమాచారం మేరకు వారిని అరెస్ట్ చేసి గంజాయి సీజ్ చేసినట్లు చెప్పారు. వీరిని కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

# మెట్టూరు బిట్-1లో కాలువ ఏర్పాటు కోసం కలెక్టర్‌కు వినతి

కొత్తూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరు బిట్-1 గ్రామ పంచాయతీలో పలు వీధుల నుంచి కాలువల నుంచి వెళ్లే మురికినీరు పంచాయతీ బహిరంగ ప్రదేశంలో ప్రవహిస్తూ చుట్టుప్రక్కల మురికి ఏర్పడి దుర్వాసనలు వస్తున్నట్లు సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అదపాకల శంకరరావు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వివరించారు. అలాగే దుర్వాసనల వలన ప్రజలు బయటకు వెళ్లుటకు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వీటితో పాటు తుపానుల వలన సాధారణ వర్షాల వలన ఊరి బయటకు ప్రవహించే ఈ కాలువల యొక్క నీరు బయట ప్రదేశంలో నిలిచిపోయి ఒకే ప్రదేశంలో నెలల తరబడి నిల్వ ఉండడం వలన అనేక క్రిమి కీటకాలు, దోమలు తయారవ్వడంతో ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలవుతున్నట్లు సర్పంచ్ శంకరరావు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. కావున మా పంచాయతీ యొక్క మురికినీరు, వర్షపునీరు కొరకు మా కాలనీ పక్క నుంచి కొత్తగా ఒక కాలువ ఏర్పాటు చేసినట్లయితే ఆ మురికినీరు కొంత దూరం మేర బయటకు వెళ్తుందన్నారు. తద్వారా మా పంచాయతీ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్‌కు గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సర్పంచ్ అందజేశారు.

# ఘనంగా మండలస్థాయి సైన్స్ ఫెయిర్

రేగిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలం రేగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వావిలపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి సైన్స్‌ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు వరప్రసాదరావు, ఎరకయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రేగిడి ఆముదాలవలస మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు 23 ప్రాజెక్టులతో హాజరయ్యారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో మూడు విభాగాలలో మూడు పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈ ఎంపికైన వారు జనవరి 3వ తేదీన నిర్వహించబడే జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపిక కాబడ్డారని ఎంఈఓలు వరప్రసాద్, ఎరకయ్యలు, పాఠశాల హెచ్ఎం లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, No:JC287857L, Rank: Sub (DS) **Chalapati Rao Hanumantu S/o Mallesu,** Permanent resident of village : Chavitipeta, Po: Priyagraharam, Thesil: Kotabommali, District : Srikakulam, Pin-532430. State A.P. Have Changed my wife Name and date of birth from **SURYAM** to **HANUMANTU SURYAM** and Date of Birth from **01.02.1983** to **06.08.1983** (Zero Six Zero Eight One Hundred Eighty Three) Affidavit date: **05.11.2024** for all Purpose.

# ఎపి డిప్యూటీ సిఎంతో దిల్‌రాజు

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు.. కొద్దిరోజులుగా బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కొద్దిరోజులుగా బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తన బర్త్ డే నాడు బాధ్యతలు స్వీకరించిన దిల్‌రాజు ఆ తర్వాత తాను నిర్మిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా ప్రమోషనల్ ఈవెంట్ కోసం అమెరికా వెళ్లి వచ్చారు. ఇటీవల దాదాపు 50 మంది సినీ ప్రముఖులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు దిల్ రాజు. అదే సమయంలో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఏర్పాట్లను కూడా చూసుకుంటున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన స్టార్ హీరో రామ్ చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. అనుష్క మూవీ సూపర్ అప్‌డేట్ ఇప్పుడు విజయవాడలో ఉన్న దిల్ రాజు వజ్రా మైదానంలో 256 అడుగుల రామ్ చరణ్ భారీ కటౌట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో గేమ్ ఛేంజర్ కోసం మాట్లాడారు. జనవరి 4 లేదా 5 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లో గేమ్ ఛేంజర్ ఈవెంట్‌ను నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అందుకోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలుస్తానని, ఆయన ఇచ్చిన డేట్ ప్రకారం నిర్వహిస్తామని చెప్పారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం పవన్‌తో భేటీ అయ్యారు.



మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్‌ను దిల్ రాజు కలిశారు. పలు విషయాలపై ఇద్దరూ కాసేపు చర్చించుకున్నారు. సలార్‌లో మిస్ అయినా రాజాసాబ్‌లో నిలిచింది ఏపీలో నిర్వహించనున్న గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా పవన్ ను ఆహ్వానించారు దిల్ రాజు. దానికి పవన్‌ను కూడా ఓకే చెప్పారు. తప్పక హాజరవుతానని తెలిపారు. ఈ మేరకు గేమ్‌ఛేంజర్ మేకర్స్ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. పవన్ కళ్యాణ్‌కు స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు. ఫోటో కూడా పోస్ట్ చేశారు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగాఫ్యాన్స్ ఓ రేంజ్‌లో హ్యాపీగా ఫీలవుతున్నారు. బాబాయ్ అబ్బాయ్ మూమెంట్ కోసం వెయిట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అదే ఈవెంట్‌కు మెగాస్టార్ హాజరవ్వనున్నారని, ఆఫ్యామిలీ వారసులు కూడా రానున్నట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. అదే కనుక నిజమైతే ఫ్యాన్స్‌కు పెద్ద పండగే..

# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!

జైనీ క్రియేషన్స్ పతాకంపై మూల విరాట్, పద్మ, రాజ్‌కుమార్, స్వప్న నటీ నటులుగా అమ్మ నీకు వందనం, క్యాంపస్ అంపశయ్య, ప్రణయ వీధుల్లో వంటి సామాజిక, ప్రయోజనాత్మక సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మించిన చిత్రం ప్రజాకవి కాళోజీ బయోపిక్!.. డిసెంబర్ 23న విడుదలైన ఈ చిత్రం



విజయవంతంగా ప్రదర్శింపబడుతూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణాకు చెందిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమర యోధుడు కాళోజీ నారాయణ రావు జీవితాన్ని వెండి తెరపై ఆవిష్కరించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమాను మేము ఎంతో దృఢ సంకల్పంతో రాత్రింబవళ్ళు కష్టపడి ఇష్టంగా నిర్మించడం జరిగింది. అయితే ఈ సినిమాను మేము వ్యాపార పరంగా కాకుండా కళాత్మకంగా సినిమా తీయడం జరిగింది. అందుకే ముందు భవిష్యత్ తరాలైన విద్యార్థులకు కాళోజి చరిత్ర గురించి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు థియేటర్‌లో ఉదయం ఆటను ఉచితంగా ప్రదర్శించడం జరిగింది. ఇందుకు విద్యార్థుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే మేము అనుకున్న ప్రయత్నం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉంది. చరిత్ర కలిగిన ఇలాంటి సినిమా కెరీర్ పరంగా నాకు మంచి గుర్తింపుగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి సినిమాను నాకు ఇచ్చిన చిత్ర దర్శకుడు, నా శ్రీ వారు ప్రభాకర్ జైనీకి థాంక్యూ సో మచ్ అని అన్నారు. చిత్ర దర్శకుడు ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ, మన కాలపు మహాకవి కాళోజీ సందేశం, మన విద్యార్థులకైనా చేరితే, సినిమా తీసిన ప్రయోజనం నెరవేరుతుందనే ఉద్దేశ్యంతో తెలంగాణారాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డిసెంబరు 23 నుండి రోజూ ఉదయం ఆటను స్కూలు పిల్లలకు ఉచితంగా థియేటర్లలో ప్రదర్శించడం జరిగింది. మేము ఊహించిన దాని కన్నా మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఈ సినిమా రిలీజ్‌కు సంహరించిన గవర్నమెంట్ పెద్దలకు నా ధన్యవాదాలు అని అన్నారు. నటీనటులు కాళోజీతో చిరకాలంగా సన్నిహితంగా మెదిలిన అన్వర్, పీవీ నరసింహారావు పాత్రలో వారి సోదరుడు, పీవీ మనోహర్ రావు, ప్రముఖ కవి తుమ్మూరి రామ్మోహన్ రావు, వైభవ్ సూర్య, శంకర్, మల్లికార్జున్, ప్రియ, రాధిక, నరేశ్, రజని, దేవేందర్ రెడ్డి, జమీందారు పాత్రలో ఆంధ్రప్రభ చీఫ్ ఎడిటర్ వైయస్సార్ శర్మ నటించారు. మిసెస్ ఇండియా సుష్మా తోడేటి తదితరులు. సాంకేతిక నిపుణులు, బ్యానర్: జైనీ క్రియేషన్స్, నిర్మాత: విజయలక్ష్మి జైనీ, కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రభాకర్ జైనీ.

# కన్నప్ప నుంచి హీరోయిన్ ప్రీతి ముఖుంధన్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప నుంచి ప్రతీ సోమవారం ఒక అప్డేట్ వస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్టుగానే ఈ భారీ ప్రాజెక్టు నుంచి ప్రతీ సోమవారం ఓ కీలక అప్డేట్ వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రల పోస్టర్స్ రిలీజ్ చేసి అంచనాలు పెంచిన కన్నప్ప టీం..

తాజాగా మరో బ్యూటిఫుల్ పోస్టర్ వదిలింది. ఈ సినిమాలో హీరోయిన్ ప్రీతి ముఖుంధన్ రోల్ ఎలా ఉండబోతుందో తెలుపుతూ తాజాగా బ్యూటిఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కన్నప్పలో ఆమె నెమలిగా కనిపించబోతుంది. అందంలో సహజం, తెగింపులో సాహసం, ప్రేమలో అసాధారణం, భక్తిలో పారవశ్యం, కన్నప్పను సర్వస్వం, చెంచు యువరాణి నెమలి అంటూ తాజాగా వదిలిన ఈ పోస్టర్‌పై రాసిన పదాలు ఈ క్యారెక్టర్ పట్ల క్యూరియాసిటీ పెంచుతున్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈపోస్టర్ వైరల్‌గా మారింది. కన్నప్ప చిత్రంలో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ లాంటి భారీ తారాగణం నటిస్తుంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తు న్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ధైర్య వంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మలుస్తున్న చిత్ర యూనిట్ ఏప్రిల్ 25, 2025న ఈసినిమాను రిలీజ్ చేయబోతోంది.



# మినీ స్కర్ట్ స్టైలిష్ లుక్‌లో జాన్వీ

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఎట్టకేలకు దేవర సినిమాతో బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి వచ్చింది. ఎన్టీఆర్‌కు జోడీగా నటించిన దేవర సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో ఈ అమ్మడు పెద్ద సినిమాలు చేయబోతుంది. దేవర విడుదలకు ముందే రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో మూవీలో జాన్వీ కపూర్ ఎంపిక అయ్యింది. ఆ సినిమా షూటింగ్ కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2025లోనే చరణ్‌తో జాన్వీ కపూర్ మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు దేవర 2 సినిమాలోనూ జాన్వీ కపూర్ పాత్ర పరిధి పెరగనుందనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమా ఛాన్స్‌లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు బాలీవుడ్‌ను వదలడం లేదు. తన మొదటి ప్రాధాన్యత బాలీవుడ్ సినిమాలు అన్నట్లు అక్కడే ఎక్కువ సినిమాలు చేస్తోంది. ఈ ఏడాది సైతం బాలీవుడ్ ప్రేక్షకులు ఈ అమ్మడి సినిమాలను ఆధరించలేదు. వెబ్ సిరీస్‌లతోనూ ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఏ ఒక్క సినిమాతో ఈమెకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కలేదు. హిందీలో తక్కువ పారితోషికంకు సినిమాలు చేసేందుకు ఈమె రెడీగా ఉంది. కానీ అక్కడ స్టార్ హీరోలు, పెద్ద ఫిల్మ్ మేకర్స్ ఈమెను పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో ఈమెకు సంబంధించిన ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతాయి. తాజాగా మరోసారి ఈమె తన అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఉంటారు. నిజంగానే ఈమె మంచి ఫిజిక్‌తో ఫ్యాన్స్‌ను కవ్విస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా ఫోజ్‌లు ఇస్తూ షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి మినీ స్కర్ట్‌లో అందంగా స్టైలిష్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. గతంలో ఎన్నో సార్లు చీర కట్టు ఫోటోలు, స్కిన్ షో ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఇప్పుడు ఇలా థైస్ అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది.






# నైజీరియాలో పెరిగిన హాట్ బ్యూటీ!

బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్‌కి సుపరిచితమే. యారియాన్ 2తో బాలీవుడ్‌లో లాంచ్ అయిన అమ్మడు చందు చాంపియన్‌తో మరింత ఫేమస్ అయింది. దీంతో టాలీవుడ్‌కి ప్రమోట్ అయింది. మిస్టర్ బచ్చన్‌లో మాస్‌రాజా రవితేజకి జోడీగా నటించింది. కానీ తొలి సినిమా ఫ్లాప్ ఇచ్చినా నటిగా పాస్ అయింది. వచ్చిన అవకాశంతో ట్యాలెంటెడ్‌గా నిరూపించుకుంది. దీంతో సొగసరికి మరో రెండు అవకాశాలు వరించాయి. ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. మరి ఈ బ్యూటీ ఎక్కడ పుట్టి పెరిగిందో తెలుసా? అమ్మడు ఔరంగాబాద్‌లో పుట్టింది. కానీ పెరగడమంతా నైజీరియాలో. ఇంటర్మీడియట్ వరకూ నైజీరియాలోనే స్కూలింగ్ పూర్తి చేసింది. అటుపై ముంబై షిఫ్ట్ అయిందిట. ఆ సమయంలోనే చదువుకుంటూనే మోడలింగ్ మొదలు పెట్టినట్లు తెలిపింది. డెయిరీ మిల్క్ యాడ్‌తో మంచిపేరు రావడంతో అమ్మడికి సినిమా ఛాన్సులు వచ్చినట్లు వెల్లడించింది. సాధారణంగా ధనవంతులంతా అభివృద్ధి చెందిన దేశాల్లో చదువుకుంటారు. అక్కడేస్థిరపడటానికి చూస్తారు. కానీ భాగ్య శ్రీ మాత్రం ఆర్థికంగా వెనుకబడిన దేశంలో స్కూలింగ్ పూర్తి చేయడం అన్నది ఇంట్రెస్టింగ్. అదీ భారత్ ముంబై నుంచి నైజీరియా వెళ్లడం విశేషం. మరి ఆ ప్రయాణం వెనుక ఇంకేదైనా స్టోరీ ఉందా అన్నది తెలియాలి. ఇక టాలీవుడ్‌లో భాగ్యశ్రీ లైనప్ చూస్తే ప్రస్తుతం దుల్కర్ సల్మాన్, రానా నటిస్తోన్న కాంతలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది భాగ్యశ్రీకి రెండవ సినిమా. ఇటీవలే మూడవ ప్రాజెక్ట్ కూడా ఖాతాలో వేసు కుంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా మైత్రీమూవీ మేకర్స్ ఓ సినిమా నిర్మిస్తుంది. ఇందులో రామ్‌కి జోడీగా భాగ్యశ్రీని ఎంపికచేసారు. ఈ రెండు సినిమా విజయాలు అమ్మడకు కీలకంకానున్నాయి. ఎంత గొప్ప పెర్ఫార్మర్ అయినా టాలీవుడ్‌లో సక్సెస్ లేనిదే తదుపరి అవకాశాలు కష్టం.



# చివరిదశలో 'హరి హర వీరమల్లు' షూటింగ్

నాగ చైతన్యతో కలిసి సవ్యసాచి చిత్రంలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. ఆ సినిమా ఫలితం నిరాశ కలిగించినా వెంటనే అఖిల్ అక్కినేనితో మిస్టర్ మజ్ను సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆతర్వాత రామ్ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అగర్వాల్ నటించి తన అందంతో పాటు నటనతో మెప్పించింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూనే ఉంది. ప్రస్తుతం ఈమె చేతిలో అతి పెద్ద రెండు తెలుగు ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈమె కచ్చితంగా బ్లాక్ బస్టర్ హీరోయిన్‌గా మారబోతుంది. నిధి అగర్వాల్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో మొదటిది పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరి హర వీరమల్లు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో ప్రారంభం అయినా పవన్ రాజకీయాలతో, పరిపాలనతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయ్యింది. ఎట్టకేలకు సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. వచ్చే ఏడాది మార్చి చివర్లో సినిమాను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 2025 సమ్మర్‌లో హరిహర వీరమల్లు సినిమాతో నిధి అగర్వాల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఆమె ఫ్యాన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాతో పాటు నిధి నటిస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ రాజాసాబ్. పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో నిధి అగర్వాల్ పోషిస్తున్న పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా ఉంటుంది అంటున్నారు. ఇప్పటి వరకు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయలేదు. అయితే కచ్చితంగా రాజాసాబ్‌లో నిధి అందాలతో పాటు నటనతోనూ మెప్పిస్తుంది అనే నమ్మకంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో 2025లో నిధి అగర్వాల్ చాలా గట్టిగానే వినిపించే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. కొన్ని కారణాల వల్ల గత రెండేళ్లుగా సినిమాలతో రాలేక పోయిన నిధి అగర్వాల్ ఇకపై వరుసగా ఏడాదికి మూడు నాలుగు సినిమాలతో వచ్చే విధంగా ప్లాన్ చేసుకుంటుంది. 2025లో అన్ని అనుకున్నట్లుగా జరిగితే, హరిహర వీరమల్లు హిట్ అయ్యి మంచి పేరును సొంతం చేసుకుంటే మూడు నాలుగు సినిమాలకు సైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ స్థాయిలో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటిస్తుందేమో చూడాలి. వచ్చే ఏడాది ఆమెకు చాలా స్పెషల్ మాత్రమే కాకుండా ఆమె సినిమాలతో అన్ని భాషల్లోనూ సందడి చేసే అవకాశం ఉంటుంది. 2025 ఇంకా ఎలా ఆమెకు స్పెషల్‌గా నిలుస్తుందో చూడాలి.



# ఏప్రిల్ 18న 'ఘాటీ' విడుదల

డైరెక్టర్ క్రిష్, అనుష్క ప్రధాన పాత్రలో ఘాటీ అనే ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా వచ్చే యేడాది ఏప్రిల్ 18వ తేదీన రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే, 80 శాతం షూటింగ్ ను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఆల్ రెడీ మొదలైంది. ఇక వచ్చే షెడ్యూల్‌లో ఈ సినిమా క్లైమాక్స్‌ను షూట్ చేయడానికి సన్నాహాలు చేసున్నారు క్రిష్. ఈ క్లైమాక్స్ షూట్ పూర్తి అయ్యాక, అనుష్క తన పాత్రకు డబ్బింగ్‌ను కూడా పూర్తి చేస్తారట. ఈ క్లైమాక్స్ షూట్‌ను జనవరి ఎండింగ్‌లో తీసే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం అనుష్క మలయాళంలో ఓ సినిమా చేస్తుంది. ఆ సినిమాతో పాటు ఘాటీ సినిమాలో మాత్రమే అనుష్క నటిస్తోంది. ఇక ఈ చిత్రం థియేటర్‌లో రిలీజ్ అయిన తర్వాత ఘాటీ అమెజాన్‌లోకి రానుంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా మూవీగా మేకర్స్ రూపొందించారు. ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ బ్యానర్లు సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి.



# 'గేమ్‌ఛేంజర్' ట్రైలర్ రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో ఆర్‌సీ యువశక్తి ఆధ్వర్యంలో విజయ వాడలో రామ్ చరణ్ భారీ కటౌట్‌ను ఆవిష్కరించారు. 256 అడుగుల ఎత్తైన ఈ కటౌట్ లాంచ్ ఈవెంట్‌కు దిల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం..ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, గేమ్ చేంజర్ ట్రైలర్ నా ఫోన్‌లో ఉంది. కానీ అది మీ (ఆడియెన్స్) వద్దకు రావాలంటే ఇంకా మేం చాలా పనిచేయాల్సి ఉంది. ఇప్పుడు ట్రైలర్‌లే సినిమా స్థాయిని నిర్ణయిస్తున్నాయి. అందుకే ఈ ట్రైలర్‌ను కొత్త ఏడాది సందర్భంగా అంటే జనవరి 1న మీ ముందుకు తీసుకు వస్తున్నాం. సినిమా అంటేనే విజయవాడ. ఇక్కడ రామ్ చరణ్ భారీ కటౌట్‌ను రివీల్ చేయడం ఆనందంగా ఉంది. చిరంజీవి మీద 40, 50 ఏళ్ల నుంచి మీ అభిమానం అలానే ఉంటోంది. చిరంజీవి నుంచి మనకు పవర్ స్టార్, మెగా పవర్ స్టార్, బన్నీ, సాయి ధరమ్ తేజ్ ఇలా చాలా మందిని అందించారు. ఇలా అందరికీ మెగా ఫ్యాన్ సపోర్ట్ ఉంటూనే వస్తోంది. అమెరికాలో చేసిన ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ఇక ఇప్పుడు డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఈవెంట్ చేయాలని అనుకుంటున్నాం. ఆ విషయం గురించి మాట్లాడేందుకు ఇక్కడకు వచ్చాను. ఆయన ఇచ్చే డేట్‌ను బట్టి ఈవెంట్ఎప్పుడు? ఎక్కడ? అనేది ఫిక్స్ అవుతాం. ఈ ఈవెంట్ మాత్రం మామూలుగా ఉండకూడదు. చరిత్ర క్రియేట్ చేసేలా ఉండాలి. ఇటు వచ్చే ముందే చిరంజీవి గారికి ఫోన్ చేశాను. అప్పుడు సినిమా చూశారు కదా, ఇప్పుడు పూర్తిగా కంప్లీట్ అయింది. మరోసారి సినిమా చూడండి అని అడిగాను. వాళ్లు అక్కడ సినిమా చూడటం స్టార్ట్ చేశారు. నేను ఇక్కడకు బయల్దే రాను. ఇక్కడకు వచ్చిన వెంటనే చిరంజీవి ఫోన్ చేశారు. ఈ సంక్రాంతికి మామూలుగా కొట్టడం లేదు అని ఫ్యాన్స్‌కు చెప్పండి అని చిరంజీవి అన్నారు. మెగా పవర్ స్టార్‌లో మెగాని, పవర్‌ని చూస్తారు. నాలుగేళ్ల క్రితం శంకర్ కథ చెప్పినప్పుడు ఏం ఫీల్ అయ్యానో, చిరంజీవి ఒక్కో సీన్ గురించి చెబుతూ ఉంటే అదే ఫీల్ అయ్యాను. చాలా సంతోషంగా అనిపించింది. జనవరి 10న మీరు రామ్ చరణ్ నట విశ్వ రూపాన్ని చూడబోతోన్నారు. ఐఏఎస్ ఆఫీసర్‌గా, కొద్దిసేపు పోలీస్ ఆఫీసర్‌గా, ఇంకొద్ది సేపు రాజకీయ నాయకుడిగా కనిపించబోతోన్నారు. శంకర్ మార్క్ కచ్చితంగా కనిపిస్తుంది. ఐదు పాటలు బిగ్ స్క్రీన్ మీద దేనికదే అన్నట్టుగా ఉంటుంది. 2 గంటల 45 నిమిషాలు మాత్రమే ఉండాలని నిడివి విషయంలోనూ శంకర్‌తో మాట్లాడాను. అంతే నిడివిలో శంకర్ గారు అద్భుతంగా కట్ చేసి ఇచ్చారు. సినిమా పరిగెడుతూనే ఉంటుంది.



# టి 20 సిరీస్ న్యూజిలాండ్ కైవసం



**ఢిల్లీ:** శ్రీలంకతో జరిగిన రెండో టీ20 సరిస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ 2-0తో కైవసం చేసుకుంది. మౌఇంట్ మాంగనూయే వేదికగా సోమవారం జరిగిన రెండో టీ20లో శ్రీలంకపై 45 పరుగుల తేడాతో న్యూజిలాండ్ గెలుపొందింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంద. మ్యాచ్ ఆరంభంలో టాస్ గెలిచిన శ్రీలంక న్యూజిలాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. టిమ్ రాబిన్సన్ (41), మార్క్ చాప్మన్ (42), మిచెల్ హే(41 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్ రవీంద్ర 1, గ్లెన్ ఫిలిప్స్ 23, డారిల్ మిచెల్ 18 పరుగులు చేసి ఔటయ్యారు. ఆఖర్లో మిచెల్ హే మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో న్యూజిలాండ్ గౌరవప్రదమైన స్కోర్ చేసింది. లంక బౌలర్లలో వనిందు హసరంగ 2 వికెట్లు పడగొట్టగా, నువాన్ తుషార, మతీశ పతిరణ తలో వికెట్ దక్కించుకున్నారు. 187 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. జేకబ్ డఫీ (4-0-15-4) 4 వికెట్లు తీసి లంక పతనాన్ని శాశించాడు. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ తలో 2, మైఖేల్ బ్రేస్ వెల్, జకరీఫోల్క్స్ చెరో వికెట్ దక్కించుకున్నారు. లంక ఇన్నింగ్స్‌లో కుసాల్ పెరీరా (48) టాప్ స్కోరర్గా నిలువగా, పథుమ్ నిస్సంక (37), చరిత్ అసలంక (20), కుసాల్ మెండిస్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కమిందు మెండిస్ (7), అవిష్క ఫెర్నాండో (5), వనిందు హసరంగ (1), మహీశ్ తీక్షణ (0), బినుర ఫెర్నాండో(3), మతీశ పతిరణ (0) విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడో టీ20 నెల్సన్ వేదికగా వచ్చే ఏడాది జనవరి2న జరుగనుంది.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో.. ఫైనల్‌కు దక్షిణాఫ్రికా



**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడవ ఎడిషన్ ఫైనల్ రేసు ఉత్కంఠగా సాగింది. దక్షి ణాఫ్రికా 2 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించింది. తేడాతో విజయం సాధించి తొలిసారి టైటిల్ మ్యాచ్‌కు టిక్కెట్‌ను బుక్ చేసుకుంది. సెంచూరియన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లోనాలుగో రోజు, కగిసో రబడ, మార్కో జాన్సన్ 9వ వికెట్‌కుఅజేయంగా 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో దక్షి ణాఫ్రికా ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించింది. గెలిచిన మ్యాచ్‌లో ఓడిపోయిన పాకిస్థాన్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో కగిసో రబడ, మార్కో జాన్సన్‌ల అద్భుత భాగస్వామ్యం దక్షి ణాఫ్రికాకు విజయాన్ని అందించింది. ఈ విజయంతో ఆఫ్రికా జట్టు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. ఈ ఫైనల్ టిక్కెట్ కోసం మూడు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. తాజాగా దక్షి ణాఫ్రికా జట్టు ఫైనల్ రేసులో దూసుకెళ్లింది. థెంబా బావుమా నేతృత్వంలోని జట్టు పాకిస్థాన్‌పై సాగిన మ్యాచ్‌లో కేవలం 2 వికెట్ల తేడాతో ఓడించి అనూహ్యంగా ఫైనల్స్‌లో ప్రవేశించింది. కాగా రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో ఒకే ఒక్క మ్యాచ్ గెలిచినా, ఆఫ్రికా జట్టు డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు చేరుతుంది. అందుకు తగ్గట్టు గానేతొలిటెస్టు మ్యాచ్‌లో పాక్‌ను ఓడించిన దక్షి ణాఫ్రికా జట్టు ఫైనల్స్‌కు చేరుకోవడంలో సఫలమైంది. రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్‌ను 237 పరుగులకు ఆలౌట్ చేసిన దక్షి ణాఫ్రికాకు 148 పరుగుల విజయ లక్ష్యం ఉంది. దక్షి ణాఫ్రికా సులభంగా గెలుస్తుందని అందరూ భావించారు. కానీ పాకిస్థాన్ పేసర్లు అబ్బాస్, ఖుర్రం షాజాద్ 19 పరుగులకే 3 వికెట్లు పడగొట్టి ఆఫ్రికాకు ఆరంభంలోనే షాక్ ఇచ్చారు. నాలుగో రోజు ఈ జోడీ 27 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అబ్బాస్ ధాటికి దక్షి ణాఫ్రికా తర్వాతి 11 బంతుల్లో 3 వికెట్లు కోల్పోయింది. వరుస బంతుల్లో డేవిడ్ బెడింగ్‌హామ్, కార్బిన్ బోష్‌లను అవుట్ చేయడం ద్వారా అబ్బాస్ మొదటిసారిగా ఒక టెస్టులో 6 వికెట్లు తీశాడు. దీంతో దక్షి ణాఫ్రికా కేవలం 99 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. ఇక్కడి నుంచి మార్కో జాన్సన్‌కగిసో రబడ చిరస్మరణీయ భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించారు.




# ప్రో కబడ్డీ ఛాంపియన్ హర్యానా

**ఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పికెఎల్)-2024, సీజన్ 11 ఫైనల్‌లో తొలి టైటిల్‌ను హర్యానా గెలుకుంది. ఫైనల్‌లో 32-23 తేడాతో హరియాణా స్టీలర్స్ పట్నా పైరేట్స్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. హర్యానా రైడర్స్ ను కట్టడి చేయడంలో పాట్నా పైరేట్స్ విఫలమైంది. మొదటినుంచి వాళ్ల ఎత్తులకు పై ఎత్తులు వెయ్యలేకపోయింది. అంతకు ముందు హర్యానా స్టీలర్స్ 28-25తో యుపీ యోధాస్‌పై గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించగా, పాట్నా పైరేట్స్ 28-32 తేడాతో దబాంగ్ ఢిల్లీ కెసిని ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ప్రో కబడ్డీ చివరి సీజన్‌లో హర్యానా స్టీలర్స్ ఫైనల్‌కు అర్హత సాధించింది 28-25తో పుణెరి పల్టాన్‌తో ఓడిపోయి టైటిల్‌ను గెలుచుకోవడంలో విఫలమైంది. కేవలం మూడు పాయింట్ల తేడాతో ఫైనల్ మ్యాచ్లో ఓడిపోయి టైటిల్ మిస్ చేసుకుని హర్యానా. కానీ ఇప్పుడు గతంలో చేసిన తప్పిదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తపడ్డ హర్యానా ఈ సారి పాట్నాను చిత్తు చేసింది. సమ్మిట్ క్లాష్‌లో రైడర్ శివమ్ తొమ్మిది పాయింట్లు సాధించడంతో ప్రో కబడ్డీ లీగ్ 11 ఎడిషన్ గ్రాండ్ ఫినాలేలో హర్యానా విజయం కైవసం చేసుకుంది. ఆజట్టులో శివమ్ 9పాయింట్లు, మహ్మద్ రెజా7 పాయింట్లు, వినయ్ 6 పాయింట్లతో పాయింట్లు సాధించి దుమ్ము లేపారు. మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన పాట్నా పైరేట్స్ ఈ టోర్నీలో నాలుగో టైటిల్‌ను గెలుచుకోలేకపోవడం విశేషం. ఈసారి గెలిచి నాలుగవ టైటిల్ ఎగరేసుకుపోవాలని చివరి వరకు ప్రయత్నం చేసింది పాట్నా. కానీ వాళ్ళ ప్లాన్ ఎక్కడ కూడా వర్క్ అవుట్ కాలేదు. గత సీజన్లో రన్నరప్‌గా నిలిచిన హర్యానా స్టీలర్స్ ఈసారి కప్ గెలవడం గమనార్హం. ఈ ఫైనల్స్‌లో శివం పటారెతో పాటు మహమ్మద్ రేజా సాధులు, వినయ్ అద్భుతంగా తమ ఆట తీరును కనబరిచారు. ఈ నేపథ్యంలోనే మొదటిసారి హర్యానా ప్రో కబడ్డీ టైటిల్ గెలుచుకోవడం జరిగింది.

# భారత్ 155 పరుగులకే ఆలౌట్

## ఆస్ట్రేలియాదే నాలుగో టెస్ట్

## ఆఖరి టెస్టు 3 నుండి సిడ్నిలో




**ఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరేందుకు అత్యంత కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ బాక్సింగ్ డే నాలుగో టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. నాల్గవ రోజు టీమిండియాను ఫాలో అన్ ప్రమాదం నుండి కాపాడడనే అందరి ప్రశంసలు పొందిన తెలుగు ప్లేయర్ నితీశ్ కుమార్‌రెడ్డి ఐదో రోజు ఘోరంగా విఫలమయ్యాడు. మెల్‌బోర్న్ టెస్టులో చివరి రోజైన సోమవారం 340 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా చివరకు 155 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఆఖరి వరకు డ్రా కోసం భారత్ ప్రయత్నించినప్పటకి, ఆసీస్ బౌలర్లు అద్భుతంగా రాణించడంతో ఓటమి చవిచూడక తప్పలేదు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. లక్ష్య ఛేదనలో ఆరంభంలోనే టీమిండియా బ్యాటర్లకు ఆస్ట్రేలియా బౌలర్లు బిగ్ షాకిచ్చారు. ఆసీస్ బౌలర్ల వ్యూహంతో 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. ఈ సమయంలో యశస్వీ జైశ్వాల్, రిషబ్ పంత్ అద్భుతమైన ఇన్నింగ్స్ను ఆడారు. వీరిద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ క్రీజులో నిలబడ్డారు. తొలి సెషన్‌లో 3 వికెట్లు కోల్పోయిన భారత్, రెండో సెషన్‌లో మాత్రం జైస్వాల్, పంత్ విరోచిత పోరాటంవల్ల ఒక్క వికెట్ కూడా కోల్పోలేదు. కానీ మూడో సెషన్లో మాత్రం ఆసీస్ బౌలర్లు తిరిగి పంజా విసిరారు. అప్పటి వరకు కుదురుగా ఆడిన పంత్, ఆసీస్ పార్ట్‌టైమ్ బౌలర్ ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించి తన వికెట్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత నుండి భారత వికెట్ల పతనం మొదలైంది. జడేజా, నితీశ్‌రెడ్డి వచ్చిన వారు వచ్చినట్లు గానే పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓ వైపు వికెట్లు పడతున్నప్పటికి జైశ్వాల్ తన విరోచిత ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి మ్యాచ్‌ను డ్రాగా ముగించేందుకు ప్రయత్నించాడు. కానీ వివాదస్పద రీతిలో జైశ్వాల్ ఔట్ అవ్వాల్సి వచ్చింది. దీంతో భారత్ ఓటమి లాంఛనమైంది. భారత బ్యాటర్లలో జైశ్వాల్ 208 బంతుల్లో 84 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, 104 బంతుల్లో 30 పరుగులు చేసి రిషబ్ పంత్ పర్వాలేదనిపించాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ రోహిత్ శర్మ 9 పరుగులు, విరాట్ కోహ్లీ 5 పరుగులు, రవీంద్ర జడేజా 2 పరుగులు, నితీష్ కుమార్‌రెడ్డి 1 పరుగు, వాసింగ్టన్ సుందర్ 5 పరుగులు, ఆకాశ్ దీప్ 7 పరుగులు చేసి సింగిల్ డిజిట్‌కే పరిమతం కాగా, కెఎల్ రాహుల్, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటయ్యారు. ఇక ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 3 వికెట్లు, కమ్మిన్స్ 3 వికెట్లు పడగొట్టగా, స్టార్క్, హెడ్ చెరో వికెట్ సాధించారు. కాగా అంతకు ముందు ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి భారత్ ముందు 340 పరుగుల టార్గెట్‌ను కంగారులు ఉంచారు. ఆ లక్ష్యాన్ని ఛేధించడంలో భారత్ చతికలపడింది. ఇక ఇరు జట్ల మధ్య ఆఖరి టెస్టు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా వేదికగా ప్రారంభం కానుంది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు..

# భారత్‌కు ఒక్కటే దారి

## ఆఖరి సిడ్నీ టెస్ట్‌లో కచ్చితంగా గెలవాలి

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన పోరులో ఓటమి పాలు కావడంతోవరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు చేరే విషయంలో టీమిండియా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆస్ట్రేలియాకు తాజా విజయంతో ఫైనల్ చేరే అవకాశాలు మరింత మెరుగయ్యాయి. ప్రస్తుతం ఆసీస్ 61.46 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక డబ్ల్యూటీసీ ఈ సైకిల్‌లో భారత్ ఆడాల్సింది ఇంకో మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. టీమ్ఇండియా ప్రస్తుతం 52.78 శాతంతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఈ సిరీస్‌లో ఆఖరి టెస్టులో గెలిచినా, టీమ్ఇండియా ఫైనల్‌కు చేరాలంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. కొత్త సంవత్సరంలో ఆస్ట్రేలియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో శ్రీలంకతో ఆసీస్ రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా 0



-2 తో ఓడితే, భారత్‌కు డబ్ల్యూటీసీ ఫైన్స్‌కు వెళ్లేందుకు ఛాన్స్ ఉంటుంది. అప్పుడు భారత్ ఖాతాలో 55.26 పర్సెంటేజీ ఉంటుంది. ఆస్ట్రేలియా 53.51 శాతానికి పడిపోతుంది. అలాగే శ్రీలంక 53.85 శాతం వద్దే నిలిచిపోతుంది. అయితే ఆస్ట్రేలియాపై భారత్ ఆఖరి టెస్టులో గెలిస్తేనే ఈ సమీకరణాలు ముందుకొస్తాయి. ఒకవేళ శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు డ్రా అయితే, అప్పుడు మెరుగైన స్థానంలో ఉన్న జట్టు టాప్ 2 లోకి చేరుతుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ కచ్చితంగా గెలవడంతో పాటు, శ్రీలంకతో సిరీస్‌లో ఆస్ట్రేలియా ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా, టీమ్ఇండియా అవకాశాలు గల్లంతే. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ ఓడినా, మ్యాచ్‌ను డ్రా గా ముగించినా అధికారికంగా ఫైనల్ రేసు నుంచి టీమ్ఇండియా నిష్క్రమిస్తుంది. డబ్ల్యూటీసీ-2023-25 ఫైనల్ బెర్త్‌ను ఇప్పటికే దక్షిణాఫ్రికా ఖరారు చేసుకుంది. మరో బెర్త్ కోసం ఆస్ట్రేలియా, భారతన మధ్య పోటీ నెలకొంది.

# సెనోర్స్ ఫార్మాస్యూటికల్స్ లిస్టింగ్ ఓకే

**ముంబై, డిసెంబరు 30:** 2024 ముగియటానికి ఇంకా ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. అయితే ఇప్పటికి దలాల్ స్ట్రీట్ నష్టాలను అస్సలు లెక్కచేయకుండా ఐపీవోలు వరుసగా వస్తూ రద్దీని పెంచే స్తున్నాయి. ఈ క్రమంలో చాలా ఐపీవోలు మొదటి రోజే తమ పెట్టుబడి దారులకు ఊహించని లాభాలను తెచ్చిపెడుతూ బెట్టింగ్ వేసి వారి భవితవ్యాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. సెనోర్స్ ఫార్మా స్యూటికల్స్ కంపెనీ ఐపీవో మెయిన్ కేటగిరీలోవచ్చిన కంపెనీ ఐపీవో సోమవారం ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో ఏకకాలంలో అడుగు పెట్టింది. ఈ క్రమంలో కంపెనీ తన ఇన్వెస్టర్లకు అడుగుపెడటంతోనే భారీ లాభాలను తెచ్చి పెట్టింది. ఈ క్రమంలో షేర్లు బీఎస్ఈలో ఒక్కోటి 52 శాతం ప్రీమియం ధర రూ.593.70 వద్ద జాబితా చేయబడ్డాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఈలో స్టాక్ 53 శాతం ప్రీమియం ధర రూ.600 వద్ద గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేసింది. అయితే లిస్టింగ్ తర్వాత కొద్ది నిమిషాల్లోనే స్టాక్ ఎన్ఎస్ఈలో 1.08శాతం క్షీ ణతను చూడగా, బీఎస్ఈలో 3 శాతానికిపైగా పతనమైంది. ప్రధానంగా ఇన్వెస్టర్లు లాభాలస్వీకరణకు మొగ్గుచూపటమే దీనికి కారణం గా తెలుస్తోంది. సెనోర్స్ ఫార్మా కంపెనీ ఐపీవో మెయిన్ కేటగిరీ లో వస్తున్న ఐపీవోషేర్లు ఏకకాలంలో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టింగ్ కానున్నాయి. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.582.11 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో రూ.500 కోట్లకు ఫ్రెష్ ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా.. మిగిలిన రూ.82.11 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఐపీవో బెట్టింగ్ వేయాలనుకునే ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 24 వరకు అందుబాటులో ఉందని కంపెనీ వెల్లడించింది. ఐపీవో కోసం తమ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.372 నుంచి రూ.391గా నిర్ణయించింది. కంపెనీ తన లాట్ పరిమాణాన్ని 38 షేర్లుగా నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ ఐపీవోలో లాట్ కొనుగోలు చేయటం కోసం ప్రస్తుతం రూ.14,858 వెచ్చించాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.260.63 కోట్లను సమీకరించింది. బిడ్డింగ్ చివరి రోజున కంపెనీ ఐపీవో 93.69 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. అందుబాటులో ఉన్న ఎన్ఎస్ఈ డేటా ప్రకారం, ఐపీవోలో విక్రయానికి 85,34,681 షేర్లను అందుబాటులో ఉంచగా మొత్తం 79,95,96,646 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి.

# వచ్చే యేడాది బిగ్ ఐపిఒల సందడి

**ముంబై, డిసెంబరు 30:** స్టాక్ మార్కెట్లో ఈ యేడాది అనేక పబ్లిక్ఇష్యూలు సందడి చేశాయి. యేడాది మొదలుకొని.. క్యాలెండర్ సంవత్సరం చివరి వారం వరకు చిన్నా, పెద్దా ఐపీఒలు వస్తూనే ఉన్నాయి. ఇలా ఐపీఒల ద్వారా కంపెనీలు సమీకరించిన మొత్తం రూ.1.62 లక్షల కోట్ల పైనే. వీటికి క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్స్, రైట్స్ ఇష్యూలు అదనం. ఇవన్నీ కలుపుకొంటే ఈ ఏడాది ఈక్విటీ మార్కెట్‌ల నుంచి కంపెనీలు సమీకరించిన మొత్తం అక్షరాల రూ.3 లక్షల కోట్లు దాటింది. ఈ ఒరవడి వచ్చేయేడాదీ కొనసాగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పేరు మోసిన కంపెనీలు ఈజాబితాలో ఉన్నాయి. 2024లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఓలా




ఎలక్ట్రిక్ కంపెనీలు మార్కెట్ నుంచి నిధులు సమీకరించాయి. దాదాపు 90కంపెనీలు పబ్లిక్ఇష్యూకు వచ్చాయి. ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటార్స్ రూ.27,870 కోట్ల ఐపీఒ ఈ యేడాది అతి పెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచింది. 2022లో వచ్చిన ఎల్సీ ఐపీఒను (రూ.20,557 కోట్లు) దాటి పెద్ద ఐపీఒ రికార్డును నెలకొల్పింది. వచ్చే యేడాది ఈ రికార్డ్ చేసే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 205లో పేరు మోసిన కంపెనీలు ఐపీఒకు రానున్నాయి. అందులో దక్షి ణకొరియాకు చెందిన ఎల క్ట్రానిక్స్ ఇండియా విభాగం ఒకటి, 15బిలియన్‌డాలర్ల మార్కెట్ విల్లుతో ఐపిఒకు రానున్నట్లు సమాచారం. ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సైతం వచ్చేఏడాది ఐపీఒ కు వచ్చే అనుణం. ఇందులో భాగంగా తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఇప్పటికే లిస్టయిన హెచ్ఐ ఎఫ్‌సీ బ్యాంక్, హీరో మోటోకార్ప్, రిలయన్స్, టాటా మోటార్స్,మణప్పురం జెడ్‌ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, బ్రిగేడ్ ఎంటర్ ప్రైస్,కెనరాబ్యాంక్, గ్రీన్స్‌కాటన్‌కు చెందిన అనుబంధ సంస్థలు 2025లో ఐపీఒకు రానున్నాయి. గ్రీన్స్‌కాటన్‌కంపెనీ తన ఎలక్ట్రిక్‌వాహన విభాగం గ్రీవ్స్ఎలక్ట్రిక్‌మొబిలిటీని ఐపీఒకు తీసుకొచ్చేందుకు బోర్డు ఆమోదం ప్రకటించింది. తన ఎన్బీఎఫ్సీ విభాగం హెచ్‌బీ ఫైనాన్షియల్ సర్వీసెన్స్‌ను జాబితా బోర్డు ఓకే చెప్పింది.

# విల్మర్‌తో జాయింట్ వెంచర్‌కు అదానీ గుడ్‌బై




**ముంబై, డిసెంబరు 30:** సింగపూర్‌కు చెందిన విల్మర్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన జైంట్ వెంచర్ అదానీ విల్మర్ లిమిటెడ్ నుంచి అదానీ గ్రూప్ నిష్క్రమించనుంది. ఈ మేరకు కంపెనీలో తమ పూర్తి వాటాలను విక్రయించిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ సోమవారం ఓ ప్రకటనలో నమోదు చేసింది. అదానీవిల్మర్ లిమిటెడ్‌లోని మీకున్న వాటాలో 31.06 శాతం విల్మర్ ఇంటర్నేషనల్‌కు విక్రయించిన కంపెనీ విడుదల చేసింది. మిగిలిన 13 శాతం వాటాను కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ అవసరాల కోసం బహిరంగ మార్కెట్ అమ్మా లని నిర్ణయించింది. అయితే, ఎంత ధరకు వీటిని విక్రయిస్తారన్న విషయాన్ని కంపెనీ వెల్లడించలేదు. కానీ, ఈ సెల్ విలువ 2 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. 2025మార్చి 31కి ముందే ఈ విక్రయం పూర్తి కాబోలు అదానీ విల్మర్ లిమిటెడ్ నుంచి బయటకు వస్తున్నట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ విడుదల చేసింది. ఆ జాయింట్ వెంచర్ నుంచి తాము నామినేట్ చేసిన డైరెక్టర్లు కూడా పదవి నుంచి వైదొలగడానికి అవకాశం కల్పించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న విల్మర్ ఇంటర్నేష నల్‌తో కలిసి అదానీ గ్రూప్ అదానీ విల్మర్ లిమిటెడ్ పేరుతో జైంట్ వెంచర్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీంట్లో ఇరు సంస్థలకు 43.97శాతం వాటాలు ఉన్నాయి. వీటి విక్రయం కోసం దాదాపు ఏడాదికి పైగా చర్చలు జరిపినట్లు సమాచారం. పోరుల నుంచి ఇంధనం వరకు కీలక రంగాల్లో విస్తరించిన అదానీగ్రూప్, ఇకపై ఎఫ్ఎంసిజినుంచి వైదొలిగి కేవలం ఇన్‌ఫ్రా వంటి రంగాలపై దృష్టికేంద్రీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# నిరాశపరచిన కరోరా ఇండియా

**ముంబై, డిసెంబరు 30:** కరారో ఇండియా కంపెనీ మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపీవో షేర్లు ఎన్ఎస్ఈలో ఇష్యూ ధర కంటే 7.52 శాతం తక్కువగా రూ.651 వద్ద మార్కెట్లో జాబితా అయ్యాయి. ఇదే క్రమంలో బీఎస్ఈలో కంపెనీ షేర్లు సోమవారం 6.25 శాతం తగ్గుదలతో రూ.660 వద్ద అరంగేట్రం చేశాయి. అయితే లిస్టింగ్ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు కంపెనీ షేర్లు ఒక్కోటి ఎన్ఎస్ఈలో రూ.645 వద్ద తమ ప్రయాణాన్ని కొనసాగించాయి. దీంతో కంపెనీ ఐపీవోపై బెట్టింగ్ వేసిన పెట్టుబడిదారులు బోరున ఏడుస్తున్నారు. మెయిన్ కేటగిరీలో వచ్చిన కరారో ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1250 కోట్లను సమీకరించే లక్ష్యంతో వచ్చింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో వచ్చిన ఐపీవో ఇందుకోసం ఇన్వెస్టర్లకు 1.78 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచిన సంగతి తెలిసిందే. ఐపీవో ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లకు డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 24 వరకు అందుబాటు లో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.668 రూ.704గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 21 షేర్లుగా ఉంచ టంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొనటం కోసం కనీసం రూ.14,784 వెచ్చించా ల్సి వచ్చింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 71, నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 60, క్వాలిఫైడ్ ఇన్వెస్టర్ల విభాగం 2.2 రెట్లు సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసింది. కంపెనీ ఆర్థిక పరిస్థితి? గత కొన్నేళ్లుగా కరారో ఇండియా పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం




4.44 శాతం పెరిగి రూ.1,770.45 కోట్లకు చేరుకుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.1,695.12 కోట్లుగా ఉంది. కంపెనీ నికర లాభం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.48.46 కోట్ల నుండి 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.62.56 కోట్లకు పెరిగింది. కంపెనీ వ్యాపారం.. 1997లో స్థాపించ బడిన కరారో ఇండియా వాస్తవానికి కరారో ఎస్పీఏకి అనుబంధ సంస్థ. కరారో గ్రూప్‌లోని ఇతర సంస్థల నుండి లైసెన్స్ పొందిన ఐపీ హక్కులను ఉపయోగించి కంపెనీ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారుగా ఉన్న కంపెనీ కస్టమర్ల కోసం సంక్లిష్ట ఇంజినీరింగ్ ఉత్పత్తులు, పరిష్కారాల్లో ప్రత్యేకత కలిగి ఉంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 30:** స్టాక్ మార్కెట్ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాన్ని నష్టా లతో ప్రారంభించాయి.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాల నేపథ్యంలో బ్యాకింగ్, షేర్లు అమ్మకాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 78,077,13 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 450.94 పాయింట్ల నష్టంతో 78,248.13 వద్ద ముగిసింది. నిఫ్టీ 168.50పాయింట్ల నష్టంతో 23,664.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 4 పైసలు క్షీ ణించి 85.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు నష్టపోయాయి. జొమాటో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డా యి. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ 73.98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2625 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# వాణిజ్యం

## బీమా క్లెయిమ్స్.. పరిష్కరించినవి 71శాతమే: ఐఆర్‌డిఎఐ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** దేశంలో ఆరోగ్య బీమా పాలసీలు (ఆరోగ్య బీమా) విక్రయించే సంస్థలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో విలువ పరంగా 71.3శాతం క్లెయిమ్‌లు మాత్రమే పరిష్కరించబడ్డాయి. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.1.2 లక్షల కోట్ల విలువైన క్లెయిమ్‌లు ఫైల్ అయ్యాయని భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ తన నివేదికలో విడుదల చేసింది. అందులో రూ.1.1 లక్షల కోట్లకు సమానమైన 3 కోట్ల కొత్త క్లెయిమ్‌లు కాగా, ముందు సంవత్సరాలకు



సంబంధించినవి రూ.6,290 కోట్లు ఉన్నాయి. మొత్తం క్లెయిముల్లో రూ.83,493 కోట్ల విలువైన 2.7కోట్ల క్లెయిమ్‌లను ఆయా బీమాసంస్థలు పరిష్కరించినట్లు ఐఆర్డీఏఐ వెల్లడించింది. సంఖ్యాపరంగా 82 శాతం పరిష్కారం కాగా, విలువపరంగా 71.3 శాతం మేర చెల్లింపులు జరిగినట్లు పాలసీ కాంట్రాక్ట్‌ని టర్మ్స్ అండ్ కండిషన్స్ పరిధిలోకి రాని కారణంగా రూ.15,100 కోట్ల విలువైన హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను బీమా సంస్థలు నిలిపివేశాయి. మరో రూ.1093 కోట్ల విలువైన 3.6 లక్షల పాలసీలను తిరస్కరించారు. రూ.7,584 కోట్ల విలువైన (6.4 శాతం)క్లెయిమ్‌లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంల రూపంలో రూ.1.1లక్షల కోట్లను ప్రీమియం రూపంలో ఆయా బీమా కంపెనీలు వసూలు చేశాయని ప్రకటించింది. అత్యధికంగా రూ.40,993 కోట్లను ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు వసూలు చేయగా, ప్రైవేటు కంపెనీలు రూ.34,503 కోట్లు వసూలు చేశాయి. స్టాండ్లోన్ ఇన్సూరెన్స్ కంపెనీలు రూ.32,180 కోట్లు ప్రీమియం రూపంలో పొందాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో హెల్త్ఇన్సూరెన్స్‌కు సంబంధించి 34 వేల ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదులు వచ్చినట్లు ఐఆర్డీఏఐ నివేదిక.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.